జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 07 మార్చి 2026 | సంపుటి: 18 | సంచిక: 361 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఫల్గుణం, తిథి: ద్వాదశి - 20:45:45 వరకు నక్షత్రం: పునర్వసు - 09:35:50 వరకు కరణం: బవ - 09:38:55 వరకు, బాల: వ - 20:45:45 వరకు పక్షం: శుక్ల యోగం: సౌభాగ్య - 17:01:49 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మూడు వారాల్లో క్యాతన్ పల్లి ఎన్నిక

**ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**

హైదరాబాద్,మార్చి6(ప్రజాజ్యోతి): క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక మూడు వారాల్లో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మిగతా1 2లో..

## ఈనెల 8,9 తేదీల్లో మెగా రైతు మేళా

**అగ్రికల్చర్ వర్సిటీ విసి వెల్లడి**

హైదరాబాద్,మార్చి6(ప్రజాజ్యోతి): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 8,9 తేదీల్లో మెగా రైతు మేళాను మిగతా 2లో..



# ఇరాన్‌తో ఎలాంటి డీల్ ఉండదు

- లొంగిపోవాల్సిందేనన్న ట్రంప్
- యుద్ధం నుంచి వెనక్కి తగ్గబోం
- అసలు యుద్ధం మొదలయ్యిందే ఇప్పుడు
- అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ స్పష్టం

వాషింగ్టన్,మార్చి6(ప్రజాజ్యోతి): ఇరాన్‌తో ఎలాంటి డీల్ ఉండదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ బేషరతుగా లొంగిపోవాల్సిందేనని తేల్చి చెప్పారు. ఈ మేరకు తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో తాజాగా పోస్టు పెట్టారు. ఇరాన్‌తో యుద్ధం మొదలై నేటికి 7వ రోజు కావడంతో ట్రంప్ ఈ మేరకు స్పందించారు. ఇరాన్ లొంగిపోయిన అనంతరం దేశాన్ని ముందుకు నడిపించే నాయకత్వ ఎంపిక ఉంటుందని అన్నారు. ఆ తరువాత ఇతర మిత్రదేశాలతో కలిసి తాము ఇరాన్ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దేందుకు నిరంతరం శ్రమిస్తామని చెప్పారు. ఇరాన్‌కు అద్భుత భవిష్యత్తు ఉంటుందని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే, ఇరాన్ యుద్ధంపై ఐరోపా దేశాల్లో కూడా ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ యుద్ధానికి యస్ చెప్పేది లేదని మిగతా 2లో..

## ఇజ్రాయిల్‌పై తీవ్రమైన ఇరాన్ ప్రతిదాడులు

**డిమోనా అణు కేంద్రంపై దాడికి ఇరాన్ గురి**

**అమెరికా ఆస్తులపైనే మా దాడులు**

**అరబ్ దేశాల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు**

**ఇరాన్ విదేశాంగ సహాయ మంత్రి సయ్యద్ ఖతీబ్జాదే**

టెహ్రాన్,మార్చి6(ప్రజాజ్యోతి): ఇజ్రాయిల్ దాడులకు ప్రతిదాడులను ముమ్మరం చేసిన ఇరాన్ ఇజ్రాయెల్ అణు రియాక్టర్‌పై గురిపెట్టిందన్న వార్తలు వస్తున్నాయి. ఇజ్రాయిల్ అణు కేంద్రాన్ని ధ్వంసం చేస్తామని ప్రకటించింది. ఇజ్రాయెల్ తన అత్యాధునిక ఆయుధ వ్యవస్థలను డిమోనాకు రక్షణగా మోహరించింది. ప్రపంచంలోనే అత్యంత దుర్భేద్యమైన ప్రదేశంగా మార్చేసింది. ఇక్కడ యారో–2, 3, డేవిడ్ స్లింగ్ వంటి క్షిపణి రక్షణ వ్యవస్థలు మిగతా 2లో..

## సివిల్స్ ఫలితాలు విడుదల

- సత్తాచాటిన తెలుగు అభ్యర్థులు
- అనూజ్ అగ్నిహోత్రి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్
- సివిల్స్‌లో మెరిసిన ఉమ్మడి వరంగల్ యువత
- పలు ర్యాంకులు కొట్టేసిన విద్యార్థులు

న్యూఢిల్లీ,మార్చి6(ప్రజాజ్యోతి): సివిల్స్ పరీక్ష ఫలితాలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శుక్రవారం విడుదల చేసింది. ఈ పరీక్షల్లో అనూజ్ అగ్నిహోత్రి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించారు. రాజేశ్వరి సువే రెండో స్థానంలో నిలిచారు. ఆకాన్ష్ ధుల్ మూడో ర్యాంక్ పొందారు. రాఘవ్ ఝున్‌ఝున్ వాలా నాలుగో ర్యాంక్ సాధించారు. మిగతా 12లో..

"మాదిగలు కూడా ఐఏఎస్, ఐపీఎస్, ఎంపీ, ఎమ్మెల్యేలు అవ్వాలి. మీ ఆత్మగౌరవాన్ని కాపాడే బాధ్యత నాది. మీ సమస్యలు పరిష్కరించేటప్పుడు అడ్డుకునే వారిని మీరే నిలువరించాలి. మీ న్యాయమైన హక్కును సాధించడానికి మీతోపాటు నడిచా. కులాల వర్గీకరణకు సభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాం. నాకు మహాభారతంలో కర్ణుడు, బార్బరికుడు పాత్రలు ఇష్టం. కర్ణుడిలా నేనూ మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డాను. నేను కూడా బార్బరికుడిలా బలహీనులైన మాదిగల కోసం కొట్లాడా. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. మీ ఆత్మగౌరవాన్ని కాపాడే బాధ్యత నాది."- రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి



# ప్రజల మద్దతుతో పాలన సాగిస్తున్నాం

## మీ అందరి మద్దతుతోనే గెలిచాం

### మాటలు, మూటలతో గెలిచి రాలేదు

**మా వద్ద ఎలాంటి అక్రమ సంపాదనా లేదు**

**వర్గీకరణ కోసం చేసిన పోరాటానికి మద్దుతగా నిలిచా**

**మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశంలో రేవంత్ రెడ్డి**




హైదరాబాద్,మార్చి6(ప్రజాజ్యోతి): చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళావేదికలో మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడున్నది మీరంతా కోరుకున్న ప్రభుత్వమని తెలిపారు. ఇది మీరంతా కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరంతా తమకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మార్పు కోసమే ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని వివరించారు. తమది పేదల పక్షపాత ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. గత పాలకులు ఎన్నో అక్రమాలు చేశారని సీఎం రేవంత్ విమర్శించారు. గత ఎన్నికల్లో తాము మాటలు, మూటలతో గెలవలేదని కుండబద్దలు కొట్టారు. కేవలం ప్రజల మద్దతుతోనే తాము మిగతా 12లో..


## మూసీ చుట్టూ నైట్ టూరిజం అభివృద్ధి

రంగారెడ్డి,మార్చి6(ప్రజాజ్యోతి): మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. మూసీ చుట్టూ వ్యాపారాలు, నైట్ టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. మిగతా 12లో..

# అసంపూర్తిగా అంబర్‌పేట ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు

### వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోండి

### సిఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ



హైదరాబాద్,మార్చి6(ప్రజాజ్యోతి): అంబర్‌పేట ఫ్లై ఓవర్ కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమైన జాతీయ రహదారుల నిర్మాణం విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న రూ. 1.85 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టుల కేటాయింపులు కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ మిగతా 2లో..

## తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ

**కాంగ్రెస్ అధిష్టానం నియామకం**

హైదరాబాద్,మార్చి6(ప్రజాజ్యోతి): తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సీనియర్ నాయకురాలు, వరంగల్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణను పార్టీ అధిష్ఠానం నియమించింది. ఈ మేరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. మిగతా 12లో..

## నాచారం బ్రహ్మోత్సవాలకు కేసీఆర్‌కు ఆహ్వానం

హైదరాబాద్,మార్చి6(ప్రజాజ్యోతి): బీఆర్‌ఎస్ అధినేత , మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను నాచారం గుట్ట శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం ప్రతినిధులు కలిశారు. ఈ నెల 8 నుంచి 19 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ శుక్రవారం ఆహ్వాన పత్రికను , స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భగా ఆలయ అర్చకులు కేసీఆర్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రవీందర్ , ఈవో రంగాచారి , అర్చకులు పాల్గొన్నారు.

# ప్రజలను ఏమార్చే పాలన

**రెండేళ్లుగా అదే చేస్తున్నారు**

**మరోమారు ప్రజలను మోసం చేసే యత్నం**

**గతంలో ఇచ్చిన దరఖాస్తులకే దిక్కులేదు**

**99 రోజుల ప్రజాపాలనపై మండిపడ్డ హరీష్ రావు**



హైదరాబాద్,మార్చి6(ప్రజాజ్యోతి): గతంలో రెండుసార్లు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుంచి తీసుకున్న లక్షలాది దరఖాస్తులు పరిష్కారం కాక ఇంకా చెత్తబుట్టల్లోనే మగ్గుతున్నాయని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ దరఖాస్తులకు దిక్కు లేదు కానీ, మళ్లీ ఇప్పుడు పది వారాల పాటు పది రకాల నాటకాలతో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం కావడం సిగ్గు చేటని అన్నారు. రెండున్నరేండ్లలో అసలు ఏం చేసారని ప్రచారం నిర్వహిస్తున్నారు. మిగతా 12లో..

# 9నుంచి పార్లమెంట్ రెండోదశ సమావేశాలు

**ఈ సమావేశాల్లోనే స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసం**

**ఎంపిలకు విప్ జారీ చేసిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు**



న్యూఢిల్లీ,మార్చి6(ప్రజాజ్యోతి): కేంద్ర బ్జడెట్‌పై రెండో దశ సమావేశాలు ఈ నెల 9 నుంచి ప్రారంభం కానున్నాయి. మొదటి దశ సమావేశాలు అర్ధాంతరంగా వాయిదాపడ్డాయి. సభలో నెలకొన్న గందరగోళం నేపథ్యంలో సమావేశాల్ని వాయిదా వేశారు. రెండో దశ బ్జడెట్ సమావేశాల్లోనే ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెడతారు. తర్వాత దీనిపై చర్చ, ఓటింగ్ ఉంటాయి. ఈ పక్రియ ప్రారంభమయ్యే వరకు స్పీకర్ చైర్‌లో

## రాజ్యసభ నామినేషన్ల పరిశీలన

**స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ**

**సింఘ్వీ, వేం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లే**

హైదరాబాద్,మార్చి6(ప్రజాజ్యోతి): రాజ్యసభ అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ల పత్రాలు పరిశీలన శుక్రవారం పూర్తయింది. ఈ సందర్భంగా ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన సాయి అనే వ్యక్తి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. రాజ్యసభ అభ్యర్థిగా బలపరుస్తూ మిగతా 2లో..

# సంపాదకీయం

## ఈ యుద్ధం ముగిసేదెలా ?

పశ్చిమాసియా యుద్ధం ఇప్పట్లో ముగిసేలా లేదు. దీనికితోడు ఇది మూడో ప్రపంచ యుద్ధంగా మారబోతుందా అన్న భయాలు వెల్లడవుతున్నాయి. ఎందుకంటే ఇజ్రాయిల్, అమెరికాల దూకుడు తగ్గడం లేదు. ప్రతిగా ఇరాన్ కూడా విధ్వంసం సృష్టిస్తోంది. ఓ రకంగా చెప్పాలంటే ఇరాన్‌ను అమెరికా తక్కువ అంచనా వేసినట్లుగా అర్థం అవుతోంది. మరోవైపు యుద్ధాన్ని ఆపాలని చైనా, రష్యాలు రంగంలోకి దిగాయి. ఇరాన్‌కు ఈ రెండు దేశాలు మద్దతు ప్రకటించాయి. దీంతో ఏంజరగబోతుందో అన్న ఆందోళన సహజంగానే కలుగుతోంది. తాజాగా చైనా నోరు విప్పడంతో ఈ యుద్ధం కీలకమైన మలుపు తీసుకునే అవకాశం లేకపోలేదు. ఒకవేళ ఇరాన్‌లో రహస్యంగా కొనసాగుతున్న న్యూక్లియర్ రియాక్టర్ ఏ మాత్రం లీక్ అయినా, ఇరాన్, పరిసర ప్రాంతాల్లో ఉన్న దేశాలకు కూడా ముప్పు ముంచుకొస్తుంది. దీనిపై ఇటు ఇరాన్‌కు అటు అమెరికాకు కూడా అవగాహన ఉండివుంటుది. కానీ ఎందుకో ఇరాన్ కూడా తమ దాడుల తీవ్రత పెంచింది. ఈ యుద్ధంతో ఇప్పటికే మధ్య ప్రాచ్యం మండిపోతోంది. ఇరాన్ సార్వభౌమత్వాన్ని కాపాడతామంటూ చైనా రంగంలోకి దిగడంతో ప్రపంచ దేశాల్లో మూడో ప్రపంచ యుద్ధ భయాలు కనపడుతున్నాయి. ఇదే సమయం లో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరిన్న భీకర దాడుల్ని చేసేందుకు సిద్ధమౌతున్నట్లు ప్రకటించారు. యుద్ధం మరో నాలుగైదు వారాలు తప్పదని ట్రంప్ ముందే హెచ్చరించారు. ఆ వెనువెంటనే యుద్ధ తీవ్రత ఎలా ఉంటుందో కూడా చెప్పనే చెప్పారు. ఎనిమిది అరబ్దేశాలు ఇరాన్ దాడులతో విలవిల్లాడు తున్నాయి. ఇరాన్ అమెరికాతో రాజీ చర్చల కోసం ఏవిధంగానూ ప్రయ త్నించడం లేదు. మరోవైపు హర్మూజ్ జలసంధి మూసివేయడంతో ప్రపంచం మీద చమురు భారం పడుతోంది. సంక్షోభం తప్పేలా లేదు. అమెరికా మాత్రం చర్చలకు ఆలస్యం అయ్యిందని బెదిరిస్తోంది. ఇరాన్‌లో తదుపరి ఎవరు నేతగా ఉండాలో తామే నిర్ణయిస్తామని కూడా ట్రంప్ ప్రకటించాడు. ఇకపోతే ఇరాన్ దాడులతో గల్ఫ్ దేశాలు ముప్పు ముంగిట ఉన్నాయి. సౌదీలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రం,రిఫైనపై ఇరాన్ దాడి చేయడంతో చమురు సరఫరా ఆగిపోయింది. ఇరాన్ తన హోర్ముజ్ జలసంధిని మూసి వేస్తే ప్రపంచ దేశాలకు అందే చమురు సరఫరా ఆగిపోగలదని అనుభవంఓలకి వచ్చింది. ఈ క్రమంలో బహ్రెయిన్ పోర్టులో ఆగి ఉన్న అమెరికాకు చెందిన స్టెనా ఇంపరేటివ్ చమురు నౌక పైనా డ్రోన్ దాడులు జరిగి మంటలు చెలరేగాయి. ఇరాన్ ప్రతీకార దాడుల్లో ప్రధానంగా అమెరికా తదితర దేశాల చమురు నౌకలు దెబ్బతింటే ఆయా దేశాలు ఇక చమురుకు కష్టాలు పడాల్సిందే. ఒకవైపు అమెరికా యుద్ధనౌకల మోహరింపు. మరోవైపు ఇరాన్, రష్యా యుద్ధ నౌకలు సంయుక్త నావికాదళ విన్యాసాల కవ్వింపుతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. యుద్ధ జ్వాలలు మింటికెగయడంతో భారత్ దేశంతో సహా ఎన్నో దేశాల్లో నిత్యావసర వస్తువుల ధరలు, పప్పు ధాన్యాలు, నూనెల ధరలపై విపరీతమైన ప్రభావం పడుతోంది. ఇప్పటికే దక్షిణ కొరియా, జపాన్, చైనా స్టాక్ మార్కెట్లు అతలాకుతలమయ్యాయి. తాజా పరిస్థితుల రీత్యా యుద్ధ సంకేతాలు విస్తరించి ఆయా దేశాలు ఏదో ఓ పక్కకు చేరిపోవడం ఒక్కటే ప్రత్యామ్నాయంగా ఉన్నందున యుద్ధం మరికొంతకాలం తమ ప్రతాపాలను చూపిస్తుంది. యుద్ధం ఆగినా యుద్ధకాలపు ప్రభావాలు అంతత్వరగా ఉపసంహరణ జరుగదు. ఆ తర్వాత కూడా మార్కెట్లు కోలుకోవడానికి, పెరిగిన ధరలు తగ్గడానికి మరెంతో కాలం పడుతుంది. ఎందుకంటే ఇప్పట్లో ఈ యుద్ధం ముగిసేలా లేదు. ఇరువైపులా భీకర యుద్ధమే సాగుతోంది. ఎవరూ తగ్గేటట్లు లేరు. నతాంజ్ అణు కేంద్రంపై ఇజ్రాయెల్, అమెరికా దాడి చేసాయి. ఈ దాడిలో ఏమరుపాటున ఆ అణుకేంద్రం నుంచి వెలువడే అణుధార్మికత ప్రమాదకరమే. ఇరాన్‌ను లొంగదీసుకోవాలని అమెరికా అధినేత ట్రంప్ ప్రయత్నిస్తున్న తరుణంలో చైనా ఇరాన్‌తో చేయికల్పడం ఎలాంటి పరిస్థితులకు దారితీస్తుందోనని సర్వత్రా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. రష్యా కూడా రంగంలోకి దిగితే ఇక అది ప్రపంచ యుద్దానికి దారితీయవచ్చు. మరోవైపు ఉక్రెయిన్ కూడా ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికాతో చేతులు కలిపింది. ఇది సహజంగానే రష్యాకు గిట్టదు. మొత్తంగా ప్రపంచ దేశాలు రెండు వర్గాలుగా ఏర్పడితే వినాశనం తప్పదు. ప్రజలు ఆకలిచావులకు లోను కావాల్సిందే. ఈ క్రమంలో యుద్దాన్ని ఆపడానికి ప్రయత్నాలు సాగాలి. ఇరు దేశాల మధ్య ఇగోలను చల్లార్చాలి. ఈ దశలో ఎవరు ముందుకు వస్తారన్నదే ముఖ్యం.

# అసంపూర్తిగా అంబర్‌పేట ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు

మొదటిపేజీ తరువాయి..

అభివృద్ధి మీద ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు తెలంగాణలో 2,800 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. మరో 2,500 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. తద్వారా తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన జిల్లాలతో కలిపి మొత్తం 33 జిల్లాలు కూడా తక్కువ సమయంలోనే జాతీయ రహదారులతో అనుసంధానించామని.. ఇది చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని, ప్రయాణ సమయాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ రూ.265 కోట్ల వ్యయంతో ఔఊ163 (గతంలో ఔఊ-202) మీద నగరంలోని అంబర్‌పేట క్రాస్ రోడ్డు వద్ద 1.5 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల ÷÷-ల ఓవర్‌ను నిర్మించిందని గుర్తుచేశారు. 5 మే, 2025 నాడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ ఫ్లై ఓవర్‌ను ఘనంగా ప్రారంభించారని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తనతోపాటుగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఈ ÷÷-ల ఓవర్‌కు అవసరమైన భూసేకరణ పూర్తి కాలేదని అన్నారు. దీని నిర్మాణం జరిగి, ప్రారంభోత్సవం కూడా పూర్తి చేసుకున్నప్పటికీ దీని కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణం మాత్రం పూర్తిస్థాయిలో జరగలేదని తెలిపారు. భూసేకరణ విషయంలో కొన్ని శక్తులు అడ్డుతగులుతోండటంతో అనవసరంగా తీవ్ర జాప్యం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇది 2018లో మంజూరయినప్పటికీ లేని సమస్యలు సృష్టించి భూసేకరణ పూర్తి కాకుండా కుట్రలు చేసి సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తిస్థాయిలో జరగనివ్వకపోవడంతో ఈ రహదారి వెంట ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అప్పటి సీఎం కె. చంద్రశేఖరరావు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డికి అనేకసార్లు తెలియజేశానని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ మంత్రులకు స్వయంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా అనేకసార్లు తెలియజేశారని అన్నారు. జీహెచ్ఎంసీ కమిషనర్, ఇతర సంబంధిత అధికారుల దృష్టికి తాను కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లి అనేకసార్లు మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేసినప్పటికీ, ఈ సమస్య ఓ కొలిక్కి రాలేదని చెప్పుకొచ్చారు.

# ఇరాన్‌తో ఎలాంటి డీల్ ఉండదు

మొదటిపేజీ తరువాయి..

స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంఛెజ్ స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై విమర్శలు గుప్పించారు. ఇరాన్‌పై అమెరికా యుద్ధం ఒక అసాధారణ తప్పిదమని వ్యాఖ్యానించారు. ఇరాన్‌పై దాడులకు వీలుగా స్పెయిన్ దక్షిణ భాగంలో సైనిక స్థావరాలను కలిసి నిర్వహిద్దామన్న ట్రంప్ ఆఫర్‌ను కూడా ప్రధాని శాంఛెజ్ తిరస్కరించారు. ఇక యుద్ధం ఇలాగే మరో రెండు మూడు వారాల పాటు కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుందని ఖతర్ ఇంధన శాఖ మంత్రి తాజాగా హెచ్చరించారు. బ్యారెల్ ముడి చమురు ధర 150 డాలర్లకు చేరే అవకాశం ఉందని వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం నుంచి వెనక్కి తగ్గేదే లేదని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ స్పష్టం చేశారు. అమెరికా సైనిక శక్తిని ఇరాన్ తక్కువ అంచనా వేస్తోందన్నారు. ఈ యుద్ధంలో అమెరికా నిలబడలేదని ఇరాన్ అనుకుంటోందని, తాము అసలు పోరాటాన్ని ఇప్పుడే మొదలుపెట్టామని ఆయన పేర్కొన్నారు. ఇక గల్ఫ్ ప్రాంత సముద్ర జలాల్లో అమెరికా నౌకా దళాలు వెనక్కి జరుగుతున్నాయనే ప్రచారాన్ని యూఎస్ సెంట్రల్ కమాండ్ ఖండించింది. యావత్ ఇరాన్ నేవీని సముద్రంలో ముంచేసే వరకు తమ మిషన్ ఆగదని తేల్చి చెప్పింది. గత 72 గంటల్లో ఇరాన్‌లోని దాదాపు 200 లక్ష్యాలపై అమెరికా బాంబర్ ఫోర్స్ వైమానిక దాడులు చేసిందని సెంట్‌కామ్ వెల్లడించింది. బి-2 స్పిరిట్ బాంబర్ విమానాల నుంచి కేవలం ఒక గంట వ్యవధిలోనే 2వేల పౌండ్ల బరువున్న డజన్ల కొద్దీ పెనెట్రేటర్ బాంబులను బాలిస్టిక్ మిస్సైల్ లాంచ్ ప్యాడ్లపై వేశామని పేర్కొంది. అమెరికా సంకల్పం ఎంత బలమైందో ఇరాన్ అర్థం చెప్పారు. తమ సంకల్పానికి కట్టుబడి ఉంటామని, ఇరాన్‌పై పోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. పూర్తి శక్తితో అమెరికా ఇప్పుడే దాడులను మొదలుపెట్టిందన్నారు. ఒకవేళ అవసరమైతే దీర్ఘకాలం పాటు ఈ యుద్దాన్ని చేసేందుకూ



చేసుకోలేకపోతోందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ అన్నారు. ఇరాన్‌పై తమ సైనిక చర్యను బలంగా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. వాషింగ్టన్‌లో విలేకరుల సమావేశం వేదికగా పీట్ హెగ్సెథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికాను ఇరాన్ నేతలు, ఐఆర్‌జీసీ తక్కువ అంచనా వేస్తున్నాయని ఆయన అమెరికా సన్నద్ధమై ఉందని పేర్కొన్నారు. ఇరాన్ దాడుల నేపథ్యంలో అరబ్ దేశాల నుంచి అమెరికాకు శరణార్థులు క్యూ కట్టే ఛాన్స్ ఉందనే ప్రచారం జరుగుతోంది. అయితే అరబ్ శరణార్థులకు అమెరికాలో ఆశ్రయాన్ని కల్పించే ఎలాంటి ప్రణాళికలూ ప్రస్తుతానికి తమకు లేవని అమెరికా రక్షణ మంత్రి తేల్చి చెప్పారు.

## ఇజ్రాయిల్‌పై తీవ్రమైన ఇరాన్ ప్రతిదాడులు

మొదటిపేజీ తరువాయి..

ఉన్నాయి. ఇటీవల తన అత్యాధునిక ఐరన్ బీమ్‌ను కూడా ఇక్కడికే తరలించినట్లు కథనాలు వెలువడ్డాయి. అంతేకాదు.. భూగర్భంలో కొన్ని అంతస్తుల కింద తన అణు కార్యక్రమాన్ని ఇజ్రాయెల్ సురక్షితంగా ఉంచినట్లు తెలుస్తోంది. డిమోనాపై దాడి చేయడానికి ఇరాన్ అమ్ములపొదిలో డ్రోన్లు, క్షిపణులు వంటి చాలారకాల ఆయుధాలు ఉన్నాయి. రియాక్టర్ నుంచి ఇరాన్ 1200-1500 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇంత దూరం ప్రయాణించేందుకు టెహ్రాన్ అమ్ముల పొదిలో షహెద్ 136 డ్రోన్లు భారీ సంఖ్యలో ఉన్నాయి. ఇది దాదాపు 50 కిలోల పేలుడు పదార్థాలను మోసుకెళ్లగలదు. ఇక క్షిపణుల విషయానికి వస్తే సాహబ్-3, ఖైబర్‌షేకన్, ఎమాద్, ఖుర్రంషహర్, ఫత్ర, సెజ్జిల్, సుమర్ వంటి క్షిపణులున్నాయి. వీటి రేంజి 1300 కిలోమీటర్ల నుంచి 2500 కిలోమీటర్ల వరకు ఉంది. ఇవికాకుండా ఫతా-2 హైపర్ సోనిక్ క్షిపణి కూడా ఉంది. ఇది ఇజ్రాయెల్ గగనతల రక్షణ వ్యవస్థలను కూడా తప్పించుకోగలదు. గతంలో సిరియాతో ఘర్షణ వేళ ఈ రియాక్టర్ సమీపంలో కొన్ని క్షిపణులు పడ్డాయి. ఇజ్రాయెల్ ఏర్పడిన తర్వాత పొరుగు దేశాలు వరుసగా దానితో యుద్దాలకు దిగాయి. అమెరికా సాయంతో.. వాటిని ఓడించినా.. ఎప్పటికైనా తన ఉనికికి ముప్పు తప్పదని గ్రహించింది. దీంతో నాటి ప్రధాని డేవిడ్ బెన్ గురియన్ తమ దేశాన్ని అణుశక్తిగా మార్చాలనే నిర్ణయానికి వచ్చారు. ఫ్రాన్స్ సాయంతో అణు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు నెగెవ్ ఎడారిలో 'డిమోనా' అనే ప్రదేశంలో ఓ భారీ రియాక్టర్‌ను ఇజ్రాయెల్ నిర్మించింది. ఐరోపా దేశాల టెక్నాలజీ, బ్లూప్రింట్స్, నిపుణుల సాయంతో దీనిని రూపొందించారు. ఇందులోని భూగర్భ బంకర్లలో అణుబాంబులకు వాడే




ప్లుటోనియం ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. ఈ విషయం అతికొద్దిమందికి మాత్రమే తెలుసు. అలా ఇజ్రాయెల్ అణ్వాయుధం తయారీలో డిమోనా రియాక్టర్ కీలక పాత్ర పోషించింది. ఈ రియాక్టర్‌కు ఉత్తరం వైపు 85 కిలోమీటర్ల దూరంలో జెరూసలెం నగరం ఉంది. ఇక 75 కిలోమీటర్ల దూరంలో ఈజిప్ట్ సరిహద్దులు.. 25 కిలోమీటర్ల దూరంలో జోర్డాన్ ఉన్నాయి. ఒకవేళ దాడి జరిగితే ఇక్కడి నుంచి లీకయ్యే రేడియేషన్ ప్రభావం ఈ దేశాలకు కూడా పాకే ప్రమాదం ఉంది. పశ్చిమాసియాలోని అమెరికా ఆస్తులపై మాత్రమే తాము దాడులు చేస్తున్నామని ఇరాన్ విదేశాంగ సహాయ మంత్రి సయ్యద్ ఖతీబ్జాదే వెల్లడించారు. తమ దాడుల వల్ల పొరుగున ఉన్న అరబ్ దేశాల్లో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదన్నారు. దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో తన దేశం చేపడుతున్న చర్యలను ఆయన సమర్థించారు. యూఎస్ ఆస్తులనే మేం లక్ష్యంగా చేసుకుంటున్నాం. అందుకే మా దాడుల వల్ల అరబ్ దేశాల్లో ప్రాణనష్టం సంభవించలేదని ఖతీబ్జాదే అన్నారు. అలాగే ఇటీవల హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌక ఐరిస్ దేనా-75ను యూఎస్ ముంచేసిన సంగతి తెలిసిందే. భారత స్నేహితుల ఆహ్వానం మేరకు ఆ నౌక ఇక్కడికి వచ్చింది. దానిపై అమెరికా దాడి దురదృష్టకరం అని వ్యాఖ్యానించారు. అలాగే దిల్లీ పర్యటనలో భాగంగా ఆయన భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో భేటీ అయ్యారు. ఇజ్రాయెల్-అమెరికా దాడుల్లో ఖమేనీ సహా పాలనావర్గానికి చెందిన పలువురు ఉన్నతస్థాయి వ్యక్తులు చనిపోయారు. వారి మృతితో ఇరాన్ రాజకీయ వ్యవస్థ కూలిపోతుందని ట్రంప్ ప్రభుత్వం వ్యాఖ్యలు చేస్తోంది. వాటిని ఖతీబ్జాదే తోసిపుచ్చారు. తమ దేశ పాలనా నిర్మాణం వ్యక్తులపై కాకుండా వ్యవస్థలపై ఆధారపడి ఉందని స్పష్టంచేశారు. 'ఇరాన్‌లో రాజ్యాంగం ఉంది. ఎవరెవరు ఏఏ బాధ్యతలు నిర్వహించాలనే దానిపై స్పష్టమైన విభజన ఉంది' అని అన్నారు.

## రాజ్యసభ నామినేషన్ల పరిశీలన

మొదటిపేజీ తరువాయి..

10 మంది ఎమ్మెల్యేల సంతకాలు నామినేషన్ పత్రాలు ఉండాలని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. కానీ ఆ సంతకాలు సాయి దాఖలు చేసిన నామినేషన్ పత్రాలపై లేవని అధికారులు వివరణ ఇచ్చారు. అందువల్ల ఈ పత్రాలను తిరస్కరించినట్లు వారు తెలిపారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభ బరిలో నిలిచిన అభ్యర్థులు అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. అభిషేక్ సింఘ్వీకి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వరుసగా మరోసారి అవకాశం కల్పించింది. ఇక వేం నరేందర్ రెడ్డిని తొలిసారిగా రాజ్యసభకు ఎంపిక చేసింది. అసలు అయితే రాజ్యసభ సీటు ఒకటి అభిషేక్ మను సింఘ్వీకి కేటాయిస్తున్నట్లు పార్టీ అధిష్ఠానం గతంలో ప్రకటించింది. ఇక మరో రాజ్యసభ పదవి కోసం కాంగ్రెస్ పార్టీలో చాలా మంది పోటీ పడ్డారు. దాదాపు 16 మందితో కూడిన జాబితాను సిద్ధం చేసి .. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తీసుకు వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంతో చర్చించి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని ఎంపిక చేశారు. వివాదరహితుడు కూడా కావడంతో.. ఆయన వైపు అధిష్ఠానం మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.

## 9నుంచి పార్లమెంట్ రెండోదశ సమావేశాలు



మొదటిపేజీ తరువాయి..

ఓం బిర్లానే ఉంటారు. సోమవారం ప్రారంభం కానున్న చర్చ సమయంలో మాత్రం ఆయన సాధారణ ఎంపీలాగే సభలో కూర్చుంటారు. పార్లమెంట్ నిబంధనల ప్రకారం ఒక ఎంపీగా.. తన స్పీకర్ పదవిని రక్షిస్తూ మాట్లాడే అవకాశం కూడా ఉంటుంది. తాజా సమావేశాలు ఏప్రిల్ 2 వరకు జరుగుతాయి. వచ్చే వారం లోక్‌సభలో స్పీకర్‌పై కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షం అవిశ్వాస తీర్మానం పెట్టబోతుంది. ఈ నేపథ్యంలో ఈ తీర్మానంపై ఉత్కంఠ నెలకొంది. అందుకే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ ఎంపీలకు విప్ జారీ చేశాయి. ప్రతి ఒక్కరూ సభలో చర్చ, ఓటింగ్ సందర్భంగా అందుబాటులో ఉండాలని ఆదేశించాయి. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాను పదవి నుంచి తొలగించాలని కోరుతూ గత నెలలోనే కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానానికి నోటీస్ ఇచ్చాయి. దీనిపై ఈనెల 9, 10 తేదీల్లో చర్చ, అనంతరం ఓటింగ్ జరగనుంది. అందువల్ల ఈ రెండు రోజుల్లో తమ ఎంపీలు అందరూ సభకు హాజరవ్వాలని, అందుబాటులో ఉండాలని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ ఎంపీలకు విప్ జారీ చేశాయి.

**CHANGE OF NAME**

I, SHAIK JAMEER, S/o SHAIK SAYYAD, Aged: 39 years, R/o H.No. 3-73, Jafrapur, Soan Mandal, Nirmal District, Telangana – 504105, hereby declare that my name is recorded as "SHAIK JAMEER" (Father's Name: SHAIK SAYYAD) in my SSC records.However, in my Driving Licence No. TS30120150001756, my name is mentioned as "SAYED JAMAR" and my father's name as "SAYED SAB."I hereby declare that both the names "SHAIK JAMEER" and "SAYED JAMAR" refer to one and the same person, i.e., myself, and hereafter I shall be known as SHAIK JAMEER for all official purposes.
Date: 05-03-2026
Place: Nirmal, Telangana

SHAIK JAMEER
(Deponent)

## ఈనెల 8,9 తేదీల్లో మెగా రైతు మేళా

మొదటిపేజీ తరువాయి..

నిర్వహిస్తున్నామని విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య వెల్లడించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాజేంద్ర నగర్ లోని విశ్వవిద్యాలయంలో రైతు మేళాను విజయవంతం చేయాలని కోరారు. మహిళా రైతుల సాధికారిత లక్ష్యంగా నిర్వహించనున్న ఈ మేళకు సుమారు 8 నుంచి 10 వేల మంది మహిళా రైతులు హాజరవుతున్నారని వివరించారు. రెండు రోజుల మెగా మహిళా రైతు మేళాలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న కీలక సవాళ్లు, వాటి పరిష్కారాల పై శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు ఉంటాయన్నారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ పరిధి లోని సెర్ప్‌కు చెందిన సుమారు మూడు వేల మంది మహిళా రైతులు ఈ కార్యక్రమానికి హాజరు అవుతారన్నారు. వివిధ ఆధునిక సాంకేతిక అంశాలపై సుమారు 70 నుంచి 80 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. అధిక రసాయన ఎరువుల వాడకం వల్ల వచ్చే దుష్ప్రభావాలు, మార్కెట్‌లో గిరాకీ ఉన్న వరి రకాల సాగు వంటి అంశాలపై విశ్వవిద్యాలయం విద్యార్థిని, విద్యార్థులచే ఆటా, పాట కార్యక్రమాలుంటాయని తెలిపారు.

## మూడు వారాల్లో క్యాతన్ పల్లి ఎన్నిక

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. క్యాతనపల్లి మున్సిపాలిటీ వివాదంపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు పై విధంగా ఆదేశించింది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లిలో పలు రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక అర్ధంతరంగా నిలిచిపోయింది. ఇక బీఆర్ఎస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనకు కోర్టు రిమాండ్ విధించింది. బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించగా.. ఇటీవల బెయిల్ మంజూరు అయింది. అనంతరం ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. ఆ తర్వాత కేతనపల్లిలోని తన నివాసంలో బాల్క సుమన్ విలేకర్లతో మాట్లాడుతూ.. స్థానిక ఎంపీ వంశీ కృష్ణ, ఎమ్మెల్యే వివేక్‌పై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. తనను జైల్లో తీవ్ర ఇబ్బందులకు గురి చేశారంటూ పోలీసులపై ఆయన మండిపడ్డారు. ఫిబ్రవరి 11వ తేదీన తెలంగాణలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు పోలింగ్ నిర్వహించారు.

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ విభాగము
జిల్లా కలెక్టర్ భూసేకరణ విభాగము, ఆదిలాబాద్
(ఫారం -VI)
(ప్రాథమిక నోటిఫికేషన్)
(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధకమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రాష్ట్ర రూల్ 19(1) అనుసరించి)
కలెక్టర్ ఫైల్ నెం.బి1/491/2022 తేది: 2-03-2026
ఆర్.డి.ఓ. ఫైల్ నెం.బి/64/2022 తేది: 2-03-2026

ఈ దిగువ నిర్దిష్టపరిచిన ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ (అర్బన్) మండలములోని భుక్తాపూర్ (ఆదిలాబాద్ సిటీ) గ్రామములోని పట్టా భూమి / ప్రభుత్వము భూమి (పిపి) 108 చ.గ.ల మొత్తం విస్తీర్ణము ఎ.108 చ.గ.ల నివాస గృహములు రేకుల షెడ్స్ (ఇండ్లు) ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా రైల్వే బ్రిడ్జి ఓవర్ బ్రిడ్జ్ (ఆర్ఓబి) నిర్మాణము నిమిత్తం దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున సెక్షన్ 6(2) క్రింద (చట్టం 30/2013)లో పేర్కొనిన ప్రకారం రోడ్స్ రవాణా భవనముల శాఖ ప్రాజెక్టుకు సామాజిక ప్రభావం అధ్యయన నివేదిక అవసరం ఉన్నందువలన అనుబంధంలో పేర్కొనిన భూములకై నోటీసు జారీ చేయనైనది.

ఇట్టి రైల్వే బ్రిడ్జి-ఆర్ఓబి రోడ్స్ రవాణా భవనముల శాఖ ప్రాజెక్టుకు ప్రభుత్వ ఉత్తర్వులు నెం. 62 (ట్రాన్స్‌పోర్ట్, రోడ్స్ మరియు బిల్డింగ్స్ (ఆర్-II) డిపార్ట్‌మెంట్ తేది 14.6.2018 అనుసరించి భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 చాప్టర్-II మరియు III పరిధి నుండి మినహాయింపు ఇవ్వబడినది.

కావున ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ (అర్బన్) మండలములోని భుక్తాపూర్ (ఆదిలాబాద్ సిటీ) గ్రామములోని (ప్రభుత్వము భూమి (పిపి) మొత్తం విస్తీర్ణము 108 చ.గ.ల భూమి యొక్క వివరములు ఈ క్రింది చూపిన వానిని భూసేకరణ పనులు ప్రారంభ నిమిత్తం ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేయనైనది.

షెడ్యూలు
గ్రామము: భుక్తాపూర్ మండలము: ఆదిలాబాద్ (అర్బన్) జిల్లా:ఆదిలాబాద్

| క్రమ సంఖ్య | సర్వే నెం. | విస్తీర్ణం | భూమి రకము పట్టా/ప్రభుత్వం | రెవిన్యూ రికార్డు భూ యజమాని | ఇల్లు యజమాని పేరు/తండ్రి పేరు | [illegible] | ఇల్లు నెం./ప్లాట్ నెం. | భవనము నిర్మాణ పద్ధతి | [illegible] | చెట్లు/బోర్ వెల్/పైప్ లైన్స్/ఇతర ములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1. భుక్తాపూర్ గ్రామము ఆదిలాబాద్ (యు) మండలము (రైల్వే బ్రిడ్జి ఆర్ఓబి) | | | | | | | | | | |
| 1 | 31/1/1/1/2 | 0.02 | ప్రభుత్వం భూమి (పిపి) | రేకుల షెడ్స్ (బిల) | షహీన్ కవనం భర్త సయ్యద్ ముజాహిద్ అలీ | 25 | 4-4-120/3/C/29 | Tin Shed | Fully | లేదు |
| 2 | | | | | సయ్యద్ వాజిద్అలీ జాకీర్ అలీ తండ్రి దౌలత్ | 33 | 4-4-120/3/C/29/1 | Tin Shed RCC-GF | Fully | లేదు |
| 3 | | | | | తసలీం బేగమ్ భర్త సయ్యద్ జాకీర్అలీ | 25 | 4-4-120/3/C/29/2 | Tin Shed | Fully | లేదు |
| 4 | | | | | రూక్ శాన షహీన్ భర్త సయ్యద్ అన్వర్ అలీ | 25 | 4-4-120/3/C/29/3 | Tin Shed | Fully | లేదు |
| మొత్తం | | 0.02 | | | | 108 | | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 సెక్షన్ 11(1) అనుసరించి సంబంధిత వ్యక్తులందరి తెలియజేయు నిమిత్తం జారీ చేయనైనది.

ఇట్టి రైల్వే బ్రిడ్జి - ఆర్ఓబి / ఆర్‌యుబి నిర్మాణమునకు రోడ్లు రవాణా భవనముల శాఖ ప్రాజెక్టుకు నిర్మాణమునకు అధ్యాయము-II మరియు III సామాజిక ప్రభావము ఈ నిబంధనలు ప్రతిపాదనకు వర్తింపబడవు.

భూమి యొక్క ప్లాన్, ఏదైన పని దినము మరియు పని వేళలలో జిల్లా కలెక్టరు, ఆదిలాబాద్ (భూసేకరణ), రాజస్వ మండల అధికారి గారి కార్యాలయములో తనిఖీ చేసుకోవచ్చును. తదుపరి తెలంగాణా ప్రభుత్వం / కలెక్టర్ మరియు సంబంధిత ప్రభుత్వం ఎంత భూమిని స్వాధీనము చేసుకోవాలో నిర్ణయించుకొనే క్రమములో సెక్షన్ 12 ప్రకారం అధికారులు, ఉద్యోగులు వారి వద్ద పని చేసే కార్మికులకు పైన చూపిన భూములలో గల ఏదైన ప్రదేశంలోని ప్రవేశించి, సర్వే జరిపి భూకమతాన్ని కొలిచే అధికారం, భూమిని త్రవ్వటానికి లేదా భూస్వరూపం తెలువు బోర్ వెయ్యటానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి ఆ నోటిఫికేషన్‌లో ఉదహరింపబడిన భూములకు సంబంధించిన ఎవరూ ఎటువంటి లావాదేవీలు/ఆకట్లు మొదలగు చర్యలు చేపట్టరాదు.


సెక్షన్ (15) ప్రకారం, ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ తరువాత పైన చూపిన భూములలో నివాస గృహములు రేకుల షెడ్స్ (ఇండ్లు / ప్లాటుకు) / (ప్రభుత్వం కార్యాలయములు / ఖాళీ స్థలములు ఎలాంటి సంబంధమున్న వ్యక్తులైన భూసేకరణపై అభ్యంతరములున్నచో అట్టి వ్యక్తులు, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినముల లోపు భూసేకరణ అధికారి ముందు వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/- రాజస్వ మండలాధికారి మరియు భూసేకరణ అధికారి, ఆదిలాబాద్ | సం/- అదనపు కలెక్టర్ ఆదిలాబాద్ | సం/- జిల్లా కలెక్టర్ ఆదిలాబాద్

DIPR RO.No.1268/LA/PP/Advt/Pub/2025-26

# బొగ్గు పెన్షనర్లకు 1000 కనీస పెన్షన్ అమలు

- మార్చి 30న న్యూఢిల్లీ జంతర్-మంతర్ వద్ద భారీ ధర్నా
- ఏఐసీపీఏ / ఏఐఏసీఈ కన్వీనర్ పి.కే. సింగ్ రాథోర్ పిలుపు




**మంచిర్యాల, 6, మార్చి (ప్రజా జ్యోతి) :** బొగ్గు పెన్షనర్లలో నెలకు 1000 కన్నా తక్కువగా పెన్షన్ పొందుతున్న వారికి ఇప్పుడు 1000 కనీస పెన్షన్ అమలు కావడం ప్రారంభమైందని ఏఐసీపీఏ / ఏఐఏసీఈ కన్వీనర్ పి.కే. సింగ్ రాథోర్ శుక్రవారం తెలిపారు. ఈ పెంపు వల్ల వచ్చిన బకాయిలను కూడా పెన్షనర్లకు చెల్లించినట్లు ఆయన తెలిపారు. ఈ విజయానికి ఏఐఏసీఈ / ఏఐసీపీఏ సభ్యుల నిరంతర పోరాటం, కృషి ప్రధాన కారణమని అన్నారు. అయితే పెన్షన్ సవరణ డిమాండ్ పూర్తిగా నెరవేరే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మార్చి 30న న్యూఢిల్లీ జంతర్-మంతర్ వద్ద భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఉన్న సభ్యులు, బొగ్గు పెన్షనర్లు పెద్ద సంఖ్యలో హాజరై ధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మార్చి 30న జరగనున్న ధర్నాపై కేంద్ర ప్రభుత్వం కూడా దృష్టి సారించినట్లు రాథోర్ తెలిపారు. మార్చి 5న ఢిల్లీ నుంచి తనకు ఫోన్ చేసి ప్రతిపాదిత ధర్నా గురించి వివరాలు అడిగినట్లు చెప్పారు. ఏ రాష్ట్రం నుంచి ఎంతమంది పాల్గొంటారు, వారు ఢిల్లీలో ఎక్కడ ఉంటారు, కార్యక్రమ ప్రణాళిక ఎలా ఉంటుందనే అంశాలపై వివరాలు తెలుసుకున్నారని తెలిపారు. పెన్షన్ సవరణ కోసం 90 సంవత్సరాల వయస్సు ఉన్న సభ్యులు కూడా ధర్నాలో పాల్గొనే అవకాశం ఉందని వారికి తెలిపినట్లు రాథోర్ పేర్కొన్నారు. ఇప్పుడే పోరాటం చేసే సమయం వచ్చిందని, వెనక్కి తగ్గే ప్రశ్నే లేదని ఆయన స్పష్టం చేశారు. ఏఐసీపీఏ / ఏఐఏసీఈ ఉంటే సాధ్యమే అని ఆయన స్పష్టం చేశారు.

## రోటిగూడ గ్రామంలో పశువులకు ఉచితంగా మందులు పంపిణీ



**జన్నారం, మార్చ్ 6 (ప్రజాజ్యోతి) :** పశు గణాలు అభివృద్ధి సంస్థ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మరియు పశుసంవర్ధక డ వైద్యశాఖ జన్నారం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున రోటి గూడ గ్రామపంచాయతీలో పాడి పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ మరియు చికిత్సలకు ఉచితంగా చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే నట్టల నివారణ మందులు కూడ పంపిణీ చేశారు. బిగ్ బజార్ వారి సహకారంతో పాడి పశువులకు ఉచితంగా దాన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ కస్తూరి శ్రీకాంత్, గ్రామ సర్పంచ్ గోపాల్, ఉపసర్పంచ్ సత్తయ్య, గోపాలమిత్ర జిల్లా సూపర్వైజర్ రవి, రమేష్, రాజన్న, వైద్య సిబ్బంది కిషన్, సాగర్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఉమేష్, ఫీడ్ బజార్ మేనేజర్ రాజేందర్ హాపావత్ తదితరులు పాల్గొన్నారు

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన లింగన్న గౌడ్



**జన్నారం, మార్చ్ 6 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా గాజుల లింగన్న గౌడ్ మాజీ అధ్యక్షుడు, గౌరవ అధ్యక్షుడు చిలువేరు నర్సయ్య మరియు సభ్యుల సమక్షంలో శుక్రవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గాజుల లింగన్న గౌడ్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ సభ్యులకు ఏ సమస్య వచ్చిన ముందుంటానని అన్నారు. ప్రెస్ క్లబ్ ప్రహరీ గోడ,మరికొన్ని పనులు ఉన్నాయని,వాటిని మీ అందరి సహకారం తో పూర్తి చేస్తానని అన్నారు. అనంతరం మాజీ అధ్యక్షుడు చిలువేరు నర్సయ్య ను ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మాజీ అధ్యక్షుడు చిలువేరు నర్సయ్య మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం తన చిరకాల వాంఛ అని,అది మీ అందరి సహకారంతో అది నెరవేరిందని, ఇంకా కొన్ని పనులు ఉన్నాయని, అవి కూడ నూతన కార్యవర్గం పూర్తి చేయాలని,దానికి తన పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిగా జాడి వెంకటయ్య,కోశాధికారిగా శీల చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులు మేడ మురళి, కొండపల్లి ప్రశాంత్, ప్రచార కార్యదర్శి గోనే సత్యం, సంయుక్త కార్యదర్శి రాజేందర్, నరసయ్య, సతీష్, మహేష్, ముఖ్య సలహాదారులు పూదరి సత్యనారాయణ, కందుల రమేష్,తాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డు కౌన్సిలర్ సత్యంకు న్యాయవాదుల సన్మానం



**ఖానాపూర్ మార్చి 6 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు కౌన్సిలర్గా గెలుపొందిన న్యాయవాది చిన్నం సత్యనారాయణ ను (రాజురా సత్యం) మొదటిసారి ఖానాపూర్ కోర్టుకు విచ్చేసిన సందర్భంగా న్యాయవాదులు శుక్రవారం ఘనంగా శాలువాతో సన్మానించారు. న్యాయవాదిగా రెండోసారి గెలవడం ఇదే వార్డు కౌన్సిలర్ గా గతంలో మున్సిపల్ ఛైర్మన్ గా పనిచేయడం న్యాయవాద వృత్తికి గర్వకారమన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వెంకట మహేంద్ర, నేరెళ్ల సత్యనారాయణ మట్టేరి శేఖర్,రమణ, కిషోర్ నాయక్ శివకుమార్ షబ్బీర్ పాషా ఖదీర్ వేణు తదితరులు పాల్గొని భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని నూతన కౌన్సిలర్ చిన్నం సత్యనారాయణను అభినందనలు

# నేటి బీసీల నిరసన దీక్షను విజయవంతం చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వం బీసీ ఆక్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్**

**మంచిర్యాల, మార్చి 6 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల పట్టణంలోని గాంధీ పార్కులో మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నేడు (7న) ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న నిరసన దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమితి నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల సామాజిక రక్షణ, భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా బీసీ ఆక్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కులాల్లో అనేక కులాలు ఇప్పటికీ కుల వివక్షకు గురవుతున్నాయని, సామాజిక రక్షణ చట్టం లేకపోవడం వల్ల గతంలో బీసీలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్నప్పటికీ బీసీలకు రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా తుమ్మెద జాతరలో జరిగిన సంఘటనను రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని బీసీల న్యాయమైన డిమాండ్ను గుర్తించి వెంటనే బీసీ ఆక్ట్ అమలు చేయాలని కోరారు. లేని



పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, వేముల అశోక్, రామగిరి రాజన్న చారి తదితరులు పాల్గొన్నారు.

# అంగరాజుపల్లి పీహెచ్‌సీలో స్పెషలిస్ట్ వైద్యుల ప్రత్యేక వైద్య శిబిరం





**మంచిర్యాల, 6, మార్చి (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చెన్నూరు మండలంలోని అంగరాజుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం స్పెషలిస్ట్ వైద్యులతో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

ఈ వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ రాజమణి, ఉపసర్పంచ్ వసంత్ శ్యాంసుందర్ ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సంచాలకులు డాక్టర్ వేదవ్యాస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత లు పాల్గొన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ పల్లవి, డాక్టర్ ప్రీతి, డాక్టర్ ప్రతాప్, డాక్టర్ సునీల్ రావు, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ లక్ష్మీ సాయి తదితర స్పెషలిస్ట్ వైద్యులు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. ముఖ్యంగా మాతా,శిశు సంరక్షణ, జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్, కంటి, దంతాలు, ఎముకలకు సంబంధించిన వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమాన్ని అంగరాజుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కృష్ణ తేజ ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు తెలిపారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 99 రోజులపాటు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రులు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆర్బీఎస్కే సిబ్బంది మరియు స్పెషలిస్ట్ వైద్యుల ద్వారా ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ శిబిరాల్లో గుర్తించిన రిఫరల్ కేసులను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి అవసరమైన చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ప్రశాంతి, డిపిహెచ్ఎల్ ఆర్ఎస్ పద్మ, అమూల్య, దిశా కోఆర్డినేటర్ నీలిమ, హెచ్ఐవి--ఎయిడ్స్ సిబ్బంది, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, పీహెచ్‌సీ సిబ్బంది బాలు, కళావతి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అధికారులు ఈ సందర్భంగా ప్రజలకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, రాబోయే 99 రోజుల ఆరోగ్య కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సంచాలకులు డాక్టర్ వేదవ్యాస్, సర్పంచ్ రాజమణి, ఉపసర్పంచ్ వసంత్ శ్యాంసుందర్, వైద్యాధికారి డాక్టర్ కృష్ణ తేజ, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ ప్రజలకు అవగాహన కల్పించారు.

# సహారా డిపాజిట్ దారుల ఆవేదన... డబ్బులు చెల్లించాలని నిరసన



**మంచిర్యాల, 6, మార్చి (ప్రజాజ్యోతి) :** సహారా ఇండియా సంస్థలో ఫిక్స్ డిపాజిట్ చేసిన ఖాతాదారులకు వెంటనే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ ఆవరణలో సహారా బాధితుడు గజెల్లి వెంకటయ్య ప్లే కార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహారా ఇండియా సంస్థలో వేలాది మంది ప్రజలు తమ జీవిత పొదుపులను ఫిక్స్ డిపాజిట్ రూపంలో పెట్టుబడి పెట్టారని తెలిపారు. ముఖ్యంగా సింగరేణి విశ్రాంత కార్మికులు, సీనియర్ సిటిజన్లు, వయోవృద్ధులు, ఒంటరి మహిళలు, చిరు వ్యాపారులు, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, కూలి పని చేసుకునే పేద మరియు మధ్యతరగతి ప్రజలు పైసా పైసా పోగేసి కూడబెట్టుకున్న లక్షలాది రూపాయలను సహారా సంస్థ ఏజెంట్ల మాటలు నమ్మి డిపాజిట్ చేశారని పేర్కొన్నారు. అయితే డిపాజిట్ గడువు ముగిసి రెండు నుంచి మూడు సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు డబ్బులు చెల్లించకపోవడంతో ఖాతాదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ డిపాజిట్ డబ్బులతో పిల్లల పెళ్లిళ్లు చేయాలని, పిల్లల చదువులకు ఉపయోగించాలని, చిన్న ఇల్లు కట్టుకోవాలని అనేక ఆశలతో డబ్బులు పెట్టినా ఇప్పటికీ ఆశలు నెరవేరడం లేదన్నారు. డబ్బులు చెల్లించాలని కోరుతూ పలుమార్లు సహారా కార్యాలయాల ముందు నిరసనలు తెలిపి మేనేజర్లకు వినతి పత్రాలు అందజేసినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని తెలిపారు. కాబట్టి సహారా డిపాజిట్ దారుల సమస్యను ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, కార్మిక సంఘాలు, మేధావులు మరియు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సానుభూతితో పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా సహాయ సహకారాలు అందించాలని గజెల్లి వెంకటయ్య కోరారు.

# మంచిర్యాలలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం







**మంచిర్యాల, మార్చి 6 (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి "వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్" కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్గా డాక్టర్ ఎం. కుమారస్వామి (ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, అసోసియేట్ ప్రొఫెసర్ - రసాయన శాస్త్ర విభాగం) వ్యవహరించి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల నుండి సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారు "ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు -- భారత ప్రజాస్వామ్యానికి పాఠాలు" అనే అంశంపై తమ ఉపన్యాసాలను అందించారు. ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించనున్నారు. రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో పార్లమెంట్‌లో ఇదే అంశంపై ఉపన్యాసం ఇవ్వడానికి అవకాశం లభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మై భారత్ పోర్టల్ సమన్వయంతో నిర్వహించారు. న్యాయనిర్ణేతలుగా ఎం. గోపాల్ (రిటైర్డ్ ప్రిన్సిపల్, డిగ్రీ కళాశాల బెల్లంపల్లి), జి. శ్రీనివాస్ (అడ్వకేట్, బెల్లంపల్లి), ఎస్. కమలాకర్ (అధ్యాపకులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల చెన్నూరు), లెఫ్టినెంట్ భుక్య తిరుపతి (ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోదావరిఖని), డాక్టర్ ఎస్. హరీష్ కుమార్ (అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల) వ్యవహరించారు. కార్యక్రమానికి ఆర్. శ్రీనివాస్ (ఎన్ఎస్ఎస్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, కాకతీయ యూనివర్సిటీ వరంగల్), కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓ డా. కె. రాజయ్యతో పాటు వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు హాజరయ్యారు. జిల్లా స్థాయిలో ఐదుగురు విజేతలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి పంపించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

**రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు వీడియో కాన్ఫరెన్స్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మార్చ్6 (ప్రజా జ్యోతి) :** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి (ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్ చార్జి మంత్రి) జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రి జూపల్లి, ఆదిలాబాద్ కలెక్టోరేట్ కార్యాలయం నుంచి ఎంపీ గోడం నగేష్, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలందరికీ క్షేత్రస్థాయిలో మెరుగ్గా అందాలన్న ఉద్దేశ్యంతో "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 99 రోజులపాటు, అన్ని శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పరిశుధ్య పనులు చేపట్టాలని వివరించారు. పెండింగ్ లో ఉన్న ఫైల్స్ లను పరిష్కరించాలని పేర్కొన్నారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలుగకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి, నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాల్లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖలకు కేటాయించిన పనులన్నీ ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, వైద్యారోగ్య కార్యక్రమాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన, అరైవ్ అలైవ్ కార్యక్రమం, తదితర కార్యక్రమాలన్నీ ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అన్నారు. అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధుల సంయుక్త భాగస్వామ్యంతో 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణను స్వయంగా పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికారులు అందరూ తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్, నిర్మల్ మున్సిపల్ ఛైర్మన్ అప్పాల కావ్య, వైస్ ఛైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, భైంసా మున్సిపల్ ఛైర్మన్ దత్తాత్రి, నిర్మల్, భైంసా ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లు సోమ భీమ్ రెడ్డి, షిండే ఆనంద్ రావు పటేల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## జిల్లాలోనే ప్రభుత్వ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి

- నిర్మల్‌కి తరలించే ప్రతిపాదనను విరమించుకోవాలి
- జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లికి వినతి పత్రాన్ని అందజేసిన విద్యార్థి సంఘం నాయకులు



**నేరడిగొండ, మర్చి 06 (ప్రజాజ్యోతి) :** విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆదిలాబాద్ జిల్లాలోనే ప్రభుత్వ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రానికి విచ్చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కు విద్యార్థి సంఘం నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు గతంలో జిల్లాకు రావాల్సిన గిరిజన యూనివర్సిటీని ములుగుకు తరలిపోవడం,మళ్ళీ ఇప్పుడు కొత్తగా ప్రభుత్వ యూనివర్సిటీని పక్క జిల్లా నిర్మల్‌లో మంజూరు చేస్తారనే ప్రచారం జరుగుతోందని అలా చేయకుండా జిల్లా విద్యార్థులకు అన్యాయం చేయొద్దని సూచించారు. జిల్లాలో యూనివర్సిటీకి అనువైన స్థలం అందుబాటులో ఉందని అన్నారు. సరైన విద్యా సంస్థలు లేకపోవడంతో విద్యార్థులు విద్యాపరంగా చాలా వరకు నష్టపోతున్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉన్నత చదువులు చదివే అవకాశాలు నష్టపోతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త రాథోడ్ సందీప్, విద్యార్థి సంఘం నాయకులు సోలంకి ప్రశాంత్, రాథోడ్ సాయి కుమార్, సాబ్లే సంతోష్, నర్సింగ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో కార్యాలయల పరిశుభ్రత ఎంపీడీవో రమాకాంత్



**ఖానాపూర్ మార్చి 6 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా ఖానాపూర్ ఎంపీడీవో రమాకాంత్ ఆధ్వర్యంలో కార్యాలయాలను పరిశుభ్రపరిచారు ఈ సందర్భంగా శుక్రవారం బాధలకుర్తి, మస్కాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయలను సందర్శించి అక్కడి కార్యదర్శులు సిబ్బందిచే కార్యాలయం భవనంతో పాటు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా చేశారు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సైతం కార్యల యసభార్నెట్స్ సిబ్బందిచే భవనంలో గల అన్ని పాలక రూముల్లో చెత్త చెదారం బూజు దులిపి శుభ్రపరిచారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ రత్నాకర్ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ప్రారంభమైన ప్రజా పాలన కార్యక్రమాన్ని కొనసాగించి ప్రభుత్వ పథకాలతో పాటు పరిసరాల శుభ్రత ప్రజల అవసరాలు గుర్తించి ప్రణాళికలు తయారు చేస్తామని ఎంపీడీవో రమాకాంత్ ఈ సందర్భంగా తెలిపారు.

## నరసమ్మ ట్రస్ట్, పరావస్తు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిరిజన గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరం, మందుల పంపిణీ

- గుడాల్లో ప్రజల స్పందన





**ఖానాపూర్ మార్చి 6 (ప్రజా జ్యోతి) :** గిరిజన గ్రామాలు గుడాల్లో నరసమ్మ చారిటబుల్ ట్రస్ట్ పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వ హించి మందులను పంపిణీ చేశారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం పెంబి గిరిజన మండలం షెట్ పెల్లి గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం మెగా వైద్య శిబిరం నిర్వ హించారు. నిర్వాహకులు, ఎలగందుల సాయి కృష్ణ గూడూరు వెంకట్రావుల సారథ్యంలో ఈ శిబిరం నిర్వ హించారు. దీనికి పరిసర గ్రామలైన రామ్ గూడ, జంగు గూడ, సఖి గూడా, యాపాల్ గూడా, రామ్ నగర్, నాయక్ పోడ్ గూడా గ్రామాల ప్రజలకు వైద్యం అందించారు. సుమారు 300 మందికి శిబిరంలో ఉచిత వైద్య చికిత్సలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ శిబిరంలో నిర్మల్ పట్టణానికి చెందిన శ్రీ ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ,సాధన న్యూరో సెంటర్, మైత్రి హాస్పిటల్ దంత వైద్యులు నితీష్ రాజా, చిత్ర మిషన్ కంటి దవాఖాన కంటి వైద్య సహాయకు రాలు చిత్రలతా రెడ్డిమల్లలు వైద్య చికిత్సలు నిర్వహించారు కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ ఏం విటల్ ,పెంబి ఎస్సై ఆయా గిరిజన గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో ప్రజా పాలన అవగాహన కార్యక్రమం



**ఖానాపూర్ మార్చి 6 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో ప్రజా పాలన-ప్రజల భాగస్వామ్యం కార్యక్రమంలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో 12వ వార్డు సుభాష్ నగర్ కాలనిలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు షబ్బీర్ పాషా, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సయ్యద్ ఆయుబ్, మెప్మా నారాయణ మహిళా సంఘాల నాయకులు సరోజ ఉమ మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలి

- ప్రజా పాలన-ప్రగతి సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, మార్చి 6 (ప్రజాజ్యోతి): జిల్లాలో అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు. మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. అటవీ శాఖకు సంబంధించిన చిన్న సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కారం కాకుండా ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా





ఆస్పత్రుల్లో అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించి రోగులను హైదరాబాద్‌కు రిఫర్ చేయకుండా చూడాలని కోరారు. రైతులకు యూరియా సమృద్ధిగా ఉన్నప్పటికీ చిన్నచిన్న సమస్యలు ఎదురవుతున్నాయని, ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపుపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా సమానంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆటోలు తదితర వాహనాల్లో అధిక ప్రయాణికులను తీసుకెళ్లకుండా ఆర్టీఓ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహం, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఎన్.ఎం. శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఊబేదుల్లా కోత్వాల్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఐదు జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

# పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

- మార్చి 15 వరకు పరిశుభ్రత కార్యక్రమాలు
- '99 రోజుల ప్రజా పాలన-ప్రగతి'లో కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపు

వనపర్తి ప్రతినిధి, మార్చి 6 (ప్రజాజ్యోతి): "99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నేటి నుంచి మార్చి 15 వరకు నిర్వహించనున్న పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు అధికారులు, ప్రజాప్రతిని



ధులు, విద్యార్థులతో కలిసి పరిశుభ్రత అవగాహన ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో పాటు కార్యాలయాల్లో పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్‌పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. వానాకాలం దృష్ట్యా నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి మురుగు కాలువలను శుభ్రం చేయాలని సూచించారు. మార్చి నెల ఆర్థిక సంవత్సరానికి చివరి నెల కావడంతో మున్సిపాలిటీల ఆదాయం పెంచేందుకు పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భావి ప్రధానిగా రాహుల్ గాంధీని చేయడమే లక్ష్యం..

- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి
- బూత్ నుంచి పట్టణ స్థాయి వరకు కమిటీల ఏర్పాటు

వనపర్తి ప్రతినిధి, మార్చి 6 (ప్రజాజ్యోతి): దేశ భావి ప్రధానిగా రాహుల్ గాంధీని చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శివసేన రెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 9వ తేదీ నుంచి 16వ తేదీ వరకు బూత్ స్థాయి నుంచి వార్డ్, గ్రామ, మండల, పట్టణ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గతంలో మాదిరిగా కాకుండా ఈసారి ప్రతి బూత్‌కు ప్రత్యేకంగా బూత్ అధ్యక్షుడిని నియమించనున్నట్లు చెప్పారు. ఓటు హక్కు ఉన్న బూత్‌లోనే ఆ ప్రాంత నాయకుడు బూత్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తాడని వివరించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాలతో పాటు ఎన్ఎస్‌యూఐ సంఘాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ మహిళా విభాగాన్ని కూడా ఎన్నుకోనున్నామని, పనిచేయాలనే ఉత్సాహం ఉన్న మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేసే ప్రతి కార్యకర్తకు తగిన స్థానం లభిస్తుందని, ఎవరూ నిరాశ చెందకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# విద్యాశాఖలో అక్రమాల మబ్బులు

- డీఈఓపై తీవ్ర ఆరోపణలు విచారణకు డిమాండ్
- అనుమతి లేని పాఠశాలలపై చర్యలు లేవని విమర్శలు

మహబూబ్‌నగర్, మార్చి 6 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయంటూ తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. ప్రవీణ్ కుమార్ విధుల నిర్వహణలో నిర్లక్ష్యం చూపుతూ వ్యవస్థను దెబ్బతీస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యా కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యాశాఖలో పారదర్శకత లేకపోవడం వల్ల ప్రజల్లో అనుమానాలు మరింత పెరుగుతున్నాయని వారు పేర్కొంటున్నారు. డీఈఓ కార్యాలయానికి సక్రమంగా హాజరు కాకుండా విధులను నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణ కార్యాలయ సమయాల్లో కాకుండా సాయంత్రం 6 గంటల తర్వాత మాత్రమే కార్యాలయానికి వస్తున్నారని సమాచారం. దీనివల్ల అనేక ఫైళ్ళు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి ఉపాధ్యాయులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. జిల్లాలో అనుమతులు లేకుండా నడుస్తున్న పలు ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా అడ్డాకల్ మండలంలోని ఎంవీఆర్ బ్రైట్ స్టార్ స్కూల్ వంటి విద్యాసంస్థలు



అనుమతులు లేకుండా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల భద్రత, మౌలిక వసతులు, నాణ్యమైన విద్య వంటి అంశాల్లో పాఠశాలలు నిబంధనలు పాటిస్తున్నాయా లేదా అన్న విషయంపై కూడా తగిన తనిఖీలు జరగడం లేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

విద్యాశాఖలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై పలుమార్లు బాధితులు కలెక్టర్ కార్యాలయం మరియు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ నియంత్రణ లేకపోవడం వల్ల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పెరుగుతోందని వారు పేర్కొన్నారు. విద్యాశాఖలో పారదర్శకత లేకపోవడం వల్ల కొందరు అధికారులు మరియు ప్రైవేట్ విద్యాసంస్థల మధ్య అనుమానాస్పద సంబంధాలు ఉన్నాయనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలల వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడుతోందని విద్యా కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు.

ఈ నేపథ్యంలో డీఈఓ ఏ. ప్రవీణ్ కుమార్‌ను వెంటనే ఆ పదవి నుండి బదిలీ చేయాలని, ఆయనపై వచ్చిన ఆరోపణలపై ఉన్నతస్థాయి విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అలాగే జిల్లాలో అనుమతులు లేకుండా నడుస్తున్న అన్ని ప్రైవేట్ పాఠశాలలపై తక్షణ చర్యలు తీసుకొని విద్యాశాఖలో పారదర్శకతతో కూడిన పరిపాలన అమలు చేయాలని కోరుతున్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక విజయానికి సమన్వయంతో పనిచేయాలి:మంత్రి దామోదర రాజనర్సింహ

గద్వాల మార్చి 06(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లడం అధికారుల బాధ్యత అని ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక





కార్యక్రమం నిర్వహణపై శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో ఐదు జిల్లాల కలెక్టర్లు,ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపిస్తూ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,ప్రభుత్వం 99 రోజులపాటు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని సూచించారు.ప్రభుత్వం ప్రధానంగా పది అంశాలను తీసుకుని ఈ నెల 6వ,తేదీ నుంచి జూన్ 12 వరకు షెడ్యూల్ ప్రకారం వివిధ దశల్లో కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు వివిధ సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని,వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అభివృద్ధి కమిటీల సమావేశాలు, ఉపాధ్యాయుల నిష్పత్తి,తాగునీటి సమస్యలు,మైనారిటీ సంక్షేమ శాఖ పథకాల అమలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని పరిష్కరిస్తామని చెప్పారు.నల్లమల ప్రాంతంలో అటవీ భూముల సమస్యల పరిష్కారానికి రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా మార్చి 12న నిర్వహించనున్న జిల్లా స్థాయి ప్రజాప్రతినిధుల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఇప్పటికే అమలు చేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృత ప్రచారం జరిగేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామసభలు నిర్వహించే సమయంలో వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటిని సకాలంలో పరిష్కరించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 46 లక్షలకు పైగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారని, 99 రోజుల కార్యక్రమాల్లో వీరిని పెద్దఎత్తున భాగస్వామ్యం చేయాలని కోరారు.కార్యక్రమానికి సంబంధించిన పది అంశాలపై తాను తరచుగా ఉమ్మడి జిల్లాలో పర్యటిస్తూ పర్యవేక్షిస్తానని తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమగ్ర ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.జిల్లా,మండల స్థాయిలో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు ఇప్పటికే నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమం మొదటి రోజున అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు.గ్రామపంచాయితీ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిర్వహించాల్సిన కార్యక్రమాలకు షెడ్యూల్ ప్రకారం సమగ్ర ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాలకు సంబంధించి నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. చేపట్టే పనుల ముందు–తరువాత ఫోటోలను నమోదు చేయాలని సూచించినట్లు చెప్పారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.అనంతరం జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలు,టీ–షర్టులను అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి,మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి,వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి,అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ,మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కోత్వాల్,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,ఆయా జిల్లాల కలెక్టర్లు కుష్బూ గుప్తా, బాదావత్ సంతోష్,ఆదర్శ సురభి,అదనపు కలెక్టర్లు,ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికకు పక్కా కార్యాచరణ అవసరం

- 99 రోజుల కార్యక్రమాన్ని ఛాలెంజ్‌గా తీసుకోవాలి : మంత్రి దామోదర రాజనర్సింహ

మహబూబ్‌నగర్, మార్చి 6 ( ప్రజా జ్యోతి బ్యూరో ) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు సమగ్ర కార్యాచరణ రూపొందించి ముందుకు సాగాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ఉమ్మడి పాలమూరు జిల్లా ఇంచార్జి మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన 99 రోజుల కార్యక్రమంలో ఉన్న 10 థీమ్స్ ఎంతో ప్రయోజనకరమైనవని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు ఒక ఛాలెంజ్‌గా తీసుకుని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

మహబూబ్‌నగర్ జిల్లా సమీకృత భవన సముదాయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అమలు పై సన్నాహక సమావేశం మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ సభల్లో ముఖ్యంగా తాగునీటి సమస్య ఎక్కువగా ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉందని, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో పెండింగ్ పనులు, లబ్ధిదారుల జాబితా, నోడల్ అధికారుల వివరాలు వంటి అంశాలపై పూర్తి సమాచారం సిద్ధంగా ఉంచాలని సూచించారు.రాష్ట్రంలో 46 లక్షల మహిళలకు హెల్త్ ప్రొఫైల్ రూపొందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాలని సూచించారు. ఐదు జిల్లాల్లో జరిగే ఈ కార్యక్రమంలో తాను వ్యక్తిగతంగా పాల్గొంటానని మంత్రి తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒక థీమ్‌పై సమీక్ష నిర్వహిస్తానని కూడా స్పష్టం చేశారు. సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి రోజు ఉన్న ఉత్సాహమే చివరి రోజు వరకు కొనసాగాలని, అధికారులు చొరవ తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. గ్రామ సభల్లో ప్రజలు ఇచ్చే దరఖాస్తులను తిరస్కరించకుండా స్వీకరించాలని ఆయన పేర్కొన్నారు.

మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను మరింత సమర్థంగా అమలు చేసేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయుల కొరత ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో



ఉన్న ప్రతి అంశంపై సరైన ప్రచారం చేసి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లకు నిర్వహించే శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి గ్రామాల్లో ఆరోగ్యం, పారిశుధ్య పరిస్థితులు మెరుగుపర్చేందుకు ఈ కార్యక్రమం ఉపయుక్తమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన పెండింగ్ సమస్యలను అధికారులు పరిష్కరించాలని కోరారు.

ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి గ్రామాల్లో ఉన్న భూ సమస్యలు, మిషన్ భగీరథ తాగునీటి సరఫరా సమస్యల పరిష్కారానికి అధికారులు చురుకుగా పనిచేయాలని సూచించారు. మైనారిటీ కమిషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మైనారిటీ సంక్షేమ పథకాల అమలులో ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను కోరారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీకి రూ.45 వేల విలువైన స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.

అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రచార పోస్టర్లు, టీషర్టులను మంత్రి, ఎమ్మెల్యేలు, అధికారులు కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, నాగర్ కర్నూల్ కలెక్టర్ సంతోష్ బదావత్, వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి, గద్వాల కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, నారాయణపేట అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, మహబూబ్‌నగర్ మేయర్ గుమాల మమత, డిప్యూటీ మేయర్ సురేందర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

- నగరపాలక సంస్థ కార్యాలయంలో మొదటి రోజు స్వచ్ఛత కార్యక్రమం

మహబూబ్‌నగర్, మార్చి 6 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తొలి రోజు శుక్రవారం మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొని కార్యాలయ పరిసరా



లను శుభ్రం చేశారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. కార్యాలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలను శుభ్రపరచడంతో పాటు పారిశుధ్యంపై అవగాహన కల్పించే చర్యలు కూడా చేపట్టారు. నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడం, ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో మహిళల పాత్ర కీలకం:ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల మార్చి 06(ప్రజా జ్యోతి ప్రతినిధి): అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8)ను పురస్కరించుకుని జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలోని గ్రీవెన్స్ హాల్లో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు, మహిళా పోలీస్ సిబ్బందితో సమావేశమై వారికి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమం జనగణమనతో ప్రారంభమై అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కొనసాగింది.ఈ సందర్భంగా జిల్లా ఉమెన్ ఫోర్స్‌కు చెందిన దివ్యవాణి,సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ అరుణ,భరోసా నుంచి డీఈఓ శ్వేత,డీపీఓ గోవింద్ కార్యాలయం నుంచి రేష్మ భాను,రెహానా బేగం తదితర మహిళా సిబ్బంది మహిళా సాధికారతపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఉత్తేజకరమైన ప్రసంగాలు చేశారు.అనంతరం ఎస్సై తేజస్విని,గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య,ఓఎస్డీ సతీష్ కుమార్,అదనపు ఎస్పీ కే.శంకర్ తదితర అధికారులు కూడా మహిళల పాత్రపై తమ అభిప్రాయాలను





వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్పీ టి. శ్రీనివాసరావు మాట్లాడుతూ,పోలీస్ శాఖలో మహిళల కోసం మరిన్ని సంస్కరణలు అవసరమని అన్నారు.జిల్లాలో మహిళా పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని ప్రశంసించారు.గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో ఒక నిండు గర్భిణీ మహిళా సిబ్బంది ఎక్కడా కూర్చోకుండా ధైర్యంగా విధులు నిర్వహించిన సంఘటన మహిళల కర్తవ్యనిష్ఠకు నిదర్శనమని గుర్తు చేశారు.దేశవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ ముందుకు సాగుతున్నారని,ప్రతి మహిళా ఉద్యోగి తన విధుల్లో ప్రతిభ చూపుతూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కే. శంకర్,ఓఎస్డీ సతీష్ కుమార్, గద్వాల డీఎస్పీ వై.మొగిలయ్య,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి,పోలీస్ కార్యాలయ సూపరింటెండెంట్ నాగమణి,ఐటీ కోర్ ఎస్సై తేజస్విని,మనోపాడు ఎస్సై స్వాతి,భరోసా ఎస్సై తారక,షీ టీమ్,భరోసా,సఖి సిబ్బంది,జిల్లా మహిళా కానిస్టేబుళ్లు, ఆర్మ్డ్ రిజర్వ్ మహిళా సిబ్బంది,ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్టాల్ పోటీలకు కొండాపూర్ గిరిజన వీద్యార్థుల ఎంపిక

ధన్వాడ మార్చి 6 (ప్రజా జ్యోతి) ధన్వాడ మండలంలోని కొండాపూర్ పీఎం శ్రీ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు క్రీడారంగంలో మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ పోటీలకు



ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా మారింది ఈ నెల 7 నుండి 9వ తేదీ వరకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి 69వ ఎస్‌జీఎఫ్ (School Games Federation) 14 సంవత్సరాల లోపు బాలుర సాఫ్ట్బాల్ పోటీలకు పీఎం శ్రీ కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాల నుండి ఏడవ తరగతి చదువుతున్న వికేష్ విఘ్నేష్ మరియు అభిరామ్ ఎంపికయ్యారు జిల్లా స్థాయి పోటీలలో తమ ప్రతిభను కనబరిచి ఈ ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు చిన్న వయస్సులోనే క్రీడలపై ఆసక్తి చూపుతూ క్రమశిక్షణతో సాధన చేస్తూ రాష్ట్రస్థాయి వరకు చేరుకోవడం పాఠశాలకు గర్వకారణమని ఉపాధ్యాయులు తెలిపారు విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ప్రిన్సిపల్ రాజారాం హర్షం వ్యక్తం చేస్తూ క్రీడలతో పాటు చదువులో కూడా రాణించేలా పాఠశాలలో ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు అలాగే రాష్ట్రస్థాయి పోటీలలో కూడా విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచి పాఠశాలకు మరియు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ జూనియర్ వైస్ ప్రిన్సిపల్ సాంబియా నాయక్ పీడీ డాక్టర్ ఎం రామ్మోహన్ గౌడ్ పీఈటీ ఆంజనేయులు మరియు ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు పాఠశాలలో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం మరియు విద్యార్థుల కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమవుతున్నాయని వారు పేర్కొన్నారు రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ఈ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన చేసి మరిన్ని విజయాలు సాధించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు

## ఈజీఎస్ పనుల రికార్డులను పరిశీలించిన జడ్పీ సీఈవో శేషాద్రి..





**పరకాల మార్చి 06 (ప్రజాజ్యోతి) :** నడికూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి 99 డేస్ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన హనుమకొండ జిల్లా పరిషత్ సీఈఓ బి. శేషాద్రిని నడికూడ మండల ఎంపీడీఓ రామకృష్ణ ఈజిఎస్ స్టాఫ్ మినిస్టీరియల్ సిబ్బంది, క్లాస్ ఫోర్త్ సిబ్బంది శాలువాలతో సన్మానించారు. అనంతరం సీఈఓ శేషాద్రి కార్యాలయానికి విచ్చేసి ఈ జి ఎస్ పనులపైన ఏపిఓకి ఈసీ, టిఏలకు పలు సలహాలు సూచనలు చేయడం జరిగింది. కార్యాలయంలో పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హనుమంత రావు, ఏపీవో విద్యావతి, సీనియర్ సహాయకులు సరోజన, ఈసీ రజినీకాంత్, టిఏలు స్వప్న, కుసుమ, రాధిక, కార్యాలయ జూనియర్ సహాయకులు శ్రీధర్ రెడ్డి,ప్రవీణ్, సాయి కృష్ణ, కార్యాలయ సిబ్బంది, గోవిందు నవీన్ కుమార్, దొంతుల రాజేందర్ కంప్యూటర్ ఆపరేటర్స్ దర్శన్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

### – జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 06 (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాల పరిసరాలు పరిశుభ్రం గా ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉపాధ్యాయులను ఆదేశించారు. జిల్లాలోని బచ్చన్నపేట మండల కేంద్ర పరిధిలో గల కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాలి శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గల కిచెన్ ను సందర్శించి కూరగాయలు తాజాగా ఉన్నాయా లేదా అని, వంట సరుకుల నాణ్యతను, గుడ్లను నీటిలో వేసి వాటి నాణ్యతను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పాఠశాలను ప్రతి రోజూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు గురించి ఎస్ఓను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యార్థులతో మాట్లాడుతూ. ఉదయం అల్పాహారం ఏం పెట్టారు. ఎలా ఉంది అని ఆరా తీశారు. మెనూ ప్రకారం విద్యార్థులకి పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఓ గీత, తదితరులు పాల్గొన్నారు.

## దేవరుప్పుల ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు



**దేవరుప్పుల మార్చి 6, (ప్రజాజ్యోతి) :** విద్యుత్ సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. దేవరుప్పుల మండలం దేవునిగుట్ట తండా గ్రామంలోని గ్రామ పంచాయతీ బోర్‌కు ఉన్న విద్యుత్ కనెక్షన్ వైర్లు కిందికి వేలాడుతూ.. ప్రమాదకరంగా మారాయి. వైర్ల కిందనే చెరువు నీళ్లు, పొలాలకు వెళ్లే దారి ఉండటంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఇక బోర్ రిపేర్ కు వస్తె అంతే సంగతి అని, ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని వాపోయారు. సమస్యను పరిష్కరించాలన్నారు.

# అన్నదాతలకు సబ్సిడీ యంత్రాల పంపిణీ


### ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా అడుగులు వేస్తున్న ప్రభుత్వం



**నెక్కొండ మార్చ్ 6 (ప్రజా జ్యోతి) :** నెక్కొండ రైతు వేదికలో నర్సంపేట నియోజకవర్గ స్థాయి వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా 86 మంది రైతులకు రూ. 16.5 లక్షల విలువైన రోటవేటర్లు, స్ప్రేయర్లు, వరిగడ్డి కట్టలు కట్టే యంత్రాలు మరియు నాగళ్లను ఏఎంసీ చైర్మన్లు పాలయి శ్రీనివాస్, రావుల హరీష్ రెడ్డి, సర్పంచ్ హరిప్రసాద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏళ్ల తరబడి రైతు సంక్షేమాన్ని విస్మరించి నిలిపివేసిన సబ్సిడీలను, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రాగానే పునరుద్ధరించిందని హర్షం వ్యక్తం చేశారు. కేవలం ఈ ఆర్థిక సంవత్సరానికే నియోజకవర్గ రైతుల కోసం రూ. 95 లక్షల భారీ కేటాయింపులు జరిపి, క్షేత్రస్థాయిలో రైతులకు అండగా నిలుస్తున్నామని వెల్లడించారు.?నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని ప్రతి రైతుకు ప్రభుత్వ ఫలాలు నేరుగా అందుతున్నాయని, 'ఆత్మ' శిక్షణ ద్వారా సరికొత్త సాంకేతికతను చేరువ చేస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తున్నామని నేతలు పేర్కొన్నారు. వరిలో సన్న రకాల సాగుతో పాటు విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా రైతులు ఆర్థికంగా ఎదగాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయనిర్మల సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ దామోదర్ రెడ్డి, ఆరు మండలాల వ్యవసాయ అధికారులు, ఆత్మ కమిటీ సభ్యులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో రైతులు ఆధునిక యంత్రాలను వినియోగించుకొని సాగు ఖర్చులను తగ్గించుకోవాలని, ప్రజా పక్షపాతిగా ఉన్న ఈ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల వెంటే ఉంటుందని వారు ఆకాంక్షించారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన ఎస్ఆర్ఆర్

# ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి మార్చి 6 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పోతిరెడ్డి పల్లి గ్రామంలో శుక్రవారంబీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు లకావత్ హుస్సేన్ నాయక్ కుమార్తె రమ్యా శ్రీ – సుధాకర్ నాయక్ వివాహ వేడుకలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పాల్గొని నూతన వధువరులనుఆశీర్వదించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. అలాగే మైలారం గ్రామానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులు సంధి దేవేందర్ రెడ్డి కుమారుడు సందీప్బిచందన వివాహం తన పేట మండలం ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు లక్ష్మి గార్డెన్స్ లో నిర్వహించగా ఇంటి వేడుకలలో పాల్గొని వధూవరులను నిండు నూరేళ్లు పిల్లాపాపల సుఖసంతోషాలతో వర్ధిల్లాలని దీవించి కానుకలను అందించారు.కార్యక్రమంలోరాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, స్థానిక సర్పంచ్ రెడ్యానాయక్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గజావెల్లి ప్రసాద్, మందపురి సతీష్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్,, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలే ద్యేయంగా పని చేస్తాం

### – ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాం – వార్డు కౌన్సిలరుతో కలిసి వార్డులో పర్యటన – చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్





**నర్సంపేట మార్చి 6 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 2వ వార్డులో నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కౌన్సిలరు కాంపెల్లి వీణ-విజేందర్ రెడ్డితో కలిసి పర్యటించిన నర్సంపేట మున్సిపాలిటి చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా ఈ సందర్భంగా చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ ఉదయం 2వ వార్డులో అధికారులతో కలిసి పర్యటించడం జరిగిందన్నారు, ప్రజా సమస్యలే ద్యేయంగా పని చేస్తామని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు, ఉదయం వార్డులో పర్యటిస్తున్నప్పుడు తమ దృష్టికి ప్రతి సమస్యను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో వార్డులను సమగ్ర అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు,అదే విధంగా 2వ వార్డులో స్థానిక కౌన్సిలరు వీణ-విజేందర్ రెడ్డితో వార్డులో పర్యటిస్తున్నప్పుడు వార్డులో ముఖ్యంగా వాటర్ సమస్య ఉందని గుర్తించడం జరిగిందని పాడైపోయిన బోర్లు అలాగే బావులు రిపేర్ చేయించి అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టామని త్వరలోనే బావులు బోర్ల ద్వారా నీటిని అందిస్తామని అదే విధంగా అవసరమైన సీసీ రోడ్లు, సైడు కాలువల నిర్మాణ పనులు చేపట్టి, నీటి సమస్య, పారిశుద్ధ పనులపై ప్రత్యేకమైన దృష్టి పెడతామని వార్డును అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు, ఈ సందర్భంగా అధికారులకు సిబ్బందికి వార్డుల్లో ఎక్కడ సమస్య ఉన్న మీ దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి తమ దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాట భాస్కర్, సానిటేషన్ ఎస్సై శ్యామ్, 3వ వార్డు కౌన్సిలరు ముత్తినేని వెంకన్న, 4వ వార్డు కౌన్సిలరు బీరం భరత్ రెడ్డి, వాటర్ సప్లై ఇంచార్జ్ కాట శ్రీనివాస్, వార్డు ఆఫీసర్ యుగంధర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల నవీన్, చిదురాల రాంరెడ్డి, దూపటి కుమార్, కేశపాక సాంబయ్య, ఎండీ రజాక్, రహీం, తదితరులు పాల్గొన్నారు..

## ఆలయ భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల, మార్చి 06, (ప్రజాజ్యోతి) :** శుక్రవారం నడికూడ మండలం రామకృష్ణాపురం గ్రామంలో నూతన శివాలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.గ్రామంలో శివాలయ నిర్మాణం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుందని, గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

## సమన్వయంతో పాలక మండలి పని చేయాలి..

- పట్టణాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం..
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి..





**పరకాల, మార్చి 06, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణం లోని మున్సిపాలిటీ కార్యాలయంలో నూతన పాలక మండలి బాధ్యతల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరై నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, పాలక మండలి సభ్యులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. అనంతరం శాలువాతో కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధి ప్రజల ఆశయాలను నెరవేర్చే విధంగా పాలక మండలి పని చేయాలి అని, పరకాల పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు మున్సిపాలిటీ పాలక మండలి కృషి చేయాలని కోరారు. పరకాల పట్టణ అభివృద్ధికి నూతన కౌన్సిలర్లు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజు ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళీ దేవస్థానం ధర్మకర్తగా సిరివోలు శ్రీధర్‌రావు ప్రమాణ స్వీకారం

### – ఈవో రామల సునీత ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం





**హనుమకొండ, మార్చి 06 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ నగరంలోని చారిత్రక ప్రఖ్యాతి గాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో నూతన ధర్మకర్తగా సిరివోలు శ్రీధర్‌రావు ప్రమాణ స్వీకారం చేశారు. దేవాలయ సహాయ కమిషనర్, కార్య నిర్వహణాధికారి రామల సునీత ఆయనకు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డా॥ బి.శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, మయూరి రామేశ్వరరావు, అనంతుల శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, పర్యవేక్షకులు జి.కాంతికుమార్, హరినాథ్ తదితర సిబ్బంది, బంధుమిత్రులు మరియు భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ డా॥బి.శివసుబ్రహ్మణ్యం నూతన ధర్మకర్త సిరివోలు శ్రీధర్‌రావును దుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అత్యంత కీలకం

- ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి – జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 06, (ప్రజాజ్యోతి) :** ప్రజలకు మెరుగైన వైద్యం అందించి, జీవనప్రమాణాలు పెంపొందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని స్టేషన్ ఘన్‌పూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగం గా శుక్రవారం లింగాల ఘణపురంలో ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో వైద్య ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మల్లిఖార్జురావు ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డిసిపి రాజమహేంద్రనాయక్ లతో కలిసి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ కుటుంబంలోని మహిళలు ఆరోగ్యంతో ఉన్నట్లయితే, తమ భర్తతో పాటు కుటుంబం బాగుండి, వారి ఆర్థిక పరిస్థితి స్థిరంగావుంటుందని పేర్కొన్నారు. జనగామ జిల్లాను ధాన్యం దిగుబడిలో, నీటి పారుదల రంగంలో, విద్య, వైద్యంతో పాటు ఉపాధి అవకాశాల్లో మరింత ముందుకు తీసుకుపోవాలని అన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరువ చేసేందుకు మరించి కృషి చేయాలని, తద్వారా ప్రజల యొక్క జీవన విధానాలు మార్పుకు దొహదపతుందని సూచించారు. అందుకు తనవంతు పూర్తి సహయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజులు పాటు చేపట్టడం ప్రజలకు శుభసూచకమని అన్నారు. పేద ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడమే రాష్ట్ర ప్రభుత్వము ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఈ ఆరోగ్య శిభిరంలో కంటి, దంత , గైనకాలజీ, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్ విభాగాలకు చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు పాల్గొంటున్నారని తెలిపారు. ఇలాంటి శిభిరాలను ప్రజలందరు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో ఆరోగ్య కేంద్రాలు మెరుగ్గా పనిచేస్తున్నయని, గ్రామస్థాయిలో కూడా ఇంకా బాగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల అతంత్య ప్రాధాన్యత ఇస్తున్నందున స్వయం సహాయ సంఘాల సభ్యులకు, అలాగే మోడల్ పాఠశాలు, ఆశ్రమ పాఠశాలు, రెసిడెన్షియల్ పాఠశాలు, కస్తూరీభా పాఠశాలల్లో అందరికి స్కీనింగ్ పరీక్షలు నిర్వహించి, ప్రొఫైలింగ్ చేసి, డిజిటల్ డేటా ను నమోదు చేసి, వారికి మార్గనిర్దేశం చేసి, హెల్త్ కార్డులు ఇచ్చేందుకు ప్రణాళికలు చేపట్టాలని కోరారు. అలాగే బిపి, ఘగర్, క్యాన్సర్ ఎముకల నోప్పుల వంటి వ్యాధుల గుర్తించేందుకు వైద్య పరీక్షలు చేపట్టి, అవసరమైన మందులు అందించాలన్నారు. ఇందుకు ఆశావర్కర్లు, ఎఎన్ఎంలు కీలక పాత్ర పోషించాలన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి ఈ సంవత్సరంలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తామన్నారు. అలాగే స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో మరో 3 ప్రైమరీ హెల్త్ కేంద్రాల ఉపయోగం ఎంతగానో ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమాన్ని చేపట్టిందని, ఇందులో స్థానిక ప్రజాప్రతినిధులు భాగస్వాము చేస్తే మరింత మంచి ఫలితాలు సాధించుటకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజలందరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవానలి శాసన సభ్యులు కోరారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో తప్పని సరిగా స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాము చేయాలన్నారు. ఇందుకు మందుగానే వారికి షెడ్యూల్డ్ ను అందించాలన్నారు. ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక (99) రోజుల కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు అదిక సంఖ్యలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు వైద్యం కోసం వచ్చే పెషంట్లను అవసరమైన పరీక్షలు నిర్వహించాలన్నారు. స్థానికంగా వీలు కాని పక్షంలో పెద్ద ఆసుపత్రులకు రెఫరల్ చేయాలన్నారు, అలాగే రోజువారిగా నిర్ధేశించి లక్ష్యాలను సాధించుటకు ఆశావర్కర్లు స్థానికుల సహకారం తీసుకోవాలన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. అంతకుముందు కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం ఆసుపత్రిలోని ప్రసూతి వార్డు, దంతపరీక్షల గది, జనరల్ వార్డు, డ్రగ్స్ మొయిన్ స్టోర్, చిన్న పిల్లల వార్డుల పరిసరాలను డిసిపి , జిల్లా కలెక్టర్ తో కలిసి శాసన సభ్యులు కలియ తిరిగి పరిశీలించారు. అలాగే పెషెంట్ల రిజిష్టర్ చేయు పద్దతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి, గోపిరామ్, డిపిహెచ్ ఎస్, డా. నరేందర్ శర్మ, వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ శివకుమార్, స్థానిక సర్పంచ్ లావణ్య, మండలంలోని సర్పంచులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ ప్రజా సంఘం మహిళా అధ్యక్షురాలిగా బాసాని సంధ్యారాణి..



**పరకాల, మార్చి 06, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ బీసీ ప్రజా సంఘం హన్మకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా బాసాని సంధ్యారాణిని తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు నాయిని భరత్ నియమించారు. హన్మకొండ జిల్లా బీసీ మహిళా కార్యకర్తల సమావేశంలో సంధ్యారాణిని నియమించి ఆమెకు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీసీ నాయకురాలు తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర మహిళా ఇంచార్జి డాక్టర్ లయన్ పద్మజ దేవి, రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లేష్, వరంగల్ నగర యూత్ అధ్యకులు రవి సాగర్, బీసీ జిల్లా మడిశెట్టి అరుంధతి, సంధ్యా రాణి , హైమ, బీసీ నాయకులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం... గోరెంట్ల రోడ్డు పనులను వెంటనే చేపట్టాలి

• కొత్తగూడెం గ్రామ అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ శ్రేణుల అర్ధనగ్న ప్రదర్శన



**తుంగతుర్తి, మార్చి 6,(ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని కొత్తగూడెం, గోరెంట్ల రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెం గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి అర్ధనగ్న.. ప్రదర్శన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ...గత కేసీఆర్ ప్రభుత్వం లో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ప్రత్తిపాధనలో రోడ్డు మంజూరు అయిందని తెలిపారు. ఆ తరువాత కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన ఎమ్మెల్యే మందుల సామేల్ హడావుడిగా శంకస్థాపన చేసి రెండేళ్లయిన ఇంతవరకు పనులు ప్రారంభించక పోవడం శోచనీయమన్నారు. అదేవిధంగా మండల కేంద్రం నుండి వెంపటి.. తూర్పుగూడెం,వెంపటి.. బంధారామారం.. గుండెపురి.. బండరామారం గ్రామాల మధ్య రోడ్లను వెంటనే పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మేడుదుల రమేష్,జిల్లా నాయకులు జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్,మాజీ వైస్ ఎంపీపీ మట్టిపెల్లి శ్రీశైలం యాదవ్,ఉపసర్పంచ్ మహేష్,నాయకులు సింహాద్రి, కరుణాకర్, కేశవరెడ్డి, సత్యనారాయణ,పాపులు, సందీప్, ప్రవీణ్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం నిర్వహణ



**మోత్కూర్ మార్చి 6 (ప్రజాజ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి నూనెముంతల విమల అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీ గడ్డం స్వప్న సోమనర్సయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు అభివృద్ధి, రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు విక్రయాలు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై చర్చించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్ కమిటీ ద్వారా సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అధికారులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. రైతులకు మరింత మేలు చేకూరే విధంగా మార్కెట్ కమిటీ పనిచేయాలని ఈ సందర్భంగా నిర్ణయాలు తీసుకున్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మోత్కూరులో ప్రతిజ్ఞా కార్యక్రమం

– ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న





**మోత్కూర్ మార్చి 6 (ప్రజాజ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డ్ ఇంద్రనగర్ కాలనీలో శుక్రవారం ప్రతిజ్ఞా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామస్తులతో కలిసి ప్రజా పాలన కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కాలనీ వీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, వార్డ్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది మరియు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించాలి

– గ్రామ సర్పంచ్ యరగాని రాధ నాగరాజు

**హుజూర్ నగర్ మార్చి 06 (ప్రజా జ్యోతి) :** నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులకు ఆహారం పంపిణీ చేయాలని బురుగడ్డ సర్పంచ్ ఎరగాని రాధా నాగరాజు తెలిపారు. శుక్రవారం బూరుగడ్డ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని,నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం నాగయ్య, పంచాయతీ కార్యదర్శి పద్మ, పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ,వార్డు మెంబర్ గువ్వల ఆంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఒక్కరోజు... లక్కీఛాన్స్..!

– ఈనెల 8న, పట్టణ ప్రజలకు ఉచితంగా జనన, మరణ సర్టిఫికెట్లు

– ఎమ్మెల్యే బిఎల్ఆర్ మహిళా దినోత్సవ చిరు కానుక



**మిర్యాలగూడ, మార్చి 06, (ప్రజాజ్యోతి) :** జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ ప్రజలకు చిరు కానుక ప్రకటించాడు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). ఈనెల 8న పట్టణ ప్రజలకు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను మున్సిపాలిటీ నుండి ఉచితంగా అందజేయ నున్నట్లు తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో జనన,మరణ ధ్రువీకరణ పత్రాల కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలను స్థానికంగా ఆయా వార్డుల్లో కొత్తగా ఎన్నికైన వార్డ్ కౌన్సిలర్లు గుర్తించి ఈనెల 8న, దరఖాస్తు చేయించాలని కోరారు. ప్రభుత్వానికి చెల్లించే రుసుమును తమ బిఎల్ఆర్ ఫౌండేషన్ ద్వారా చెల్లిస్తామనివెల్లడించారు. ఉచితంగా జనన,మరణ ధ్రువీకరణ పత్రాలను పట్టణ ప్రజలు పొందవచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, స్పెషల్ అధికారి, ఆర్ అండ్ బి ఈ ఈ రాజేందర్, టీఎంసీ బక్కయ్య, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికతో చదివి విజేతలుగా నిలవాలి

విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని ఉచితంగా అందించిన టీచర్ ఉబ్బపల్లి సైదులు





**మిర్యాలగూడ, మార్చి 06, (ప్రజాజ్యోతి) :** రానున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు ప్రణాళిక తో చదివి విజేతలుగా నిలవాలని మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు వెంకటరెడ్డి కోరారు . శుక్రవారం మిర్యాలగూడ మండలం తుంగపాడులో గల మోడల్ స్కూల్లో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు ఉబ్బపల్లి సైదులు తమ పాఠశాలలో 10వ, తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని ఉచితంగా అందించగా,పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వెంకట్ రెడ్డి మాట్లాడారు. తమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు చేయూతనం దించేందుకు పరీక్ష సామాగ్రిని సైదులు అందించడం అభినంద నీయమన్నారు. విద్యార్థులు సైతంఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా చదువుకొని ఎదగాలన్నారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించ దంతోపాటు జిల్లాలోనే తమ ఆదర్శ పాఠశాలను ప్రథమ స్థానంలో నిలపా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు కోటి, కొండల్, రవీంద్ర, విద్యాసాగర్, షమీం, సావిత్రి, విజయలక్ష్మి గోపి జగన్, వెంకటాచారి తదితరులు ఉన్నారు.

# స్వయంభు రేపాల శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దర్శనానికి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

– మల్లయ్య యాదవ్ చేతుల మీదుగా అన్నదానం ప్రారంభం – రేపాల జాతరలో ప్రత్యేక ఆకర్షణగా బొల్లం మల్లన్న





**మునగాల, మార్చి 6 (ప్రజా జ్యోతి) :** మునగాల మండలం రేపాల గ్రామంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో జరుగుతున్న పావన జాతర మహోత్సవాలు గత పది రోజులుగా అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో కొనసాగుతున్నాయి. మహోత్సవాల చివరి దినమైన శుక్రవారం వసంతోత్సవ మహోత్సవం (గాందోలి) సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో కిక్కిరిసింది. భక్తి పరవశ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్వామివారి సన్నిధికి విచ్చేసి భక్తి భావంతో దర్శనం చేసుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్వామి వారి పాదసేవను ఆచరించి దివ్య అనుగ్రహం పొందారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మల్లయ్య యాదవ్‌కు గజమాలతో ఘన స్వాగతం పలికి సత్కరించారు. మహిళలు తిలకం దిద్ది స్వాగతం పలికారు. అభిమానులు, యువకులు “మల్లన్న... మల్లన్న...” అంటూ నినాదాలు చేస్తూ జాతర సంబరాల్లో పాల్గొన్నారు. తదనంతరం బొల్లం మల్లయ్య యాదవ్ చేతుల మీదుగా పుణ్యప్రదమైన మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. స్వామివారి ప్రసాదంగా భావించి భక్తజనులకు భక్తి భావంతో అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ రేపాల గ్రామంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి మహిమ అపారమైందని పేర్కొన్నారు. ఈ దివ్య క్షేత్రాన్ని దర్శించిన ప్రతి భక్తుడిపై స్వామివారి అనుగ్రహం, ఐశ్వర్యం, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు.

భక్తులందరికీ శాంతి, సౌభాగ్యం, క్షేమం కలగాలని ఆకాంక్షించారు. జాతర సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకొని కుటుంబాల సౌఖ్యం, సమృద్ధి, ఐశ్వర్యం కోసం పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో “జై లక్ష్మీనరసింహ స్వామి” అంటూ నినాదాలు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో రేపాల సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ, పల్లి ఆదిరెడ్డి, సారిక పెద్ద రామయ్య, గుండు దేవదాసు, గండు హనుమంతు, పోనుగోటి రంగా, మొగిలిచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా, నానో డీఏపీ వాడకాన్ని రైతులు అలవాటు చేసుకోవాలి - ఏడీఏ ప్రశాంతి



**మునగాల, మార్చి 6 (ప్రజా జ్యోతి):** అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ (ఆత్మ) పథకం ఆధ్వర్యంలో శుక్రవారం మునగాల మండల కేంద్రంలోని రైతు వేదికలో నానో ఎరువుల వాడకం, ఉపయోగాలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రశాంతి మాట్లాడుతూ నానో డీఏపీ అన్ని పంటలకు నత్రజని, భాస్వరాన్ని సమర్థవంతంగా అందిస్తుందని తెలిపారు. నానో యూరియా వాడడం వల్ల పంటల్లో నత్రజని లోపాలు తగ్గి పత్రహరితం పెరిగి, కిరణజన్య సంయోగ క్రియ మెరుగుపడి పంట దిగుబడి, నాణ్యత పెరుగుతుందని చెప్పారు. నానో యూరియా, నానో డీఏపీ వాడకం వల్ల 90 శాతం కంటే ఎక్కువ పోషక వినియోగ సామర్థ్యం లభిస్తుందని, సాధారణ యూరియా, డీఏపీ బస్తాలతో పోలిస్తే తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే నేల, గాలి, నీటి కాలుష్యం తగ్గి పర్యావరణానికి అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. రైతులు వచ్చే సీజన్‌లో సాంప్రదాయ ఎరువులతో పాటు నానో యూరియా, నానో డీఏపీ వాడకాన్ని కూడా అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బుంగరాజు, గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఆదర్శ్, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఇందిరా, ఇఫ్కో కంపెనీ మేనేజర్ వెంకటేష్, కోరమండల్ కంపెనీ ప్రతినిధులు, మోతే ఏవో అరుణ, నడిగూడెం ఏవో మాల్సూర్, చిలుకూరు ఏవో శ్రీధర్, సాంకేతిక వ్యవసాయ అధికారి దేవప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# పచ్చదనం-పరిశుభ్రతలో భాగస్వామ్యం కావాలి

– ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

– మున్సిపల్ చైర్ పర్సన్, ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు






**కోదాడ టౌన్, మార్చి 06 (ప్రజా జ్యోతి) :** కోదాడ పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాజీవ్ చౌక్ వద్ద కమిషనర్ రమాదేవి, డిఎస్పి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లతో కలిసి ముఖ్య మంత్రి సందేశాన్ని చదివి ప్రతిజ్ఞ చేశారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ మార్చి 6 నుండి 15 వరకు పట్టణంలోని అన్ని వార్డులలో ప్రత్యేక పారిశుధ్య పనులు, ఫాగింగ్, మరియు ఫైల్ క్లియరెన్స్ వంటి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. పట్టణంలోని ప్రధాన రహదారుల శుభ్రత కోసం మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో స్వీపింగ్ యంత్రాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. పట్టణ పారిశుధ్యం పచ్చదనం పెంపొందించుటలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని చైర్ పర్సన్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అన్ని పార్టీల నాయకులు మున్సిపల్ అధికారులు, మెప్మా రిసోర్స్ పర్సన్లు, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**ఆలేరు మార్చి 6 ప్రజాజ్యోతి :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని అమ్మనబోలు ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలను శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి కలెక్టర్గా జోత్స్నా, ఎమ్మెల్యేగా హర్షవర్ధన్, డిఇఒగా ప్రదీప్, ఎంఈ ఓగా జగదీష్, ఇతర విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పరమే శ్వర్, అనురాధ, ఏ ఏ పీసీ చైర్మన్ భార్గవి, వివో ఏ అధ్యక్షులు దామసమ్మ, అంగన్వాడి టీచర్లు లలిత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల రెండవ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





**నాగార్జునసాగర్, మార్చి 6 ప్రజాజ్యోతి :** నాగార్జునసాగర్ పట్టణంలో మత్స్యకారుల రెండవ క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. స్థానిక పైలాన్ కాలనీలో ఏర్పాటు చేసిన టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా నల్గొండ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి,నందికొండ మున్సిపల్ పాలకవర్గం సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ముందుగా ఆయన రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు అనంతరం బ్యాట్ పట్టి బంతిని కొట్టి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ వృత్తి పనుల్లో నిమగ్నమయ్యే మత్స్యకారులు ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు,ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక మత్స్యకార సంఘం అధ్యక్షులు రమణ, కార్యదర్శి, తాతారావు, ఉపాధ్యక్షులు వెంకటేష్, మత్స్య కార్మికుల నాయకులు క్రీడాకారులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా రేపాల శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి జాతరలో వసంతోత్సవం



**మునగాల మార్చి 6 ప్రజా జ్యోతి :** మునగాల మండలం రేపాల గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర సందర్భంగా శుక్రవారం ఆలయ ఆవరణలో స్వామివారు, అమ్మవార్ల వసంతోత్సవం (గాందోలి) కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులు ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. స్వామివారు, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించి గందోలి కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొని కనుల పండుగగా తిలకించారు.

ఆలయ ప్రాంగణం అంతా “జై లక్ష్మీ నరసింహ స్వామి” నినాదాలతో మార్మోగింది. జాతర సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలు భక్తి పరవశ వాతావరణంలో ఘనంగా కొనసాగాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సారిక రామయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కాముడి పున్నమి రోజున, హోలీ కి ముందు రోజు స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించిన అనంతరం గాందోలి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఇది ప్రతి సంవత్సరం ఆచారంగా జరుపుకునే పండుగ అని ఆయన అన్నారు.

# మోటకొండూరులో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

– నూతన పెట్రోల్ బంకును ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ ఐలయ్య

– ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముందుంటా



**ఆలేరు మార్చి 6 ప్రజా జ్యోతి :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పెట్రోల్ బంకును శుక్రవారం ప్రారంభించారు. బంకు యజమాని సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వెంకటరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. బుడగ జంగాల కాలనీలో జంగాలకు సంబంధించిన కార్యాలయాన్ని ప్రారంభించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైకుంఠ రథాన్ని ప్రారంభించారు. గ్రామపంచాయతీ ఆవరణంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామంలో స్వచ్ఛత పరిశుభ్రతతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముందుండాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ నిషిత, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమురయ్య, మాజీ ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం, మహిళా మండల పార్టీ అధ్యక్షురాలు ఝాన్సీ, ఇక్కుర్తి గ్రామ సర్పంచ్ చిరంజీవి, నాయకులు వంగాల మల్లేష్, జూకంటి మధు, తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

- పాల్గొన్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్





**కమ్మర్‌పల్లి మార్చ్, 6,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో కల్లూరి సంధ్య మహేందర్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ పాల్గొన్నారు ప్రజా ప్రభుత్వం ద్వారా వారి సొంతింటి కల నేరవేరినందుకు వారి కుటుంబం ఆనందంగా ఉంది, వారికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని బహూకరించి వారి సంతోషంలో భాగస్వామ్యం కావడం జరిగింది. ఉప్లూర్ గ్రామానికి చెందిన దంపతులు రాణి- రాజేష్ నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం మీద వారు చూపించిన నమ్మకానికి విధేయతకు ఆనందం కలిగింది. వారికి ముఖ్యమంత్రి చిత్రపటాన్ని బహూకరించడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

### రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్

## పోటీలకు కమ్మర్‌పల్లి విద్యార్థుల ఎంపిక




**కమ్మర్ పల్లి మార్చ్ 6,ప్రజా జ్యోతి.** 69వ ఎస్ జి ఫ్ అండర్ 14 ఇయర్స్ బాల బాలికల సాఫ్ట్ బాల్ పోటీలు ఈ నెల 7,8, 9తేదీలలో మహబూబాబాద్ జిల్లా లోని నెల్లికుదూరు జిల్లా పాఠశాల లో జరగబోయే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ కు కమ్మర్పల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన = రిశ్వంత్ 7వ తరగతి,ౘా షేర్విని 7వ తరగతి లు ఎంపికైనట్లు జనవరి నెల 6, 7 తేదీలలో ఉమ్మడి జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో వీరు ఎంపికై బాలికలు బాలురు తొర్లికొండ జిల్లా పరిషత్ పాఠశాల లో ఈ నెల 3నుండి జరిగిన ప్రత్యేక శిక్షణ శిబిరంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ కు ఎంపికైనట్లు స్థానిక పాఠశాల పి డి వేముల నాగభూషణం ఒక ప్రకటన లో తెలియచేశారు. వీరి ఎంపిక పట్ల స్థానిక ప్రధానోపాధ్యాయులు పసుపుల సాయన్న, సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్,ఉప సర్పంచ్ కొత్తపల్లి అశోక్, వీడీసీ అధ్యక్షులు బోగ రామ స్వామి ,వీడీసీ సభ్యులు బుచ్చిమల్లయ్య , ఉపాధ్యాయ బృందం గ్రామ యువకులు ఇట్టి క్రీడాకారులు ఎంపికకు ప్రత్యేక కృషి చేసిన వేముల నాగభూషణం ను క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. మునుముందు జరుగబోయే రాష్ట్రస్థాయి టోర్నమెంట్ లో వీరు ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

# పశు వైద్య శిబిరం







**కమ్మర్‌పల్లి మార్చ్ 6,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలకేంద్రంతో పాటు హసకొతూర్ గ్రామాలో పశు వైద్యకళాశాల కోరుట్ల ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం డా.యమ్.శ్రీనివాస్,డా. సుష్మ, గ్రామ సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్, నలిమేల రేవతి గంగారెడ్డి లు చే ప్రారంభించరు. ఈ కార్యక్రమంలో డా.రవి కుమార్ పశువులకు వ్యాధులు అధ్యయనం చేసి, రోగ నిర్ధారణ పరీక్షలు చేసి చికిత్సలకు సంబంధించిన సలహాలు ఇవ్వడం జరిగింది. మరియు, డా.రమేష్ భూమయ్య పశువులకు పేడ పరీక్షలు ,రక్త పరీక్షలు నిర్వహించి తద్వారా పశువులకు వ్యాపించిన వ్యాధులను గుర్తించి తగిన చికిత్స నిర్వహించడం జరిగింది .అలాగే డా. వెంకటేష్, డా. అతిధి లోకవ్య ( గైనకాలజి ప్రొఫసర్లు ) గర్భనిర్ధారణ పరీక్షలు నిర్వహించి, గర్భ సమస్యల గురించి విశదీకరంగా వివరించి పలు సూచనలు ఇచ్చి తగిన చికిత్స లను నిర్వహించడం జరిగింది. అలాగే ఇతర అనారోగ్య సమస్యలు గొర్రెలు మరియు మేకలకు అనారోగ్య సమస్యలు గురించి డా. సాయి చరిత,డా. శ్రీకాంత్ (మెడిసిన్ ప్రొఫెసర్లు)పరిశీలించి తగు చికిత్స లను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 39 ఆవులు 105 బర్రెలు 147 గొర్రెలు 77 మేకలు, 17 కుక్కలకు చికిత్స నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ రావు మాట్లాడుతూ పశువులకు గర్భకోశ వ్యాధుల గురించి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది డా.వసంత్( చౌటుపల్లి వెటర్నరీ డాక్టర్) ప్రవీణ్ రెడ్డి యల్.యస్.ఎ స్వరన్ గోపాలమిత్ర పాడి రైతులు పశు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు

### శుభకార్యంలో

## పాల్గొన్న పెద్ద పట్లోళ్ల దేవేందర్ రెడ్డి



**బాన్సువాడ ఆర్ సి మార్చ్ 06 (ప్రజా జ్యోతి)** బోర్లం ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు మశీదసాయిలు కూతురు వివాహ శుభకార్యంలో పాల్గొన్న బోర్లం గ్రామనాయకులు బిచ్కుంద మండలంలోని వాజీద్ నగర్ గ్రామంలోజరిగిన మంద సాయిలు హేమలత కూతురు సహస్ర ఆకాంక్ష విట్టల్ పెళ్లి వేడుకల శుభకార్యంలో. పెద్ద పట్లోళ్లదేవేందర్ రెడ్డి ఉద్యమఘోరం బాన్సువాడ డిడివిజన్ ప్రధాన సలహాదారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రూర్‌లో శాంతి కమిటీ జరపడం బేస్

- రుద్రూర్ గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం రుద్రూర్ గ్రామ అభివృద్ధి కోసం శాంతి కమిటీ జరపడం చాలా అద్భుతం అని జనం టాక్
- శాంతి కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటి - శాంతి కమిటీ జరపన వెనుక అంతర్యం ఏమిటి
- గతంలో అనేక ఇన్సిడెంట్లు జరిగినప్పుడు శాంతి కమిటీ పెట్టకపోవడం ఏమిటి ప్రస్తుతం పెట్టడం ఏమిటి పెట్టే ఉద్దేశం ఏమిటి
- పెట్టిన శాంతి కమిటీ కరెక్టేనా ఇన్ కరెక్టా ఎవరి మెప్పు పొందడం కోసం చేశారు ఎందుకు చేశారు
-ఎవరి కోసం చేశారు అసలు ఇది సక్సెస్ అవుతుందా ప్రజల్లో ఈ శాంతి కమిటీకి రెస్పాన్స్ వస్తుందా లేక విమర్శలు వస్తున్నాయా వస్తే ఎవరిపై వస్తున్నాయి
- ప్రస్తుతం రుద్రూర్లో హార్ట్ టాప్‌గా మారిన శాంతి కమిటీ సమావేశం



**బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి** రుద్రూర్ మండల కేంద్రంలో గత రెండు రోజుల క్రితం శాంతి కమిటీ జరపడం వెనుక అంతర్యం ఏమిటనే ప్రశ్నలు సర్వత్రా వినిపిస్తున్నాయి. గతంలో అనేక ఇన్సిడెంట్లు జరిగినప్పుడు శాంతి కమిటీ గుర్తుకు రాదా అనే ప్రశ్నలు తర్వాత వినిపిస్తున్నాయి గ్రామం మంచిగా ఉండడం కోసం ప్రజలు సుఖశాంతులతో ఉండడం కోసం కుల మతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండడం కోసం ఐక్యమత్య భావనతో ప్రజలు ఉండాలని కాన్సెప్ట్ తో ఈ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం బాగుందని ప్రజలు కొనియాడుతున్నారు. అయితే దీని వెనుక స్వార్థం ఉందా నిస్వార్థం ఉందా లేక అభివృద్ధి కోసమా ప్రజలు ఐక్యమత్తంగా ఉండాలనే భావనతోటి చేశారా అనే ప్రశ్న కూడా సర్వత వినిపిస్తున్నాయి, మరొక కోణంలో రాజకీయ లబ్ధి కోసం , ప్రజల మెప్పు పొందడం కోసం ఇలా చేస్తున్నారా అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. రెండు వర్గాల మధ్య గొడవ జరిగినప్పుడు కనిపియ్యని కొంతమంది తర్వాత శాంతి కమిటీ పేరుతో సమావేశం ఏర్పాటు చేయడం వెనుక అంతర్యం ఏమిటి అని ప్రశ్నలు కూడా సర్వత వినిపిస్తున్నాయి వీటిపై ఆన్సర్ దొరకక, దొరుకుతుందా లేదా అనే కోణంలో ప్రజలు ఎదురుచూస్తున్నట్టు చర్చలు జరుగుతున్నాయి. గతంలో చాలా పెద్ద ఇన్సిడెంట్ అయ్యాయని ఎంతో మంది జైలు పాలు అయ్యారని ఎంతోమంది అమాయకులు కూడా జైలు పాలైన సంఘటనలు ఉన్నాయని అప్పుడు గుర్తుకురాని శాంతి కమిటీలు ఇప్పుడు ఎందుకు గుర్తుకొస్తున్నాయి అని ప్రజలు ప్రశ్నల వర్షం కురిపించుకుంటున్నట్టు చర్చలు జరుగుతున్నాయి.

# జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాలి

- టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 06. (ప్రజాజ్యోతి)** జర్నలిస్టులపై కొందరు నాయకులు తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాలని టి డబ్ల్యూ జేఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకులు అన్నారు. కామారెడ్డి జిల్లాలోని దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణం చేపట్టిన ముత్తగారి శిరీష్ గౌడ్, ముత్తగారి రోజా ల నిర్మాణాన్ని అధికారులు కూల్చివేయడం పట్ల మేము హర్షం వ్యక్తం చేస్తున్నాము. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై తీసుకున్న ఈ చర్యను స్వాగతిస్తున్నామనీ టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకులు అన్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి ప్రవీణ్ గౌడ్, జిల్లా కార్యదర్శి కర్ణాకర్ మరియు నేషనల్ కౌన్సిల్ మెంబెర్ శీర్ల వంచ కృష్ణమాచార్యులు మాట్లాడుతూ ఈ ఘటనకు సంబంధించిన వార్తా కవరేజ్ కోసం విధులు నిర్వహించడానికి వెళ్లిన జర్నలిస్టులపై శిరీష్ గౌడ్ పోలీసులతో కుమ్మక్కై అధికార దుర్వినియోగం ద్వారా తప్పుడు కేసులు నమోదు చేయించడం ఖండిస్తున్నామన్నారు. తమ వృత్తి ధర్మాన్ని నిర్వర్తించిన జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడం భారత రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కుల ఉల్లంఘనగా భావిస్తున్నామనీ, ఈ చర్య ద్వారా , ఆర్టికల్ 14 (చట్టం ముందు సమానత్వం), ఆర్టికల్ 19(1)( ఏ ) (భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ - పత్రికా స్వేచ్ఛ), ఆర్టికల్ 19(1)( జి ) ( వృత్తి నిర్వహణ హక్కు ), ఆర్టికల్ 21 (జీవన హక్కు మరియు వ్యక్తిగత స్వేచ్ఛ) లు భంగం పొందాయన్నారు. జర్నలిస్టులపై నమోదు చేసిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలనీ, క్రమ కేసులు నమోదు చేసిన సంబంధిత పోలీసు అధికారులపై విచారణ చేపట్టాలనీ, జర్నలిస్టులు భయభ్రాంతులు లేకుండా విధులు నిర్వహించేలా రక్షణ కల్పించాలన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని, ఈ విషయంలో సంబంధిత అధికారులు తక్షణం స్పందించి న్యాయం చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఎన్ని రోజులకైనా నిజం నిజమే అవుతుంది, అబద్ధం అబద్ధమే అవుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ సభ్యులు కాషా గౌడ్, బాలు, పిట్ల అనిల్ కుమార్,చంద్ర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల

## శిబిరం నిర్వహణ: ఎస్ఐ మహేందర్




**బాన్సువాడ ఆర్‌సి / బీర్కూర్, మార్చి 06 (ప్రజా జ్యోతి):** డ్రైవర్ల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని బీర్కూర్ పోలీస్ స్టేషన్‌లో ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీర్కూర్ ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో, బీర్కూర్ లయన్స్ క్లబ్ సహకారంతో ఏర్పాటు చేశారు. బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి వైద్య బృందం సహకారంతో ఆటో, కారు, లారీ, ట్రాక్టర్ డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ మాట్లాడుతూ డ్రైవర్లు రోజూ గంటల తరబడి వాహనాలు నడుపుతూ గమ్యస్థానాలకు చేరుతుంటారని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో కళ్ళు మసకబారడం లేదా స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. అందుకే డ్రైవర్లు తమ కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైన వారికి మరింత వైద్య పరీక్షల కోసం బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమం ఎస్పీ



ఆదేశాల మేరకు చేపట్టమన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ కంటి వైద్య సహాయకులు అజయ్, క్యాంప్ ఇన్‌చార్జ్ హన్మంతు రావు పటేల్, బీర్కూర్ ఎస్సై మహేందర్, ఏఎస్ఐ అంబ్రు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సీతాలే రమేష్, కార్యదర్శి రవీందర్ జెట్టి, ఖజాంచి మేకల గాలయ్య, సీనియర్ లయన్స్ సభ్యులు ఎంఏ రషీద్, కిషోర్ ప్రభు దాస్, కార్తీక్ పటేల్, పోలీస్ సిబ్బంది, డ్రైవర్లు, గ్రామ ప్రజలు మరియు యువకులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ నిమిత్తమై పాజిటివ్ రక్తం అందజేత

- ప్రతి సంవత్సరం 3 సార్లు రక్తదానం చేస్తూ ఆదర్శం
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 06. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో కృష్ణాజివాడి గ్రామానికి చెందిన తేజ కు ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సింగరాయపల్లి గ్రామానికి చెందిన అంకం బాలకిషన్ 14 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ అంకం బాలకిషన్ వృత్తిరీత్యా ఆటో నడపడం జరుగుతుందని,ప్రతి సంవత్సరం మూడుసార్లు రక్తదానం చేయడమే కాకుండా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలలో యువకుల చేత రక్తదానం చేయిస్తూ ఎంతో ఆదర్శంగా నిలవడం జరిగిందని,నేటి సమాజంలో కోట్ల రూపాయల డబ్బులు ఉన్న సాటివారికి సహాయం చేయాలంటే ఎంతగానో ఆలోచించడం జరుగుతుందని అలాంటి వారికి ఎంతో స్ఫూర్తిగా నిలవడం జరిగిందని అన్నారు. రక్తదాతకు అభినందనలు తెలియజేశారు.

### లింబూర్ గ్రామంలో

## మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజి




**డోంగ్లి మండలం మ్ఖతీష్ట్ర 06 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని లింబూర్ గ్రామం నుంచి మద్నూర్ వెళ్లే రహదారి పక్కన ఎస్సీ కమిటీ హాల్ వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజి ఏర్పడి నీరు భారీగా లీకేజీ అవుతున్నట్లు గ్రామప్రజలు తెలిపారు, గత 3 రోజులు నుంచి మిషన్ భగీరథ నీరు వృథాగా పోతుందని గ్రామప్రజలు మండిపడుతున్నారు, నీటి వృథా కారణంగా రహదారి పై తరుచూ పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, వృద్ధులు,ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల గుర్రై అవకాశం ఉందని వాహనదారులు తెలిపారు,దీనిపై సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు,

### ఎస్టీ గర్ల్స్ హాస్టల్‌ను సందర్శించిన

### మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర్ రావు



**బాన్సువాడ, మార్చి 6 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ మండల విద్యాశాఖ అధికారి శ్రీ పి. నాగేశ్వర్ రావు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాన్సువాడ పట్టణంలోని ఎస్‌ఆర్‌ఎన్‌కే కాలేజీ సమీపంలో ఉన్న ఎస్టీ గర్ల్స్ కాలేజీ హాస్టల్‌ను ఈరోజు సందర్శించారు.ఈ సందర్భంగా హాస్టల్‌లోని టాయిలెట్స్, కిచెన్, డైనింగ్ హాల్, ప్లే గ్రౌండ్ తదితర సౌకర్యాలను ఆయన పరిశీలించారు. విద్యార్థినుల కోసం ఏర్పాటు చేసిన



సదుపాయాలను పరిశీలించిన అనంతరం మొత్తం పరిస్థితిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ అర్చన పాల్గొన్నారు.

# ఎంపీడీవోకు వినతిపత్రం



కొండపాక మార్చి 6( ప్రజా జజ్యోతి):- పెండింగ్‌లో ఉన్న జీతాలు, బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కుక్కునూరు పల్లి మండల ఎంపీడీవోను కలిసి వినతి పత్రం అందజేశారు. కుకునూర్‌పల్లి మండల ఎంపీడీవో రాంప్రసాద్ ను గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు భోగి సాయికుమార్ ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను ప్రతి నెల 5వ తేదీ లోపు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న బకాయి జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు సబ్బులు, నూనెలు వంటి అవసరమైన సామగ్రిని అందించడంతో పాటు అందరి పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కోరారు. గ్రామపంచాయతీ పాలకవర్గాల బెదిరింపులను అరికట్టాలని కూడా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమ్ముల బాలనర్సయ్య, గ్రామపంచాయతీ కార్మికులు నాగరాజు, నరహరి, రవి, నవీన్ కుమార్, లక్ష్మి, లక్ష్మణ్, బిక్షపతి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు గట్ల మల్యాల విద్యార్థులు

- రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు నలుగురు విద్యార్థులు




నంగునూరు, మార్చి 6(ప్రజా జ్యోతి) పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి 69 వ ఎస్జీఎఫ్ఐ సాఫ్ట్ బాల్ క్రీడాబోటీలకు గట్లమల్యాల ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. గత నెలలో మెదక్ జిల్లాలోని మనోహరాబాద్ లో జరిగిన 69వ ఎస్జీఎఫ్ఐ 14 ఏళ్ల లోపు జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో గట్ల మల్యాల ఉన్నత పాఠశాల విద్యార్థులు బి.అర్పిత, డి.దీపిక, బి.అర్చన, ఆర్.దీక్షిత్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. దీంతో వీరు రాష్ట్రస్థాయి పోటీలకు ఏముకయ్యారు. ఈ ఈనెలలో మహబూబాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఈ విద్యార్థులు పాల్గొంటారని ప్రధానోపాధ్యాయుడు మాదాసి రమేశ్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిన విద్యార్థులను, విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు దర్శనాల రాజ్ కుమార్ ను ప్రధానోపాధ్యాయుడు మదాసి రమేశ్, గ్రామ సర్పంచ్ ఇంగ నరేశ్, ఉప సర్పంచ్ తిప్పని శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ కమిటీ చైర్మన్ బి సరోజన, ఉపాధ్యాయులు అశోక్, విజయ కుమార్, చిప్ప దత్తాద్రి, నోముల లింగం తదితరులు అభినందించారు.

# మహా ధర్నాను విజయవంతం చేయాలి

- టీవీఏసీ జేఏసీ నాయకులు భాస్కర్



చిన్నకోడూరు, మార్చి06,(ప్రజా జ్యోతి):- రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న 18వేల మంది ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ లో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని టివీఏసిజేఏసీ నాయకులు గౌటె భాస్కర్ కోరారు. ఆర్టిజన్ కార్మికుల విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు. ఎక్కడా లేని విధంగా ఒకే సంస్థలో రెండు రూల్స్ అమలు చేసి ఆర్టిజన్ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్పీడీసీఎల్ ఎన్పిడీసిఎల్ కంపెనీలు కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని హైదరాబాద్ లోని ఎస్పీడీసిఎల్ కార్యాలయం ముందు తలపెట్టే ధర్నాకు కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. సమావేశంలో కొమురయ్య, పోషినాథం, మహేందర్, రాజేందర్ తదితరులున్నారు.

# పట్టణ అభివృద్ధికి మేము ముందుంటాం

- పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దుదాం - గజ్వేల్‌లో ప్రగతి నివేదిక కార్యక్రమం ప్రారంభం
- రోడ్లు శుభ్రం చేసిన మున్సిపల్ చైర్పర్సన్, పాలకమండలి



గజ్వేల్, మార్చి 06(ప్రజా జ్యోతి): పట్టణంలో అభివృద్ధి కోసం తాము ముందు ఉంటామని, ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డిలు అన్నారు.సంపూర్ణ పారిశుధ్య చర్యలు పాటించి గజ్వేల్ పట్టణాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దుదామని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి పిలుపుమేరకు గజ్వేల్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ చందన రవీందర్ అధ్యక్షతన, కమీషనర్ వెంకట గోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ జాతీయ గీతం అలపించి ప్రతిజ్ఞతో ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుండి పాత ఎంపిడిఓ కార్యాలయం వరకు ర్యాలి నిర్వహించి పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. పాత ఎంపీడీవో భవనాన్ని వయో వృద్ధుల పెన్షన్ల కొరకు, యువత కోసం రీడింగ్ రూమ్ కోసం అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు చైర్పర్సన్, కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ చందన రవీందర్, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధి కోసం తాము ముందు ఉంటామని, ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని చెప్పారు. 16 వార్డులో పాత శిథిలావస్థలో ఉన్న గోడలను పరిశీలించి చైర్మన్ చందన రవీందర్, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి దానిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కమీషనర్ వెంకటగోపాల్ ను కోరడంతో పారిశుద్ధ్య పనులను ప్రారంభించడంతో పాటు వార్డులలో శుభ్రత, మురికి కాల్వల్లో దోమల మందు పిచికారీ, చేయడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ చల్లారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మబాయి నర్సింగరావు,కౌన్సిల్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మెప్మా సిబ్బంది, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు నాచగిరి బ్రహ్మోత్సవాల ఆహ్వానం



గజ్వేల్, మార్చి 6 (ప్రజా జ్యోతి): ఈనెల 8వ తేదీ నుండి జరగనున్న వర్గల్ మండలం నాచగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆలయ పాలకమండలి అధికారులు శుక్రవారం మాజీ సీఎం, గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ కు అందజేశారు. ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో నాచగిరి పాలకమండలి చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్తా, ఈవో రంగాచారి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కెసిఆర్ కు స్వామివారి శేష వస్త్రము, ప్రసాదము, అర్చకులచే వేద ఆశీర్వాదం ఇచ్చారు. కెసిఆర్ తో పాటు సిద్దిపేట, దుబ్బాక ఎమ్మెల్యేలు తన్నీరు హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి లకు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

# రంగనాయక సాగర్ నుండి నీటి తరలించిన ఊరుకోం

- నీటిని తరలించే ఆలోచన విరమంప చేసుకోవాలి
- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

ఈ ప్రాంత రైతులకు అన్యాయం చేయాలని చూస్తే ఊరుకోం

- సిద్దిపేట ఎస్ ఈ ఇరిగేషన్ అధికారికి వినతిపత్రం

ఇచ్చిన నంగునూర్ మండల రైతులు, బిఆర్ఎస్ నేతలు

- మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి





నంగునూరు మార్చి 6 (ప్రజా జ్యోతి ):- కాళేశ్వరం లో భాగంగా రంగనాయక సాగర్ కుడి కాలువ ాణ10 నుండి కమలాయిపల్లి శివారు వద్ద ఐ3 కెనాల్ కు అనుసంధానం చేసేందుకు ఎంపీ చామల కిరణ్ కుమార్ ఇటీవల నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి కి చెప్పడం జరిగింది.ఆ అనుసంధానం చేసే అక్రమ అదనపు ాా నిర్మాణ పనులు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నాడు సిద్దిపేట నియోజకవర్గం నంగునూర్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగం గౌడ్ మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాజీ ఏఎంసి చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి మాజీ పి ఎ సి ఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్ రైతులు, బి ఆర్ ఎస్ నాయకులు సిద్దిపేట ఇరిగేషన్ ఎస్ ఈ ని కలసి వినతి పత్రం అందజేయడం జరిగింది. మండలం లోని మైసంపల్లి ఖానాపూర్ అంక్సాపూర్ నాగరాజు పల్లి నంగునూరు ఘనపూర్ అక్కెనపల్లి గట్ల మల్యాల ఖాతా సీతారాంపల్లి కొండంరాజు పల్లి సంతోష్ నగర్ గ్రామాల రైతులు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత రెండు సంవత్సరాలుగా కాలేశ్వరం ప్రాజెక్టులో భాగమైనటువంటి రంగనాయక సాగర్ కుడి కాలువ నుండి ాణ-10 (11550 ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడిన) కాలువకు నీరు అందడం లేదున్నారు. ఈ ాణ-10 కాలువ దానం పల్లి కమలాయపల్లి ఖానాపూర్ అంక్సాపూర్ నాగరాజ్ పల్లి నుండి అలైన్మెంట్ చేయడం జరిగిందని చెప్పారు కానీ కమలాయపల్లి గ్రామ శివారు వద్ద గల రైతులు రంగనాయక సాగర్ కుడి కాలువ ాణ- 10 కాలువను నిర్మించడానికి పూర్తిగా వ్యతిరేకించారు. గతంలో మా గ్రామ శివారులో తపాస్ పల్లి ఐ3 కాలువ లో భాగముగా మా భూమిని నష్టపోయినామని మరియు గతంలో తపస్పల్లి రిజర్వాయర్ నుండి డి3 కాల్వ కింద కమలాయపల్లి అర్జున పట్ల ఆకునూరు లింగాపూర్ జాలపల్లి మరియు దూల్మిట్ట గ్రామాల పరిధిలో సుమారుగా 7వేల ఎకరాల ఆయకట్టు క్రింద స్థిరీకరించబడింది. కాబట్టి ఆ గ్రామ రైతులు రంగనాయక సాగర్ కుడి కాలువ ాణ10 కాలువను పూర్తిగా వ్యతిరేకించారు.అప్పట్టి పరిస్థితి ల్లో గ్రామ శివారు పరిధిలో పైప్ లైన్ వేయడం జరిగిందన్నారు.. కానీ ఇప్పుడు కమలాయపల్లి శివారులో గల రంగనాయక సాగర్ కుడి కాలువ నుండి ఐ3 కాలువకు ాా ని అనుసంధానం చేయాలని దౌర్జన్యంగా వివిధ రకాల ప్రయత్నాలు చేసి సిద్దిపేట నియోజకవర్గంలో గల మా గ్రామాలకు ప్రతిపాదించిన ఆయకటికి నీళ్లు అందకుండా చేస్తున్నారని ఆందోళన చెందారు.కాంగ్రెస్ కి చెందిన ఎంపీ చామల కిరణ్ కుమార్ ప్రభుత్వం లో ఉన్నాడా. ఉంటే ఒక ప్రాంత రైతు లే ముఖ్యమా సిద్దిపేట నియోజకవర్గం రైతు లు మీ దృష్టి లో రైతు లు కదా అని ఏద్దేవా చేసారు.రంగనాయక సాగర్ కుడి కాలువ నుండి తపాస్పల్లి రిజర్వాయర్ డి3 కాల్వకు ప్రతిపాదనలు లేనటువంటి ఆయకట్టుకు అనుసంధానం చేయడం మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. రంగనాయక సాగర్ కుడి కాలువ ాణ10 పై ఓటి నిర్మించకుండా తగు చర్యలు తీసుకొని మా గ్రామాల రైతులను ఆదుకోవాలని వారు ఇరిగేషన్ అధికారి ని కలసి వినతి పత్రం ఇచ్చారు. ఈ వోటి నిర్మాణ పనులు విరమించు కోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ దుబ్బాకే లక్ష్యంగా కృషి

- పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరుస్తాం - ప్రజలకు తడి చెత్త పొడి చెత్తపై అవగాహన
- మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీరాం సంగీత రవీందర్









దుబ్బాక ప్రతినిధి, మార్చి 06( ప్రజా జ్యోతి) దుబ్బాక మున్సిపాలిటీ పరిశుభ్రతే లక్ష్యంగా పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచి, వార్డుల్లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించి, స్వచ్ఛ దుబ్బాక సాధనే లక్ష్యంగా కృషి చేస్తామని దుబ్బాక మునిసిపల్ చైర్పర్సన్ శ్రీరామ్ సంగీత తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యచరణ ప్రణాళికా కార్యక్రమం)లో భాగంగా శుక్రవారం దుబ్బాక మునిసిపల్ కార్యాలయం నుంచి అంగడి బజార్ వరకు పాలకవర్గం సభ్యులు, మున్సిపల్, మెప్మా సిబ్బంది ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, ముఖ్యమంత్రి సందేశం వినిపించి, అంగడి బజార్లో వారితో ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న 99 రోజుల్లో మునిపల్ లో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రోజువారి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ముఖ్యంగా అన్ని వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణతో పాటు ప్రజలకు తడి, పొడి, హానికర చెత్తపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.దానితోపాటు కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న వివిధ రకాల పనులతో పాటు ప్రజా సమస్యల దరఖాస్తులను కూడా పూర్తిస్థాయిలో పరిష్కరించనున్నట్లు తెలిపారు. పాలకవర్గం, ప్రజలు, అన్ని పార్టీల సహకారంతో దుబ్బాక మున్సిపాలిటీ ని అన్ని రంగాల్లో మరింత ముందంజలో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ రమేష్ కుమార్, మునిసిపల్ వైస్ చైర్మన్ ఆస సులోచన, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్,సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం మునిసిపల్ కార్యాలయంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నోడల్ ఆఫీసర్ o.రాజేశ్వర్ పరిశీలించి, పాలకవర్గంతో సమీక్ష సమావేశం నిర్వహించి, 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా కృషి తీసుకోవాలని కోరారు. ఆ తర్వాత 19వ వార్డులో చేపట్టిన పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలను మునిసిపల్ చైర్పర్సన్ శ్రీరామ్ సంగీత, మునిసిపల్ కమిషనర్ రమేష్ కుమార్ తో కలిసి ఆయన పరిశీలించారు.వారి వెంట టిపిఓ గిరిధర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఇండ్లు కూల్చిన చోటే నిర్మించాలి

- వెలుగుమట్ల భూదాన్ భూముల్లో 1895 మంది బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి
- తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ డిమాండ్



నారాయణఖేడ్ మార్చ్ 6 (ప్రజా జ్యోతి ) ఇండ్లు కూల్చిన చోటే నిర్మించాలని వెలుగుమట్ల భూదాన్ భూముల్లో 1895 మంది బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ డిమాండ్ చేశారు.నిరుపేదలకు గతంలో అన్ని సదుపాయాలు కల్పించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు ఉత్తర్వులు ప్రభుత్వానికి కనిపించడం లేదా...?అని ప్రశ్నించాడు. చట్ట బద్దంగా ప్రొసీడింగ్స్ పొందిన పట్టదారులను ప్రభుత్వం భూమి లాక్కుని రోడ్డున పడేసే దుచ్చర్య గా ఉందని చిలకమర్రి నరసింహ అభివర్ణించరు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల యొక్క 1895 మంది బాధితులను ప్రభుత్వం వెంటనే అదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు ఆల్ ఇండియా బహుజన్ సత్తా అధ్యక్షులు పూలే అంబేద్కర్ మిషన్ నేషనల్ కోఆర్డినేటర్ చిలకమర్రి నరసింహ డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం. ప్రజా జ్యోతి పత్రిక విలేకరి దండు రాములుతో ఆన్లైన్లో మాట్లాడుతూ... 1953లో కలవల రాజా రామారావు తండ్రి గోపాల కృష్ణారావు తమ యొక్క పట్టా భూమి అయిన వెలుగుమట్ల గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 147. 148,149, లో గల 62 ఎకరాల ఏడు గుశీటల భూమిని ఆనాటి స్వాతంత్ర సమరయోధుడు మానవతావాది అయిన వినోబా భావేకి దానం చేయడం జరిగిందని తెలిపారు. ఇలా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దాదాపుగా ఆనాటిభూస్వాములు లక్ష ఎకరాల భూమిని వినోభా బావే కి ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈ ఖమ్మం జిల్లాలోని వెలుగుమట్లలో 62 ఎకరాల ఏడు గుంటల భూమిని వినోబా బావే కు ఇవ్వడంతో ఆ భూమిలో పేదవాళ్లకు సంబంధించినటువంటి వ్యవసాయానికి అదేవిధంగా ఇండ్ల స్థలాలకు గాని ఇవ్వాలనే ఉద్దేశంతో ఆ పట్టా భూమిపై ప్రభుత్వ పరంగా ఎలాంటి నిబంధనలు లేకుండా భూదాన భూమి అనే పేరుతో స్వతంత్ర ప్రతిపత్తి కలిగినటువంటి భూమిగా చట్టం తీసుకురావడం జరిగిందని వివరించారు. ఈ భూదాన్ భూమిపై స్థానిక ప్రభుత్వాలకు గాని వివిధ ప్రభుత్వ సంస్థల గాని ఎలాంటి హక్కు లేదనే విధంగా భారతదేశ న్యాయ వ్యవస్థ తీర్పుకూడా ఇచ్చిందని వారికి స్పష్టం చేశారు. 2014లో ఖమ్మం జిల్లా ఆ పరిసర ప్రాంతాలకు చెందిన 1895 మంది నిరుపేదలను గుర్తించి ఒక్కొక్కరికి 100 గజాల చొప్పున 2014 జనవరి నెలలో భూదాన్ సమస్తవారు పట్టాలను ప్రొసీడింగ్స్ ద్వార ఇచ్చారని అన్నారు. ఈ భూమికి తూర్పు వైపున సుల్తాన్పూర్ నుండి కస్తూర్బా స్కూల్ వరకు సరిహద్దులు నిర్ణయించారన్నారు అదేవిధంగా ఉత్తర, దక్షిణ, పరమడ వైపు కూడా సరిహద్దులు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అందులో పేదవాళ్లయినటువంటి 1895 మంది తమ యొక్క తాహతకు తగ్గట్టుగా తాత్కాలిక ఇళ్లను గాని రేకుల షెడ్లను గాని పూరి గుడిసెలు గాని వేసుకొని నివసిస్తున్నటువంటి వారికి కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు వారు కూడా ఉత్తర్వులు జారీ చేసిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కరెంటు సదుపాయము, తాగునీటి సదుపాయము, డ్రైనేజీ సదుపాయం,రోడ్ల సదుపాయం కల్పించాలని కూడా హైకోర్టు వారు ఆదేశించినప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోకపోయినా ఆ 1895 మంది ఎలాగోలాగా అక్కడ నివసం అంటున్నారని చెప్పారు. ప్రస్తుతం ఆ భూమి విలువ నేడు గజానికి పదివేల రూపాయల నుండి 60 వేల రూపాయల ధర పలకడంతో దాదాపుగా 9మంది అక్రమార్కులు ప్రభుత్వ పెద్దల సహకారంతో ఎలాగో ఆ భూమిని కొట్టేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఆ ప్రాంతం నుండి ఖాళీ చేయించాలనే ఉద్దేశంతో ఆ 1895 మందికి బెదిరింపులకు దిగుతూ ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే ఖమ్మం జిల్లా వెలుగుమట్ల గ్రామంలో గత పది రోజుల నుంచి జరుగుతున్నటువంటి గొడవ దానికి ప్రభుత్వ పెద్దలుగాని అధికార యంత్రాంగం కాని ఎలాంటి ముందు సూచనలు లేకుండా 1895 ఇండ్లను కూల్చివేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని సభ్యసమాజమంతా ఖండించాల్సినటువంటి అవసరం ఉందని కోరారు. ఈ చర్యకు బాధితులకు అండగా నిలవడం కోసం ప్రజా సంఘాలు గాని పార్టీల పెద్దలు గాని ప్రజాప్రతినిధులు గాని మద్దతు చేస్తున్నందుకు బాధితులకు అండగా నిలుస్తున్నందుకు వాళ్లకు చిలకమర్రి నరసింహ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఈ సమస్య పరిష్కారమయ్యే వరకు బాధితులకు అండగా నిలవాలని తెలంగాణ ప్రజలను కోరారు.

## ప్రజల బాధ మా బాధ ప్రజల సంక్షేమమే మా లక్ష్యం

– వి.జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,మార్చ్ 06 (ప్రజాజ్యోతి) :** ప్రజల బాధ మా బాధ అనే సిద్ధాంతంతో కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ప్రజల సంక్షేమమే మా లక్ష్యం అనే సిద్ధాంతంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని,అవసర సమయంలో బాధితులకు అండగా నిలవడానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి.జగదీశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని అల్విన్ కాలనీ డివిజన్‌కు చెందిన ఓ బాధితురాలు అనారోగ్య కారణంగా చికిత్స పొందిన అనంతరం, ఆర్థిక సహాయం కోసం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కార్యాలయాన్ని సంప్రదించారు. దీనిపై స్పందించిన వి.జగదీశ్వర్ గౌడ్,ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించి, మంజూరైన ఆర్థిక సహాయ చెక్కును శుక్రవారం నియోజకవర్గ నాయకులతో కలిసి బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అవసర సమయంలో ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనేక కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ యువ నాయకులు యల మంచి ఉదయ్ కిరణ్, నాని, వంశీ, రామ్, రత్నాచారి తదితరులు పాల్గొన్నారు.

## దోమల వల్ల విష జ్వరాలు.. దోమల నివారణకై ఏంటామాలాజి చర్యలు

– బేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,మార్చి 06 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి నల్లగండ్ల డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో దోమల నివారణకై చర్యలు కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్రర్ యాదవ్ కాలనీలో ఓపెన్ నాళాలు చెత్తాచెదా రంతో పేరుకుపోయి పోయి దోమలు విజృంభిస్తున్నాయని భేరి తెలిపారు.దోమల వల్ల చిన్నారులు. వృద్ధులు విష జ్వరాలు డెంగ్యూ మలేరియారోగాలు సంభవిస్తు న్నాయి. జిహెచ్ఎంసి ఎంటమాల జెసి సిబ్బంది ద్వారా దోమల నివారణకై చర్య దోమల ఫాగింగ్ దోమల పొగ ద్వారా దోమల నివారణ చర్యలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు రామచంద్రర్ యాదవ్ మాట్లాడుతూ కాల నీలోని ప్రజలందరూ కూడా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఎప్పటికప్పుడు చెత్తచెదారం ఎక్కడ లేకుండా శుభ్రంగా పెట్టి చెత్త వీధిలో పడి వేయకుండా జిహెచ్ఎంసి ఆటోకు చెత్త ఇయ్యాలని కాలనీ ప్రజలను విజ్ఞప్తి చేశారు.

## స్మశాన వాటిక భూమిలో అక్రమ నిర్మాణాల తొలగింపు

**కబ్జాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు–డిఫెన్స్ ఎస్టేట్ అధికారి అనిల్ కుమార్**





**బోయినపల్లి, మార్చి 06. (ప్రజా జ్యోతి) :** హిందూ స్మశాన వాటికలకు కేటాయించిన భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని కంటోన్మెంట్ బోర్డు డిఫెన్స్ ఎస్టేట్ అధికారి టి. అనిల్ కుమార్ హెచ్చరించారు.బోయినపల్లిలోని చిన్నతోకట్ట ప్రాంతంలో ఉన్న జి.ఎం. అంజయ్య స్మారక హిందూ స్మశాన వాటికకు కేటాయించిన భూమిలో ఒక వ్యక్తి అక్రమంగా కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించారు. ఈ విషయాన్ని గమనించిన స్మశానవాటిక కమిటీ సభ్యులు ఇటీవల రెవెన్యూ, కంటోన్మెంట్ బోర్డు మరియు డిఫెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు.దీనిపై స్పందించిన అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించగా, సుమారు 3 ఎకరాలు 20 గుంటల భూమి అన్యాక్రాంతమైందని గుర్తించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం డిఫెన్స్ ఎస్టేట్ అధికారులు, కంటోన్మెంట్ బోర్డు అధికారులు, తిరుమలగిరి మండల అధికారులు, బోయినపల్లి పోలీసులు సంయుక్తంగా చర్యలు చేపట్టి అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.అక్రమంగా నిర్మించిన పశువుల పాకలు మరియు ఇతర నిర్మాణాలను పూర్తిగా తొలగించారు. రక్షణ శాఖకు చెందిన 4 ఎకరాలు 69 గుంటల భూమిని హిందూ స్మశాన వాటిక కోసం కేటాయించగా, అందులో కొంత భాగాన్ని కొందరు ఆక్రమించి పశువుల పాకలు నిర్మించి అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.భవిష్యత్తులో ఈ భూమిని ఎవరైనా తిరిగి ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్మశాన వాటిక కోసం కేటాయించిన స్థలంలో ఇతర నిర్మాణాలు చేపట్టడం సరైంది కాదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిఫెన్స్ ఎస్టేట్ అధికారి టి. అనిల్ కుమార్, కంటోన్మెంట్ బోర్డు అధికారి డి. రాజేశ్వర్, ఎంఆర్ఐ తిరుమలగిరి మండల టి. సునీల్ కుమార్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, జక్కుల మహేశ్వర్ రెడ్డి, స్మశానవాటిక కమిటీ సభ్యులు కొండల్ యాదవ్, విజయ్ బాబు, సదానంద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విభక్తి దీపక్ తివారి



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 6 (ప్రజా జ్యోతి) :** జిల్లా కలెక్టర్ దీపక్ తివారి శుక్రవారం ఉదయం వికారాబాద్ పట్టణ పరిధిలోని గంగారం డంపింగ్ యార్డ్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యర్థాల నిర్వహణ విధానం, శుభ్రత, వ్యర్థాల వర్గీకరణ, పారిశుధ్య చర్యలపై అధికారులతో చర్చించారు. డంపింగ్ యార్డ్‌లో చెత్తను సక్రమంగా వర్గీకరించి శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని కలెక్టర్ అధికా రులకు సూచించారు. పర్యావరణానికి హాని కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తడి, పొడి వ్యర్థాలను వేరు చేసి రీసైక్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో శుభ్రతను కచ్చితంగా పాటించాలని, దుర్వాసన కాలుష్యాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం పట్టణంలోని 28వ వార్డును సందర్శించి స్థానిక సమస్యలపై ఆరా తీశారు. ప్రతి ఇంటికి మున్సిపల్ వెహికిల్ తిరిగి 100 శాతం తడి, పొడి చెత్త సేకరణ జరగాలని, వాహనాల్లో జియో ట్యాగింగ్ మరియు సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూములు కోల్పోతున్న రైతులకు అండగా మహేష్ రెడ్డి

- కాళ్ళపూర్, రాపోల్ రైతుల సమస్యపై న్యాయపోరాటం చేస్తాం
- మాజీ ఎమ్మెల్యే కేయంఆర్
- 1200 ఎకరాల భూమి స్వాధీనం నేపథ్యంలో రైతులు అధైర్యపడవద్దని భరోసా





**పరిగి, మార్చి 06 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న ఇండస్ట్రియల్ పార్క్ కోసం సుమారు 1200 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవడంతో కాళ్ళపూర్, రాపోల్ గ్రామాల రైతులు భూములు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో ఆ గ్రామాల రైతులకు తాము అండగా నిలుస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయపరంగా పోరాటం చేస్తామని, ఎవరూ అధైర్యపడవద్దని రైతులకు ఆయన భరోసా ఇచ్చారు. అవసరమైతే ప్రభుత్వంతో కూడా తీవ్రంగా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడపడం, రైతుల భూములను స్వాధీనం చేసుకోవడం తప్ప ప్రజల కోసం మంచి చేయాలనే ఆలోచన లేదని ఆయన విమర్శించారు. రైతులకు రైతు బంధు ఇవ్వాలనే ఆలోచన లేకపోయినా, వారి భూములను తీసుకునే ప్రయత్నాలు మాత్రం జరుగుతున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో రైతులు, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని మహేష్ రెడ్డి అన్నారు. కాళ్ళపూర్, రాపోల్ గ్రామాల రైతుల హక్కుల కోసం చివరి వరకు పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం





**పరిగి, మార్చి 06 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, 5వ థీమ్ 'పిల్లల భద్రత – డ్రగ్స్‌కు అడ్డుకట్ట'పై పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాదారం గ్రామంలో శుక్రవారం భారీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఈగల్ టీం డైరెక్టర్ సందీప్ శాండిల్య ముఖ్య అతిథిగా హాజరుకాగా, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సందీప్ శాండిల్య మాట్లాడుతూ, డ్రగ్స్ అనే మహమ్మారి పట్ల యువత, విద్యార్థులు అప్రమ త్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. తొలుత సరదాగా ప్రారంభమయ్యే చిన్న చిన్న అలవాట్లు కాలక్రమేణా ప్రాణాంతకమైన వ్యసనాలుగా మారి, వ్యక్తిగత జీవితంతో పాటు సమాజాన్ని కూడా సర్వనాశనం చేస్తాయని హెచ్చరిం చారు. ముఖ్యంగా పసిపిల్లలను డ్రగ్స్ ఊబిలోకి దించడం అనేది క్షమించ రాని నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. విద్యార్థులు చెడు స్నేహాలకు, అలవాట్లకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో కూడిన ఉత్తమ అలవాట్లను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, డ్రగ్స్ అనేది కేవలం ఒక వ్యక్తిగత సమస్య కాదని, ఇది ఒక 'ఆర్గనైజ్డ్ క్రైమ్' (వ్యవస్థీకృత నేరం) అని అభివర్ణించారు. మన రాష్ట్ర అభివృద్ధిని, దేశ భవిష్యత్తును దెబ్బతీయడానికి శత్రువుల చేతిలో డ్రగ్స్ ఒక మారణాయుధంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పౌరుడు ఈ విషయంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో డ్రగ్స్ సరఫరా లేదా వాడకం గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అదేవిధంగా, విద్యార్థుల భద్రతపై దృష్టి సారిస్తూ వారికి 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' పై అవగాహన కల్పించారు. చిన్న వయసులోనే తమకు ఎదురయ్యే అసౌకర్యాలను గుర్తించి, ధైర్యంగా తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు జీవితంలో ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, ఆ లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలే తప్ప పక్కదారి పట్టకూడదని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక మరియు ఆర్థిక నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం అదనపు ఎస్పీ కృష్ణ మూర్తి, జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, పరిగి డిఎస్పీ శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారులు, ఈగిల్ టీం సిబ్బంది, మాదారం గ్రామం సర్పంచ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువజన సంఘాల తోపాటు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

- అబ్దుల్లాపూర్ మెట్టులో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక
- సర్పంచులకు దిశా నిర్దేశం చేసిన అధికారులు






**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 06 (ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిషత్ కార్యాలయం హయత్ నగర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వివిధ విభాగాలలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక నిమిత్తం పలువురు అధికారులు,అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని గ్రామ సర్పంచులతో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అబ్దుల్లాపూర్మెట్ ఎంపీడీవో శ్రీవాణి, అబ్దుల్లాపూర్మెట్ మండల తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి, ఎంపీఓ శ్రీనివాస్,తుల్జా ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ వేణు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అంశాలపై సర్పంచులకు దిశా నిర్దేశం చేశారు. ఇందులో భాగంగా మార్చి 6 తేదీ నుండి జూన్ నెల 12 వరకు 99 రోజుల కార్యచరణ ప్రణాళిక నిర్వహించాలని నిర్ణయించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం అబ్దుల్లాపూర్మెట్ మండలంలో 99 రోజుల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి మండల్ మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఎంపీడీవో శ్రీవాణి, మండల తాసిల్దార్ సుదర్శన్ రెడ్డి, ఎంపీ ఓ శ్రీనివాస్, తుల్జా ప్రసాద్, డీటీ వేణు మానిటరింగ్ సెల్ లో సభ్యులుగా ఉంటారు. 99 రోజులకు సంబంధించిన ఖర్చులను గ్రామపంచాయతీ సాధారణ నిధి, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు, కేంద్ర ఆర్థిక సంఘం నిధుల నుండి నిబంధనల మేరకు వినియోగించవలసి ఉంటుంది. అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచా యతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి రోజువారి పురోగతి వివరాలను సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి లేదా ఎంపీఓకు తప్పనిసరిగా సమర్పించవలసి ఉంటుంది. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే తీవ్రంగా పరిగణించబడుతుందని అధికా రులు తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కాలంలో నిర్వహించవలసిన కార్యక్రమాలపై ఆయా గ్రామాల సర్పంచులకు అధికా రులు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధిలోని గ్రామపంచాయతీల సర్పంచులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా 13వ వార్డులో పరిశుభ్రతకు శ్రీకారం



**పరిగి, మార్చి 06 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలో ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శు క్రవారం 13వ వార్డు కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ వార్డులో విస్తృత స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. 13వ వార్డు పరిధిలోని ఖాళీ స్థలాలు, పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ సిబ్బంది తొలగించి శుభ్రపరిచారు. కాలనీలలో పరిశు భ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని స్థానికులకు కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ మౌనిక, మున్సిపల్ సిబ్బంది, శానిటైజేషన్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## యాలాల్లో చలి వేంద్రాన్ని ప్రారంభించిన తాండూర్ ఏంసి చైర్మన్ పట్లోళ్ల నరసింహులు



**యాలాల్ మార్చ్ 6 ప్రజాజ్యోతి :** యలల మండల కేంద్రంలో శుక్రవారం తాండూర్ ఏఎంసి చైర్మన్ పట్లోళ్ల నర్సింలు చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభించారు. యాలాల గ్రామానికి చెందిన స్వర్గీయ పేరి నారాయణరెడ్డి కుమారు డైన రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేసిన చలివేంద్ర కేంద్రాన్ని పట్ల నర్సింలు ప్రారంభించారు... ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ పట్లోళ్ల నరసింహులు మాట్లా డుతూ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రెడ్డి గ్రామంలో చలివేంద్రకేంద్రం ప్రారంభించ డం ఎంతో సంతోషదాయకమని పేర్కొన్నారు. రాజేందర్ రెడ్డికి గ్రామస్తులందరూ సహకరించి మునుముందు ఆయ నకు అని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివయ్య, కో ఆప్షన్ల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు అక్బర్ బాబా,ఉప సర్పంచ్ శోభ, ఏం సి డైరెక్టర్ రాజు, గోనెగారి శ్రీనివాస్ కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల్ మల్కయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోల్ నాగయ్య, గ్రామస్తులు మంగళ అశోక్ గొల్ల చందు ఉప్పరి నర్సింలు మౌలానా రజాక్ మధు కార్తీక్ బాలు తదితరులు పాల్గొన్నారు.


## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 8వ వార్డులో విధి దీపాల ఏర్పాటు

– కౌన్సిలర్ హబీబ్ వున్నిసా అయ్యుబ్



**పరిగి, మార్చి 06 (ప్రజాజ్యోతి):** ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో విధి దీపాలను ఏర్పాటు చేశారు. 8వ వార్డు పరిధిలోని కిష్టమాగుడి తండా, తుంకులగడ్డ అలాగే శ్రీనివాస్ కాలనీ ప్రాంతాల్లో 8వ వార్డ్ కౌన్సిలర్ హబీబ్ వున్నిసా అయ్యుబ్ ఆధ్వర్యంలో విధి దీపాలను ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో వడ్డే ఆంజనేయులు, మాజీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్, కాశిఫ్, అమీర్, ముజామ్మిల్, వడ్డే రాజ్జు, అబ్దుల్ యూసఫ్ 8వ వార్డు వాసులు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు గుండు గణేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి, మార్చ్ 06 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్‌లో, కాలనీలో పెరుగుతున్న దోమల సమస్యను నివారించేందుకు లెట్స్ ఎరాడికేట్ మస్కిటోస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు గణేష్ ముదిరాజ్,శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కలిసి కాలనీ పరిసరాలను పరిశీలించారు. దోమల పెరుగుదలకు కారణమయ్యే నిల్వ నీటి ప్రాంతాలను గుర్తించి వెంటనే శు భ్రపరిచే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. అలాగే కాలనీ ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని దోమల నిర్మూలన కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేపట్టాలని అధికారులను కోరారు.ప్రజల సహకారంతోనే దోమల సమస్యను పూర్తిగా నివారించవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో, మహేష్ శాంత్రి ఫీల్డ్ అసిస్టెంట్,బాలు గౌడ్, సారా రాము, గుండె శంకరయ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మిషన్ మోడ్ లో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం..

పకడ్బందీగా చేపడతాం.
కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా..

కరీంనగర్ బ్యూరో, మార్చి 6 (ప్రజాజ్యోతి )
కరీంనగర్ జిల్లాలో మిషన్ మోడ్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో 99 రోజులపాటు చేపట్టనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన పవర్ ప్రజెంటేషన్ ఆకట్టుకుంది.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ను వివరించారు ఈ కార్యక్రమం. మార్చి 6న ప్రారంభమై జూన్ 12 వరకు కొనసాగుతుంద న్నారు. ఐదు స్థాయిలో ఈ కార్యక్రమం కన్నుల పండుగల సాగుతుందన్నారు. ఏప్రిల్ 2న గ్రామస్థాయిలో ఏప్రిల్ 16న మండల స్థాయిలో, మే 2 న నియోజకవ ర్గస్థాయిలో జిల్లాస్థాయిలో మే 22న రాష్ట్రస్థాయిలో జూన్ 2న కార్యక్రమం సాగుతుందన్నారు.

99 రోజుల కార్యక్రమం లో భాగంగా 10 థీమ్స్ తో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా పరిసరాల పరిశుభ్రత మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల పరిష్కారం ఆరోగ్యము సురక్షితంగా చేరండి సంక్షేమము పిల్లల భద్రత మరియు రక్షణ మరియు డ్రగ్స్ కు నో రైతులు వ్యవసాయం విద్యా యువత మరియు క్రీడలు మహిళలు పర్యవరణం సంబంధించి అనేక కార్యక్రమాలు చేపడుతామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం ముందుండి విజయవంతంగా చేపడు తుందని తెలిపారు. మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు

# నామాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

ముస్తాబాద్, మార్చి 6 ( ప్రజా జ్యోతి ):
ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా ఎగ్జామ్ ప్యాడ్లు మరియు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం గౌరవ మాజీ మంత్రివర్యులు, సిరిసిల్ల



శాసనసభ్యులు కే.టి. రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రోత్సాహం కల్పించే ఉద్దేశంతో ఈ ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాడేపు అనిల్ కుమార్, తాడేపు సురేష్, ఆకారం బాలచంద్రం, గున్నాల రాజు, నిమ్మ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ల పైన అసత్య ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు. ఎస్. ఐ. చందుర్తి.

వేములవాడ,మార్చి,6:ప్రజాజ్యోతి.
శుక్రవారం రోజున చందుర్తి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రజా పాలన– ప్రగతి నివేదిక కార్యక్రమం ఉన్నందున నిన్నటి రోజున చందుర్తి గ్రామ ఆరో వార్డు సభ్యులు మర్రి రమేష్ అను వ్యక్తి పలు సోషల్ మీడియా గ్రూపులలో చందుర్తి మండల కేంద్రానికి చెందిన అన్ని కుల సంఘాల సభ్యులు చందుర్తి మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు గురించి గుమి గూడాలని పోస్టులు షేర్ చేయగా అట్టి విషయం తెలుసుకున్న చందుర్తి పోలీసులు ఈరోజు జరిగే కార్యక్రమంలో ఎలాంటి అడ్డంకులు సృష్టించకుండ, అట్టి కార్యక్రమం సాఫీగా ఏలాంటి అవాంతరాలు జరగకుండా ఉండడానికి అతన్ని కేవలం కౌన్సిలింగ్ కోసం మాత్రమే స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ అనంతరం తిరిగి పంపనైనది. అంతేగాని ఎవరిని ఎలాంటి అక్రమ అరెస్టులు చేయలేదు. మేము కౌన్సిలింగ్ పిలిచిన వ్యక్తి ఒకరైతే దానికి అదనంగా సంబంధం లేని మరో పదిమంది ఇతర వ్యక్తులు అందరిని అరెస్టు చేసినట్టు పోలీస్ స్టేషన్ ముందు ఫోటోలు దిగి వాటిని పలు సామాజిక మాధ్యమాల్లో వారి యొక్క పబ్లిసిటీ కోసం మరియు పొలిటికల్ మైలేజ్ కోసం స్టేషన్ నేమ్ బోర్డు వచ్చే విధంగా ఫోటోలు దిగి, పోలీస్ స్టేషన్ వేదిక గా పోలీస్ వారిని అవమానించే విధంగా చిత్రికరించి సోషల్ మీడియాలో పోస్టు పెట్టి వక్రీకరిస్తున్నారు. కావున తదుపరి పోలీస్ స్టేషన్ ను వేదికగా చేసుకొని, పోలీస్ లపై ఏలాంటి అసత్య ప్రచారాలు చేసిన వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును.

# దుమాల అక్క పెల్లి బుగ్గ తండ మీదుగా బస్సు ప్రారంభం.....

ఎల్లారెడ్డిపేట మార్చు 6( ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమల ,అక్క పెల్లి, బుగ్గ రాజేశ్వర్ తండా మీదుగా మరిమడ్లకు నూతనంగా శుక్రవారం బస్సు ప్రారంభించారు. ప్రతిరోజు సిరిసిల్ల ఆర్టీసీ డిపో నుండి ఉదయము 6 గంటలకు బయలుదే




రుతుంది మరిమడ్లకు ఉదయము ఎనిమిది గంటల వరకు చేరుకుంటుం దని అక్కడి నుంచి మళ్లీ తిరుగు ప్రయాణంలో సిరిసిల్ల పాత బస్టాండ్ సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాలకు చేరుకుంటుందని దుమల, అక్క పెల్లి ,రాజేశ్వర్ తండా మీదుగా మరిమడ్ల చేరుకుంటుంది .తిరిగి రాత్రి డిపోకు వెళ్తుందని ఆర్టీసీ డిపో ఎస్టిఐ వర్ణానాయక్ తెలిపారు. అక్క పెల్లి దుమాల బుగ్గ రాజేశ్వర్ తండాకు బస్సు రావడం పలువురు గ్రామస్తులు హర్ష వ్యక్తం చేశారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను విజయవంతం చేద్దాం..

- కరీంనగర్ ఉమ్మడి జిల్లాను అగ్రభాగాన నిలుపుదాం..
- ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి..
- అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధి ప్రధాన లక్ష్యం..
- జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా జరుపుకుందాం
- మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్..

కరీంనగర్ బ్యూరో, మార్చి 6( ప్రజాజ్యోతి)
రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో 99 రోజులపాటు ప్రతిష్టాత్మ కంగా చేపట్టనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వ యంత్రాంగము ప్రజా ప్రతినిధులు ప్రజలు, అందరం కలిసి విజయవంతం చేద్దామని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా






ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపుని చ్చారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాను అన్ని రంగాల్లో ప్రగతి పథంలో తీసుకెళ్లి అగ్ర భాగాన నిలుపుతామని పేర్కొన్నారు. ఒకవైపు సంక్షేమాన్ని మరోవైపు అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం పరుగులు పెట్టిస్తున్నదని తెలిపారు. రెండున్నర సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరికీ వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశానికి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు ,ఎమ్మెల్యేలు పెద్దపెల్లి ఎంపీ ఉమ్మడి జిల్లా పరిధిలోని కలెక్టర్లు సిపి, ఎస్పీలు అడిషనల్ కలెక్టర్లు అన్ని శాఖల ఉన్నత అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఇరిగేషన్, ఆర్ అండ్ బి కి సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. 99 రోజులపాటు ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని



అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామాలు పట్టణాల్లో ప్రధాన సమస్యలన పరిష్కారం.. రెండున్నర సంవత్సరాల ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరికీ అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో దేశంలోనే మహత్తర మైన అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. దేశానికే తెలంగాణ మోడల్ అభివృద్ధిలో నిలుస్తుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి లక్ష కోట్లు బడ్జెట్ కేటాయించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని పేర్కొన్నారు. అత్యధికంగా పంట పండించడంలోనూ అత్యధికంగా ధాన్యాన్ని సేకరించడం లో తెలంగాణ ప్రభుత్వానికి సాటి ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇరిగేషన్ తోపాటు విద్యుత్ రంగంలోనూ మంచి ఫలితాలు ప్రభుత్వం సాధిస్తుందని తెలిపారు. జిల్లా యంత్రాంగం ముందుండి 99 రోజుల పాటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్లు ముందుండి నడిపించాలని ప్రజలు, ప్రజా ప్రతినిధులు అధికారులు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.సన్నాహక సమావేశంలో సభ్యులు తెలిపిన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు సమష్టిగా సఫలీకృతంగా ఈ కార్యక్రమాన్ని అందరం కలిసికట్టుగా ఉంటూ 99 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని పూర్తి చేద్దామన్నారు. తద్వారా కరీంనగర్ జిల్లాను అగ్ర భాగాన నిలుపుదామని పేర్కొన్నారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను రాజకీయాలకతీ తంగా విజయవంతం చేయాలి..
మంత్రి పొన్నం ప్రభాకర్..

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని రాజకీయాల కతీతంగా అందరూ కలిసి విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలవాలని పిలుపుని చ్చారు. ఇందుకోసం జిల్లా కలెక్టర్లు యంత్రాంగం ముందుండి విజయవంతం చేయడంలో కీలకంగా వ్యవహరించాలని సూచించారు. ఎక్కడ కూడా ఎటువంటి గ్యాప్స్ లేకుండా ఈ ప్రణాళిక ను సమర్థవంతంగా నిర్వహించేలా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, రోడ్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకో వాలన్నారు. ఇండ్లలో శిథిలావస్థలో ఉన్న టీవీలు కంప్యూటర్లు ఇతర వస్తువులను ఈ వేస్ట్ విధానం ద్వారా సేకరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఒక బృహత్తరమైన ఆశయంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారని ప్రజలందరూ పెద్ద బాధ్యతగా తీసుకొని సక్సెస్ చేయాలని పేర్కొన్నారు. ఇందులో వార్డు మెంబరు నుంచి సర్పంచులు, కౌన్సిలర్లు కార్పొరేటర్లు మున్సిపల్ చైర్మన్లు మేయర్లు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు అందరూ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని కోరారు. రహదారి భద్రత కింద ప్రత్యేకంగా ఇందులో భాగంగా కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. సురక్షితంగా చేరుకోండి అనే నినాదంతో ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 18 వరకు హోంశాఖ రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణల లక్ష్యంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో మహత్తరమైన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సత్వరమే స్పందించి ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం రహ వీర్ పేరిట తగిన ప్రోత్సాహం అందిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.సన్నాక సమావేశంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎంపీ ,ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, ఆయా జిల్లాల కలెక్టర్లు, సిపి ఎస్పీలు అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం ప్రారంభం

కరీంనగర్ బ్యూరో,మార్చి 6( ప్రజాజ్యోతి )
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కరీంనగర్ నగరంలోని 66 డివిజన్లను సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా నగర పాలకవర్గం కృషి చేస్తుందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం నగరంలోని 1, 2 డివిజన్ పరిధిలోని చంద్రపూర్ కాలనీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక'





కార్యక్రమాన్ని నగర మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశంతో కలిసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ రూపొందించిన ప్రణాళిక ప్రకారం పారిశుధ్యంతో పాటు అభివృద్ధి పనులను ప్రారంభించామని తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా డివిజన్లలో పరిసర ప్రాంతాలు, ఖాళీ స్థలాలను శుభ్రపర చడం, వివిధ రకాల వ్యర్థాలను తొలగించడం, డ్రైనేజీలలో సిల్ట్ తొలగింపు పనులు చేపట్టను న్నట్లు చెప్పారు. అనంతరం 1,2 డివిజన్లలో రూ.10 లక్షల నిధులతో డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.మొదటి పది రోజుల పాటు 66 డివిజన్ల వారీగా భారీ స్థాయిలో పారిశుధ్య, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని మేయర్ తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం నుంచి, అలాగే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పెద్ద ఎత్తున నిధులు తెచ్చి అన్ని డివిజన్లను సమాంతరంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని సమ్మర్ యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రజలకు త్రాగునీటి సరఫరా మెరుగుపరుస్తామని చెప్పారు. అమృత్ 2.0 పథకం కింద రూ.147 కోట్లతో విలీన గ్రామాల డివిజన్లలో పైపులైన్ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, అవసరమైన చోట రిజర్వాయర్లు నిర్మిస్తు న్నామని తెలిపారు. డివిజన్లలో పారిశుధ్య పనులతో పాటు డ్రైనేజీల మరమ్మతులు, అవసర మైన చోట కొత్త డ్రైనేజీలు, రోడ్లు నిర్మాణం చేపడతామని తెలిపారు. వీధి దీపాల నిర్వహణను సమగ్రంగా చేపట్టి అవసరమైన చోట కొత్త లైట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నగరపాలక సంస్థ కార్యాలయంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వైద్య కేంద్రాలను కూడా పరిశుభ్రపరుస్తామని తెలిపారు. ప్రజల పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి–పొడి చెత్తను వేరు చేసి కార్మికులకు అందించాలని పిలుపునిచ్చారు. కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద 99 రోజుల యాక్షన్ ప్లాన్ రూపొందించి నగరంలోని అన్ని డివిజన్లలో పారిశుధ్య పనులు చేపడుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి డివిజన్‌కు 50 మంది కార్మికులను నియమించి ప్రతిరోజు ఐదు డివిజన్లలో పారిశుధ్య పనులు నిర్వహిస్తామని చెప్పారు. డ్రైనేజీలు లేని ప్రాంతాల్లో నిర్మాణం చేయడం, శిథిలావస్థలో ఉన్న డ్రైనేజీలను మరమ్మతు చేయడం జరుగుతుందని తెలిపారు. తాగునీటి సరఫరాలో లీకేజీలను గుర్తించి అరిక ట్టడంపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లను మరమ్మతు చేయడంతో పాటు అవసరమైన చోట కొత్తవి ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా 99 రోజుల ప్రగతి ప్రణాళికను ప్రారంభించారని అన్నారు. నగరంలోని అన్ని డివిజన్లలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, ప్రజా సమస్యలను పరిష్కరిం చడం ఈ కార్యక్రమం లక్ష్యమని చెప్పారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఆర్‌డిఎంఏ షాహిద్ మసూద్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్, కార్పొరేటర్లు భారీ అపర్ణ జితేందర్, సాదవేణి లావణ్య, పారిశుధ్య, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, సిబ్బంది, కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు కేటీఆర్ కానుక

గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

ముస్తాబాద్, మార్చ్ 6 ( ప్రజా జ్యోతి ):
పదో తరగతి వార్షిక పరీక్షలు రాయబోతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం ద్వారా చిరుకానుకగా ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జెడ్పీ హైస్కూల్‌లలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఈ ప్యాడ్లు, పెన్నులు ముస్తాబాద్ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆత్మవిశ్వాసంతో ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ జడ్పీ జిల్లా కోఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా, ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, వార్డు మెంబర్లు పద్మ–వెంకటేష్,



గొండయ్య, రవీందర్, శివకేశవ ఆలయ చైర్మన్ శెరయ్య, మాజీ మండల కోఆప్షన్ మెంబర్ అన్వర్, మాజీ పట్టణ అధ్యక్షుడు గూడూరి భరత్, BRSV మండల అధ్యక్షుడు ఎండీ నవాజ్, పార్టీ నాయకులు కోడే శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, మీడిదొడ్డి యాదగిరి, యువ నాయకులు గుణశేఖర్, వంగూరి దిలీప్ తదితరులు పాల్గొన్నారు. ముస్తాబాద్ మండలంలో పదో తరగతి చదువుతున్న మొత్తం 486 మంది విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముస్తాబాద్ మండల పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ధన్యవాదాలు తెలిపారు.

# టెన్త్ విద్యార్థులకు కేటీఆర్ కానుక 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

ముస్తాబాద్, మార్చ్ 6 ( ప్రజా జ్యోతి ):
పదో తరగతి వార్షిక పరీక్షలు రాయబోతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ తరపున 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమం ద్వారా చిన్న కానుకలను అందజేశారు. ఈ సందెర్భంగా బంధనకల్ జెడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న పదో



తరగతి విద్యార్థులకు పరీక్షల కోసం అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమం బంధనకల్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులకు కేటీఆర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆత్మవిశ్వాసంతో ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.బంధనకల్ పాఠశాలలో చదువుతున్న మొత్తం 33 మంది పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు చిగురు నరేష్ , సొసైటీ డైరెక్టర్ కూర కీర్తన్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బాలయ్య , వార్డ్ మెంబర్లు గడ్డం సురేష్, చింతల శరత్, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు వెంకటయ్య, కస్తూరి శ్రీనివాస్ రెడ్డి, చిగురు నవీన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల పెంపకం పై ప్రత్యేక శిక్షణ

తంగళ్ళపల్లి మార్చి 6(ప్రజా జ్యోతి)
తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో వివిధ రకాల పుట్టగొడుగుల పెంపకంకై ఉపయోగించే స్పాన్ తయారి,బెడ్స్ తయారి విధానం క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డా. కె.బి సునీత దేవి మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం యువతకు, మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తుందని మరియు



రైతులు వ్యవసాయంతో పాటు పుట్టగొడుగుల పెంపకం ద్వారా అదనపు ఆదాయం అర్జించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా డా.డి.అశ్విని, అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ ఆఫ్ ప్లాంట్ పాథాలజీ మాట్లాడుతూ పుట్టగొడుగుల పెంపకం లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి క్లుప్తంగా వివరించారు. డా. సిహెచ్. యశస్విని,అసిస్టెంట్ ప్రొఫెసర్,డిపార్ట్మెంట్ ఆఫ్ ప్లాంట్ పథాలజీ పుట్టగొడుగుల పెంపకం వల్ల వచ్చే లాభాలు మరియు అవకాశాల గురించి మాట్లాడారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం లో ఎ ఈ ఎల్ పి విద్యార్థులు పాల్గొన్నారు.

# చీర్లవంచ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశం

తంగళ్ళపల్లి మార్చి 6(ప్రజా జ్యోతి)
తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు నూతన గృహప్రవేశనికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతిని ధులు,అధికారులు,నాయకులు కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెన్ జెకె టోని మాట్లాడుతూ పేదోళ్ల ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇండ్లు అని



అన్నారు. గూడు లేని నిరుపేదలకు స్వంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ప్రతి ఒక్క అర్హులకు విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానున్నట్లు తెలిపిన ఏఎంసీ వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణుక రాజు,ఎంపీడీఓ లక్ష్మి నారాయణ,హౌసింగ్ ఏఈ హమీద్,ప్యాక్స్ డైరెక్టర్ కొండయ్య,జిల్లా కాంగ్రెస్ సెక్రెటరీ సత్తు శ్రీనివాస్ రెడ్డి,నాయ కులు జలంధర్ రెడ్డి,సుద్దాల శ్రీనివాస్,నలువల రాజిరెడ్డి మరియు నాయకులు పాల్గొన్నారు.

# లింగన్నపేట లో రోడ్డుపై కూలిన భారీ వృక్షం

గంభీరావుపేట మార్చ్ 6 (ప్రజా జ్యోతి);
గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామ సమీపంలో శుక్రవారం రోజున సిద్దిపేట–కామారెడ్డి ప్రధాన రహదారి పక్కన ఉన్న ఒక భారీ వృక్షం ఒక్కసారిగా కుప్పకూలింది. ఆ సమయంలో రహదారిపై వాహనాలేవీ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాదం తప్పడంతో వాహనదారులుఊపిరి పీల్చుకున్నారని స్థానికులు తెలిపారు. కొందరు వ్యక్తులు చెట్టు మొదలు నిప్పు పెట్టడంతో కాలుతో వచ్చి చెట్టు రోడ్డుకు అడ్డంగా పడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది,



సమాచారం అందుకున్న ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి క్రేన్ సహాయంతో చెట్టును రోడ్డు పక్కకుతొలగించివాహ నాలకు అంతరాయం లేకుండా పునరుద్ధరించారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విజయవంతం చేయాలి

- మంత్రులు వాకిటి శ్రీహరి,పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- మార్చి చివరి నాటికి ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ పూర్తి చేయాలి
- సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలి
- పిల్లలకు మధ్యాహ్న భోజనంలో చికెన్ స్థానంలో చేపలు అందిస్తాం
- 99 రోజుల కార్యాచరణపై ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో

నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి మంత్రులు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు,ప్రజా ప్రతి నిధులు సంయుక్తంగా కలిసి విజయవంతం చేయాలని మంత్రులు వాకిటి శ్రీహరి,పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.శుక్రవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, జారే ఆది నారాయణ, మాలోతు రాందాస్ నాయక్, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.99 రోజుల కార్యాక్రమంలో చేపట్టే కార్యాచరణను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఖమ్మం జిల్లా కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్, పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూలి గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 99 రోజుల కార్యాచరణను ప్రణాళిక ప్రకారం అమలు చేయాలన్నారు. ఆర్థిక స్థితిగతులు సహకరించక పోయినా పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజల గడపకు చేరేలా అధికారులు కృషి చేయాలని అన్నారు.రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలని అన్నారు. రైతులు పండించే పంటకు బోనస్ అందించి వారిలో విశ్వాసం కల్పించడమే కాకుండా పేదలకు నాణ్యమైన సన్న బియ్యం రేషన్ ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్నదని అన్నారు.గతంలో మధ్యవర్తులు లబ్దిదారుల పేరిట మీద ఇండ్లు మంజూరు చేయించుకొని డబ్బులు వసూలు చేసుకున్నారని, నేడు అటువంటి లబ్దిదారులకు ఇండ్లు లభించకపోవడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్లలో పేదల పట్ల అధికారులు మానవతా దృక్పథంతో పని చేయాలని అన్నారు.క్రీడలలో భవిష్యత్తు ఉంటుందనే భావన యువతకు వచ్చేలా అవసరమైన ఇన్ ఫ్రా అభివృద్ధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గచ్చిబౌలిలో హాకీ క్రీడలు ప్రపంచ స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు.క్రీడలలో గాయపడిన క్రీడాకారులకు మెరుగైన చికిత్స అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు.పిల్లలకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రతి వారం అందించే చికెన్ స్థానంలో చేపలు పెట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కోతులు, కుక్కల సమస్య పరిష్కారం కోసం వాటి సంతానోత్పత్తి నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల పని తీరు ఆధారంగానే ప్రజలలో ప్రభుత్వం పట్ల స్పందన ఉంటుందని మంత్రి తెలిపారు. 99 రోజుల కార్యాచరణ సంవత్సరం మొత్తం కొనసాగించాలని ఆయన తెలిపారు. అధికారులు,ప్రజాప్రతినిధులు కలిసి సంయుక్తంగా ప్రజలకు సేవలు అందించాలన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేదలకు సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేసుకునే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రోగ్రాం చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి గ్రామం, పట్టణానికి చేరువ చేసేందుకు అనుసరించాల్సిన విధానంపై చర్చించేందుకు ఉమ్మడి జిల్లా స్థాయిలో సన్నాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10 సెక్టార్ లకు సంబంధించి రూపొందించిన ప్రణాళిక క్షేత్ర స్థాయిలో కట్టుదిట్టంగా అమలు అయ్యేలా చూడాలని అన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ కు తహసిల్దార్ క్యాడర్ కు తగ్గకుండా ఒక అధికారిని ఇంచార్జి గా నియమించాలని, ప్రతి వారానికి ఒకసారి వెళ్లి అక్కడ భోజనం నాణ్యత పరిశీలించాలని, అక్కడ ఏదైనా తప్పు జరిగితే సంబంధిత అధికారి బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.గ్రౌండింగ్ కాని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఆసక్తి లేని పక్షంలో అదే గ్రామంలో మరో లబ్ధిదారునికి కేటాయించాలని మంత్రి తెలిపారు. మార్చి చివరి వరకు మొదటి విడత మంజూరు చేసిన ప్రతి ఇల్లు గ్రౌండ్ కావాలని అన్నారు.99 రోజుల కార్యాచరణలో భాగంగా హెల్త్ సెక్టార్ పని తీరు మెరుగ్గా ఉండాలని, ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద అందుబాటులో ఉన్న యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించేందుకు అవసరమైన స్టాఫ్ అందుబాటులో ఉండేలా చూడాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత ఆధారంగా ఈ కార్యక్రమం అమలుకు నిధులు కేటాయిస్తుందని అన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా డ్రెయిన్ వల్ల ఇబ్బందులు ఎక్కడ ఉంటున్నాయో పరిశీలించి అక్కడ అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని మంత్రి తెలిపారు. మార్చి 12న ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించాలని అన్నారు.రెవెన్యూ,అటవీ శాఖల మధ్య ఉన్న భూ సమస్యలు జాయింట్ సర్వే ద్వారా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.గ్రామ పంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయని, వీటిని సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, ఆ నిధుల వినియోగం ఎలా జరుగుతుందో నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. ఎకో పార్కుల అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు వ్యవసాయ రంగంలో చాలా అంశాల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పంట మార్పిడి,ఎరువుల, రసాయనాల వినియోగం తగ్గించడం, ఆధునిక సాగు పద్ధతులు వంటి అంశాలను ప్రచారం కల్పించాలని అన్నారు.ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ,ముఖ్యమంత్రి సూచనల మేరకు ఉమ్మడి జిల్లాలో సన్నాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఏప్రిల్ 2న గ్రామ స్థాయి, ఏప్రిల్ 16 న మండల స్థాయి, మే 2న నియోజకవర్గ స్థాయిలో, మే 22న జిల్లా స్థాయిలో, జూన్ 2న రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 10 ప్రత్యేక అంశాలతో 99 రోజుల కార్యాచరణ చేపట్టడం జరిగిందని అన్నారు.మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పారిశుధ్య నిర్వహణ, ఫైల్స్ క్లీయరెన్స్, ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 11 వరకు వైద్య శాఖ, ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 18 వరకు ఎరైవ్ ఎలైవ్ పేరిట రోడ్ సేఫ్టీ కార్యక్రమం, ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమం, హౌసింగ్, ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు చైల్డ్ సేఫ్టీ, డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలు, మే 4 నుంచి మే 10 వరకు వ్యవసాయ శాఖ, మే 11 నుంచి 16 వరకు విద్యాశాఖ, మే 18 నుంచి 23 వరకు యువజన క్రీడా శాఖ, మే 25 నుంచి 30 వరకు మహిళ సంక్షేమం, జూన్ 1 నుంచి 12 వరకు పర్యావరణ ప్రాధాన్యతగా కార్యక్రమాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు.వార్డ్ మెంబర్ నుంచి సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్ వరకు ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తూ క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎక్కడ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలో ప్రణాళిక సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం పరిధిలో ప్రజలకు అందించే వివిధ సేవలకు సంబంధించి పెండింగ్ ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. నేటి నుండి ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్వాడి స్కూల్స్, బస్టాండ్, ప్రభుత్వ పాఠశాలల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామం, పట్టణాల్లో ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ శుభ్రం చేసుకోవాలని, హోటల్స్, ఫంక్షన్ హాల్స్ వద్ద అధికంగా చెత్త ఏర్పడుతుందని, అక్కడ వాటిని డిస్పోజ్ చేసేందుకు ప్రత్యేక చర్యలు ప్రారంభిస్తామని అన్నారు.మార్చి 14న వీధి కుక్కల బెడద తొలగించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్, కౌన్సిలర్ లకు మార్చి 12న అవగాహన నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు.వైద్య శాఖ పరిధిలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల పై వీధి వ్యాపారులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో న్యూట్రిషన్ పై అవగాహన కల్పిస్తామని అన్నారు. ఏప్రిల్ 7న వరల్డ్ హెల్త్ డే రోజు వైద్య శాఖలో బాగా పనిచేసే వైద్యులు, సిబ్బందికి అవార్డుల ప్రదానం ఉంటుందన్నారు.ఎయిడ్స్ హెచ్.ఐ.వి. నివారణ చర్యలు, మాతృ శిశు సంరక్షణ, హోమియోపతి, ఆయుష్, నకిలీ మందుల నివారణ దిశగా కార్యాచరణ ఉంటుందని అన్నారు.ఎరైవ్ ఎలైవ్ కార్యక్రమం ద్వారా పోలీస్, రవాణా శాఖ అధికారుల ద్వారా రోడ్ సేఫ్టీ పై వివిధ కార్యక్రమాలు ఉంటాయన్నారు.గత 3 సంవత్సరాల డేటా పరిశీలించి జిల్లాలో 50 శాతంకు పైగా ప్రమాదాలు జరిగే 30 జంక్షన్ లను గుర్తించి ప్రమాదాల నియంత్రణకు అవసరమైన జాగ్రత్తలు అక్కడ చేపట్టామని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం జిల్లాలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు 99 రోజుల కార్యాచరణలో భాగంగా పూర్తి చేసి గృహప్రవేశం చేసేలా కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు.చైల్డ్ సేఫ్టీ కార్యక్రమం ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు ఉంటుందని, ఇందులో అనాథ పిల్లలకు స్పోర్ట్స్ కిట్ పంపిణీ, సైబర్ నేరాలు,గ్యాంబ్లింగ్, లోన్ యాప్ వేధింపులపై దృష్టి సారిస్తామని, బాల కార్మికుల నిర్మూలన, పిల్లలకు అవసరమైన వైద్య చికిత్స, పిల్లల దత్తత సక్రమంగా జరిగేలా అవగాహన ఉంటుందని అన్నారు.వ్యవసాయ శాఖ పరిధిలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరాలు ప్రచారం చేయడం, యూరియా యాప్ బుకింగ్ పై అవగాహన కల్పన ఉంటుందన్నారు. విద్యా శాఖ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు శుభ్రంగా ఉండేందుకు పాత సామాగ్రి, పాత కంప్యూటర్ ల తొలగింపు కార్యాచరణ చేపట్టామని అన్నారు.పర్యావరణ ప్రాధాన్యత సందర్భంగా పార్కుల అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పచ్చదనం పెంపు చర్యలు, ప్లాస్టిక్ నియంత్రణకు మెగా డ్రైవ్ నిర్వహణ చేపడుతున్నామని తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రత్యేక అధికారులను ప్రతి మండలానికి నియమించినట్లు తెలిపారు.30 రోజుల కంటే ఎక్కువ పెండింగ్ ఉన్న ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేయాలన్నారు.వ్యవసాయ శాఖలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రచారం, రైతు నేస్తం ద్వారా శాస్త్రవేత్తలతో నేరుగా రైతులు సంప్రదించి ఆధునిక సాగు పద్ధతులు నేర్చుకోవడం, యూరియా బుకింగ్ యాప్ లో సమస్యల తొలగింపు వంటి అంశాల లపై దృష్టి సారించామని పేర్కొన్నారు.ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మున్సిపల్ పాలక వర్గాలను భాగస్వామ్యం చేస్తూ 99 రోజుల కార్యాచరణ అమలు చేయాలన్నారు. గ్రామాలలో ఉన్న కోతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఫుడ్ సేఫ్టీ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, ఆధునిక సాగు పద్ధతులు, క్లస్టర్ వారిగా వివిధ పంటల సాగు, పంట మార్పిడి వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరగాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నీటి సరఫరాతో కూడిన టాయిలెట్స్ నిర్మించాలన్నారు.కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబ శివరావు మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం ఇంటి క్రింద 20 వేలు మంజూరు చేసిన లబ్దిదారులకు నేడు ఇందిరమ్మ ఇండ్లు తిరస్కరిస్తున్నారని తెలిపారు. అర్హులకు రద్దు చేసిన ఇండ్లు కేటాయించాలని, జిల్లాలో మరో విడత ఇందిరమ్మ ఇండ్లను కేటాయించే సమయంలో అర్హులు అధికంగా ఉన్న పక్షంలో లాటరీ పద్ధతి అనుసరించాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థి దశ నుంచి క్రీడలు భాగస్వామ్యం చేయాలని, పాఠశాల కరికులంలో క్రీడలు ఒక పార్ట్ గా మారాలని ఆయన సూచించారు. జిల్లాలో నిర్మించే డ్రైయిన్స్ అలైన్మెంట్ సరిగ్గా లేకపోవడం వల్ల కొత్త సమస్యలు వస్తున్నాయని, దీనిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆది నారాయణ మాట్లాడుతూలి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, భద్రాచలం ఐటిడిఎ పీవో బి.రాహుల్,భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, వివిధ శాఖల ఉమ్మడి జిల్లా అధికారులు,మునిసిపల్ చైర్ పర్సన్లు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి.. ప్రాణాలను కాపాడండి..

- డాక్టర్ చలసాని - మిస్ట్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం



**సత్తుపల్లి మార్చి06(ప్రజా జ్యోతి)** మండల పరిధిలో కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో 12వ రక్తదాన శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరం ను సత్తుపల్లి ఏరియా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ప్రణయ్ కుమార్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ,సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ విధంగా రక్తదాన శిబిర ఏర్పాటు చేయటం వల్ల,కళాశాలలోని 51 మంది విద్యార్థులు రక్తదానాన్ని స్వచ్ఛందంగా రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ఇతర వ్యక్తుల ప్రాణాలు కాపాడవచ్చు అని, అదేవిధంగా రక్తదానం చేసిన వారిలో శరీర అంతర కణజాల వ్యవస్థ శుభ్రపడి, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలియజేశారు. ఈ విధంగా రక్తదానం చేయటం వలన ఆపదలో ఉన్న వారికి రక్తం ను దానం చేసి, ప్రాణాలు కాపాడవచ్చు అని అన్నారు. రక్తదానం చేయటం వలన అందరికీ ప్రాణాలు కాపాడిన వారు అవుతారని ఇలాంటి కార్యక్రమాన్ని పబ్లిక్ లో తెలియజేయాలని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడంలో మా కళాశాల ముందంజలో ఉంటుందని ఆనందం వ్యక్తం చేశారు. రక్తదానం చేసిన వారికి పండ్లు,పండ్ల రసాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపల్ ఎల్విఆర్ దీక్షితులు,ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉదయ్ కిరణ్ భార్గవ్, ఐ.క్యు.ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ రామచంద్ర రావు, లతోపాటు వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ పనులు ప్రారంభించిన చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం



**మధిర ప్రజా జ్యోతి** పట్టణంలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు పనులను శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ప్రారంభించారు. పట్టణంలోని డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయం ప్రాంతంలో లాంఛనంగా ఎన్పీడీసీఎల్ డి ఈ బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనులకు మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సుజాత మాట్లాడుతూ మధిర పట్టణం ను మోడల్ నియోజకవర్గ కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో వివిధ అభివృద్ధి పనులకు గాను కోట్లాది రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు ద్వారా పట్టణం మెట్రో సిటీలతో సమానంగా అభివృద్ధి పథంలో అడుగులు వేయనున్నదని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభం కానున్న ఈ పనులు త్వరితగతి న నాణ్యత ప్రమాణాలతో పూర్తయ్యే విధంగా అధికారులు నిర్వహించాలని ఆమె కోరారు. అనంతరం డి ఈ బండి శ్రీనివాస్ మాట్లాడుతూ రూ.28.14 కోట్లతో చేపడుతున్న ఈ పనులు పట్టణములో ప్రమాదాలు లేని విద్యుత్ సరఫరా కు మార్గం సుగమం కానున్నదని అన్నారు. కేబుల్ లైన్ నిర్మాణాలు పూర్తయితే అవంతరాలు లేని విద్యుత్ అందించడం జరుగుతుందని అన్నారు. పనులను చేపడుతున్న క్రమంలో విద్యుత్ శాఖతోపాటు మున్సిపల్ శాఖ,టెలికాం, తాగునీటి సరఫరా, ఆర్ అండ్ బి శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని కేబుల్ నిర్మాణ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోన రవికుమార్ కౌన్సిలర్లు బోడెపుడి రేవతి, నాగార్జున తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా నాయకులు రంగా హనుమంతరావు పాటిబండ్ల సత్యంబాబు కర్నాటి రామారావు మాగం ప్రసాద్ రంగా శ్రీనివాస్ దోర్నాల సునీల్ యర్రమదాసు ప్రభాకర్ తలుపుల వెంకటేశ్వర్లు డేవిడ్ బోడిపుడి గోపి సామినేని రామనాథం బుల్లెద్దు రాజేంద్ర అద్దంకి రవికుమార్ సాలిక సురేష్ తదితరులు ఉన్నారు.

## ప్రజా ప్రాణాలను పొగ చూరూస్తూన్న డంపింగ్ యార్డ్

- అనారోగ్యంతో ధవాఖానా పాలు కాకుండా కాపాడాలని మొర పెట్టుకుంటున్న బాధితులు
- అధికారులు మున్సిపల్ పాలకులు సమస్యను వెంటనే పరిష్కరించాలి: డిమాండ్ చేస్తున్న ప్రజలు



**కల్లూరు ఫిబ్రవరి 06 : ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపల్ నాగార్జునసాగర్ కెనాల్ ప్రక్కన ఖాన్ ఖాన్ పేట డంపింగ్ యార్డ్ నుండి వెలువడుతున్న పొగ ప్రజల ప్రాణాలను పొగ చూరూస్తూన్న మిన్న కున్న అధికార యంత్రాంగం పాలకులు డంపింగ్ యార్డ్ చుట్టుపక్కల ప్రాంతాలు అంబేద్కర్ నగర్ విద్యానగర్ ఖాన్ ఖాన్ పేట నివాస ప్రాంతాల ప్రజలు మరియు కల్లూరు ప్రాథమిక పాఠశాల జూనియర్ కాలేజ్ మినీ స్టేడియం పలు ప్రభుత్వ ఆఫీసులు విద్యుత్ సబ్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సహా అందరూ డంపింగ్ యార్డ్ బాధితులే. డంపింగ్ యార్డ్ లో వ్యర్థాలు మండుతూ దుర్గధమైన ఘాటు వాసన వెదజల్లుతూ కిలోమీటర్ల మేర దట్టమైన పొగ మేఘాల ఉధృతి తో పగలు దాని తీవ్రత తక్కువ ఉన్న ఉదయం రాత్రి వేళల్లో పరిసరాలను అధిక ఉధృతి తో శీతాకాలంలో మంచు మాదిరిగా పొగ మేఘాలు విస్తరిస్తున్నాయి. పగలు రాత్రి సమయంలో పొగ ఘాటు వాసనలతో ప్రాణవాయువు అందక ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని జీవనం సాగిస్తున్న చుట్టుపక్కల పరిసరాల వాసుల పరిస్థితి, దట్టమైన పొగ మరియు ఘాటు వాసనలతో ఇండ్లలో నిండిపోయి ఏ అర్ధరాత్రి నిద్రలోనే చనిపోతాము ఏమో అని పరిసరాల వాసులు భయంతో జీవనం అగమ్య గోచరంగా సాగిస్తున్నారు. బాధిత పరిసరాల చిన్నపిల్లలు వృద్ధులకు శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఆటంకం కారణంగా ఇబ్బంది గురికావడం గమనార్హం. డంపింగ్ యార్డ్ కి దగ్గరగా ఉన్న మినీ స్టేడియం ఆవరణలో పాఠశాల విద్యార్థులు సిబ్బంది పాదచారులు మరియు ఆఫీసుల పరిసరాలు లో సిబ్బంది ప్రజలు ఈ సమస్యతో తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. ఈ నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే అతి త్వరలో డంపింగ్ యార్డ్ బాధితుల ప్రాణాలు పొగ మసి తో మసక భారీ పోవడం ఖాయం. అధికారులు మున్సిపల్ పాలకులు స్పందించి సమన్వయంతో ఈ సమస్యకు వెంటనే పరిష్కరించాలి అని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. డంపింగ్ యార్డ్ ప్రజా నివాసాల మధ్య నుండి వెంటనే తొలగించి తమ ప్రాణాలు దవాఖాన పాలు కాకుండా కాపాడాలని డంపింగ్ యార్డ్ పరిసరాల ప్రజలు అధికార యంత్రాంగానికి మున్సిపల్ పాలకులకు మొర పెట్టుకుంటున్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్ రమణా రాథోడ్




**మధిర ప్రజా జ్యోతి** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమము శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా మున్సిపల్ రెండవ వార్డు కౌన్సిలర్ రమణా రాథోడ్ హాజరైనారు ఈ సందర్భంగా కళాశాల ఆవరణలోని గాంధీ మరియు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలను సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో. రమణా రాథోడ్ ప్రసంగిస్తూ కళాశాల యొక్క అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కళాశాల యొక్క కాంపౌండ్ వాల్ కోసం 80 లక్షలు మంజూరు చేశారని మరియు అదనపు తరగతి గదుల కొరకు రెండు కోట్ల రూపాయలు మంజూరు చేశారని ఆయన తెలియజేశారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా కళాశాల అభివృద్ధి కొరకు మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో తాను కూడా కృషి చేస్తానని రాథోడ్ తెలిపారు. మరియు కళాశాలను, కళాశాల యొక్క పరిసరాలను పరిశీలించి సంతృప్తిని వెలిపుచ్చటం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యం.రవీంద్రారెడ్డి ప్రసంగిస్తూ కళాశాలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అందిస్తున్న సహకారానికి మరియు రమణా రాథోడ్ కళాశాల అభివృద్ధి పట్ల చూపిస్తున్న శ్రద్ధకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి .అరుణ , కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఇందిర ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి. సుజాత , అధ్యాపకులు డాక్టర్ కె.రామకృష్ణ డాక్టర్ వేమూ నాగరాజు కె.వెంకటేష్ పి .లక్ష్మీనారాయణ పి శ్రీనివాసరావు షేక్ ఇమ్రాన్ ఎస్. జ్యోతి ఎం.హారిక బి .మాధురి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# సమన్వయంతో పాలక మండలి పని చేయాలి

## పట్టణాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం
## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, మార్చి 06, (ప్రజాజ్యోతి): పరకాల పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో నూతన పాలక మండలి బాధ్యతల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరై నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్మన్





పావుశెట్టి సునీల్ కుమార్, పాలక మండలి సభ్యులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. అనంతరం శాలువాతో కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధి ప్రజల ఆశయాలను నెరవేర్చే విధంగా పాలక మండలి పని చేయాలి అని, పరకాల పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు మున్సిపాలిటీ పాలక మండలి కృషి చేయాలని కోరారు. పరకాల పట్టణ అభివృద్ధికి నూతన కౌన్సిలర్లు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజు ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

ఈ పరీక్షల్లో తెలుగు రాష్ట్రాల్లోని అభ్యర్థులు సత్తా చాటారు. సృజన (55వ ర్యాంక్), డీఎస్కే ప్రచేత్ (193వ ర్యాంక్), ఎస్. వర్షిత్‌రెడ్డి (259వ ర్యాంక్), ఎం.పవన్‌కుమార్‌రెడ్డి (297వ ర్యాంక్), వి. విక్రమసింహారెడ్డి (541వ ర్యాంక్), గుమ్మల శ్వేత (573వ ర్యాంక్), పోతుపురెడ్డి భార్గవ్ (537వ ర్యాంక్), పుడారి రాహుల్ (748వ ర్యాంక్), కత్తిమాని అనిరుధ్ (786వ ర్యాంక్), కోరపాతుల శ్రీకర్‌రాజు (806వ ర్యాంక్), ఇస్లావత్ శ్రీరామ్ హర్ష (823 ర్యాంక్), కట్టా ప్రత్యూష (908వ ర్యాంక్), గోగుల రాజశేఖర్ (920వ ర్యాంక్), గుగులోతు జితేందర్ నాయక్ (939వ ర్యాంక్) సాధించారు. ఈ పరీక్షా ఫలితాలు విడుదలైన 15 రోజుల్లో వెబ్ సైట్‌లో మార్కులు అప్ లోడ్ చేస్తామని యూపీఎస్సీ ప్రకటించింది. మరిన్ని వివరాలు కోసం ఈ ఫోన్ నెంబర్లు.. 23385271, 23381125, 23098543 సంప్రదించాలని ఉత్తీర్ణులైన అభ్యర్థులకు సూచించింది. ఉదయం 10 నుంచి 05.00 గంటల మధ్య సంప్రదించాలని యూపీఎస్సీ స్పష్టం చేసింది. గతేడాది అంటే.. 2025లో ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షల్లో అర్హత సాధించిన వారికి ఆగస్ట్, సెప్టెంబర్‌లో మెయిన్స్ పరీక్షలు చేపట్టారు. వాటిలో అర్హత పొందిన వారికి ఈ ఏడాది ఫిబ్రవరిలో మౌఖిక పరీక్ష నిర్వహించారు. ఈ చివరి వడపోతలో మొత్తం 1087 మంది అభ్యర్థులు సివిల్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్‌తో పాటు గ్రూప్ ఎ, గ్రూప్ బిలో వివిధ సెంట్రల్ సర్వీస్‌లో వీరంతా చేరనున్నారు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చని ఉమ్మడి



వరంగల్ జిల్లా యువకులు నిరూపించారు. దేశంలోనే అత్యున్నత సర్వీస్ అయిన యూపీఎస్సీ ఫలితాల్లో ర్యాంకులు పొందారు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి పుట్టెడు దుఃఖాన్నిగుండెల్లో దాచుకొని నానమ్మ పారిశుద్ధ్య కష్టాన్ని కండ్లారా చూసి ఎదిగిన ములుగు జిల్లా ఏటూరునాగారం మండలానికి చెందిన దైనంపల్లి ప్రవీణ్ తన కృషి, పట్టుదలతో సివిల్స్ ఫలితాల్లో 793వ ర్యాంక్ సాధించి ములుగు జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. గ్రూప్-1 పరీక్షల్లో 105వ ర్యాంక్ సాధించి డీఎస్పీగా ఎంపికైన ప్రవీణ్, డీఎస్పీ శిక్షణ పొందుతూనే తాజాగా విడుదలైన యూపీఎస్సీలో ర్యాంక్‌ను సాధించి అందరికి ఆదర్శంగా నిలిచాడు. హనుమకొండ జిల్లా న్యూశాయంపేటకు చెందిన గుండు అఖిలేష్ ఆల్ ఇండియా సర్వీస్ ఐపీఎస్ 464 ర్యాంకును సాధించి ప్రతిభను చాటాడు. అఖిలేష్ తండ్రి భూపాలపల్లిలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ విధులు నిర్వహిస్తున్నారు. తల్లి సరస్వతి గృహిణిగా ఇంటి బాధ్యతలను నిర్వహిస్తోంది. అఖిలేష్ 2013లో హనుమకొండ హంటర్ రోడ్డులోని వరంగల్ పబ్లిక్ స్కూల్లో పదో తరగతిలో ఉత్తమ ర్యాంకును సాధించాడు. అఖిలేష్ యూపీఎస్సీలో విజయం సాధించడం పట్ల తల్లిండ్రులు, స్థానికులు హర్షం వెలిబుచ్చారు. కాజీపేట పట్టణం 61 వ డివిజన్ ప్రశాంత్ నగర్ ఫేస్ 3లో నివాసం ఉంటున్న అట్లా తరుణ్ తేజ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫలితాలలో 123వ ర్యాంకు తో సత్తా చాటారు. కుమారుడు సివిల్ సర్వీస్‌లో మెరుగైన ర్యాంక్ సాధించడం పట్ల తల్లిదండ్రులు అట్ల రవీందర్- అమరావతి సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రజా పాలన -ప్రగతి ప్రణాళి క' 99 రోజుల కార్యచరణను సమర్థవంతంగా అమలు చే యాలి

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృ ష్ణారావు
## ఉమ్మడి జిల్లాల కలెక్టర్లతో మంత్రి జూపల్లి సమీక్ష

ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 6, (ప్రజా జ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణను జిల్లాల్లో సమ ర్థవంతంగా అమలు



చేయాల ని పర్యాటక, సాంస్కృతిక, ఎ క్సైజ్ శాఖ, ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారు లను ఆదేశించారు. ఆదిలా బాద్ జిల్లా కలెక్టర్ కార్యాల యంలో శుక్రవారం నిర్వహిం చిన సమీక్షా సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చే శారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టు లకు సంబంధించి పెండింగ్ పనులను వేగవంతం చేయా లని, భూ సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మరమ్మతు లు ఏమైనా ఉంటే వెంటనే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చే యాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించాలని ఆదేశిం చారు. వేసవి కాలంలో తాగు నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. సీఎంఆర్ వ్యవహారంలో మి ల్లర్ల నుంచి ధాన్యం రికవరీ, కే సుల పురోగతి, వంటి అంశాల పై ఏప్రిల్ 30 నాటికి సమగ్ర నివేదిక అందించాలని ఆదే శించారు. అవుట్ సోర్సింగ్ ఉ ద్యోగుల జాబితాను ఆధార్, బ్యాంక్ ఖాతాలకు అనుసం ధించాలని, ఎలాంటి అవకత వకలకు తావు లేకుండా చర్య లు తీసుకోవా లని అన్నారు. మాదక ద్రవ్యాలపై ఉక్కుపా దం మోపాలని, ఇసుక అక్రమ రవాణా, మైనింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. పా ఠశాలలు, కళాశాలల్లో విద్యా ర్థుల సంఖ్య పెరిగేలా చూడా లని, విద్యార్థుల తల్లిదండ్రు లతో సమావేశాలు నిర్వహిం చాలని సూచించారు. సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపి క, అమలుకు సాంకేతికతను వినియోగించుకోవా లని స్ప ష్టం చేశారు. ప్రజల నుంచి వ చ్చిన అర్జీలను 10-15 రోజు ల్లో పరిష్కరించాలని ఆదేశిం చారు. కొంతమంది అధికారు లు తమ పరిధిలో ఉన్న సమ స్యలను పరిష్కరిం చేందుకు ని రాసక్తతను ప్రదర్శిస్తున్నా రని, వాటిని ఉన్నతాధికారులకు ని వేదిస్తున్నారని, దీంతో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆ యన అన్నారు. దీంతో బాధి తులకు సకాలంలో సాంత్వన లభించడం లేదన్నారు. ఇప్ప టికైనా అధికారులు సమస్యల పరిష్కా రానికి కృషి చేయాల ని సూచించారు. సంక్షేమ పథ కాలతో పాటు కుల, నివాస, ఇతర అర్జీలను సకాలంలో ఆ న్ లైన్ లో అందేలా చూడాల ని చెప్పారు. బాసర సరస్వతీ ఆలయంలో అన్ని సేవలను ఆన్ లైన్ లో అందుబా టులోకి తేవాలని తెలిపారు. బాసర ట్రిపుల్ ఐటిలో సమస్యల పరి ష్కారానికి చర్యలు తీసుకో వా లని ఆదేశించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన లకు అనుగుణంగా, ప్రజా ప్ర భుత్వ లక్ష్యాల సాధనకు అధి కారులు నిబద్ధతతో పని చే యాలని సూచించారు. జిల్లా ల్లో అభివృద్ధి,



సంక్షేమ కార్యక్ర మాల అమలులో వేగం పెంచి ప్రజలకు ప్రభుత్వ సేవలు త్వ రగా అందేలా చర్యలు తీసుకో వాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏ ర్పడిన తర్వాత గత రెండేళ్ల లో అమలు చేసిన సంక్షేమ ప థకాలు, అభివృద్ధి కార్యక్రమా ల ఫలాలు అర్హులైన లబ్ధిదా రులకు చేరేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. పారదర్శ కత, జవాబు దారీత నంతో పని చేసి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెంచాలని అన్నారు.జిల్లాలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు, ప్ర భుత్వ కార్యాలయాల్లో పెం డింగ్ ఫైళ్ల వేగవంతమైన పరి ష్కారం, ప్రజలకు మెరుగైన ఆ రోగ్య సేవలు, రోడ్ల భద్రత, సు రక్షిత ప్రయాణానికి



చర్యలు, సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరేలా పర్యవేక్షణ, పిల్ల ల భద్రత, డ్రగ్స్ వ్యతిరేక అవ గాహన కార్యక్రమాలు, విద్య, యువత–క్రీడల అభివృద్ధి, మహిళల సాధికారత, పర్యా వరణ పరిరక్షణ వంటి అంశా లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి ఆదేశిం చారు.ఈ కార్యక్రమాలను గ్రామ, మండల, నియోజకవ ర్గ, జిల్లా స్థాయిలో సమన్వ యంతో అమలు చేసి ప్రజల కు ఫలితాలు కనిపించేలా ప ని చేయాలని సూచించారు. అనంతరం పార్లమెంట్ సభ్యు లు గోడం నగేష్, శాసన సభ్యు లు పాయల్ శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు పటేల్ ఆ యా నియోజకవర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించారు. అనంతరం ఇం దిరమ్మ ఇల్లు మంజూరైన ధ్రు వపత్రాలను మంత్రి లబ్ధిదారు లకు అందజేశారు. అలాగే ఆ ఖరి సఫర్ వాహనాన్ని జెండా ఊపి మంత్రి ప్రారంభించారు. ఈ సమీక్షా సమావేశంలో ము న్సిపల్ చైర్ పర్సన్ అనూష, ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా, ఉట్నూర్ ఐటిడిఏ ప్రాజె క్టు అధికారి యువరాజ్ మా ర్మాట్, ఎస్పీ అఖిల్ మహాజన్, డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్, ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాదు, బోథ్, ఖానాపూర్ శాసన స భ్యులు పాయల శంకర్, అని ల్ జాదవ్, వెడ్మ బొజ్జు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజే శ్వర్, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, మున్సిపల్ చైర్ పర్సన్ బం డారి అనూష, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు. ఇతర అధికా రులతో పాటు వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యా ల జిల్లా ఎమ్మెల్యేలు, కలెక్టర్లు కూడా సమావేశంలో పాల్గొ న్నారు.

# ప్రజల మద్దతుతో పాలన సాగిస్తున్నాం




మొదటిపేజీ తరువాయి..

అధికారంలోకి వచ్చామని చెప్పారు. తమ వద్ద ఎలాంటి అక్రమ సంపాదన లేదన్నారు. వర్గీకరణ



కోసం మాదిగ జాతి ఎంతో పోరాడిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఈ పోరాటంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల నుంచీ వర్గీకరణ సమస్య ఉందన్నారు. మీ న్యాయమైన హక్కు కోసం మొదటి నుంచీ మద్దతుగా ఉన్నానని తెలిపారు. వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సైతం పంపామని వివరించారు. మిత్రుడి కోసం కొన ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని చెప్పారు. కర్ణుడి మాదిరిగా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. వర్గీకరణ అంశంలో మాదిగల వైపు న్యాయం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మీవైపే నిలబడ్డామని ఆయన స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత.. వర్గీకరణ కోసం ప్రకటన చేసిన తొలి రాష్ట్రం తెలంగాణనేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు ప్రభుత్వ ఉద్యోగులేనని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చామన్నారు. ప్రగతి ప్రణాళికలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఉ ద్యోగులకు సీఎం రేవంత్ హితవు పలికారు. తెలంగాణలో ఆర్థిక సమస్యలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం వద్ద పంచడానికి భూములు లేవన్నారు.ప్రభుత్వ ఆర్థిక వెసులుబాటు అంతంత మాత్రంగానే ఉందని తెలంగాణ సీఎం తెలిపారు. మాదిగలకు మెరుగైన విద్య అందించాలన్నదే తమ ఆలోచన అని పేర్కొన్నారు. ప్రక్షాళన చేసేందుకే విద్యాశాఖను తన వద్ద పెట్టుకున్నానని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇవన్నీ మనకు తెలియవా?.. వీళ్లు కొత్తగా ఇచ్చిందేంటి? అంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ మండిపడ్డారు. మనం బర్రెలు, గొర్రెలు కాచుకోవాలా?.. వాళ్ల పిల్లలు రాజ్యం ఏలుతారా? అంటూ ఆ పార్టీ నేతలను సీఎం రేవంత్ సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కడియం శ్రీహరి, ఎంపి కడియం కావ్య, దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ

మొదటిపేజీ తరువాయి..

ఎర్రబెల్లి స్వర్ణకు వరంగల్ జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉంది. గతంలో ఆమె వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పనిచేశారు. 2002లో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికైన ఆమె, నగరానికి మొట్టమొదటి మహిళా మేయర్ గా సేవలందించి నగరాభివృద్ధిలో తనదైన ముద్రవేశారు. కాంగ్రెస్



పార్టీలో సుదీర్ఘ కాలంగా కొనసాగుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా కూడా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధత ఉ ండటం వల్ల అధిష్ఠానం ఆమెపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించినట్లు తెలుస్తోంది. ఎర్రబెల్లి స్వర్ణ నియామకం పట్ల జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మూసీ చుట్టూ నైట్ టూరిజం అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

రంగారెడ్డి జిల్లాలోని కొత్వాల్‌గూడ ఎకో పార్కును శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫామ్‌హౌస్‌లో ఉన్నవారికి పేదల కష్టాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. నేను సీఎం అయిన తర్వాత రేషన్ కార్డు ఇచ్చా. సన్నబియ్యం ఇచ్చా. ఫ్రీ బస్సు పథకం ఇచ్చా. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మహిళలంతా నిండు మనసుతో ఆశీర్వదించాలని అన్నారు.మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం. అభివృద్ధి విషయంలో రాజకీయాలు లేవు. అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ ఉపన్యాసాలకు తావులేదు. అందర్నీ కలుపుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపిస్తా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్వాలగూడలో ఎకో హిల్ పార్క్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బ ం ద ్ వ ల ్ లేఅవుట్‌తో కలిపే రేడియల్ రోడ్-2 ఇంటర్‌చేంజ్‌కు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి,ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,మల్లు రవి,ఎంఎల్ ఏలు ప్రకాష్ గౌడ్, మల్‌రెడ్డి రంగా రెడ్డి ,సీఎం మాజీ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులుహాజరయ్యారు. ఈ సందర్భంగా ఎకో హిల్ పార్క్ ను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించి పరిశీలించారు.

# ప్రజలను ఏమార్చే పాలన

మొదటిపేజీ తరువాయి..

దరఖాస్తులు పరిష్కారం కాక ఇంకా చెత్తబుట్టల్లోనే మగ్గుతున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ దరఖాస్తులకు దిక్కు లేదు కానీ, మళ్లీ ఇప్పుడు పది వారాల పాటు పది రకాల నాటకాలతో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం కావడం సిగ్గు చేటని అన్నారు. రెండున్నరేండ్లలో అసలు ఏం చేసారని ప్రచారం నిర్వహిస్తున్నారు.

రేవంత్ రెడ్డి గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి మీ పైఫల్యాలు ప్రచారం చెప్పుకుంటారా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికపై హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. యాక్షన్ ప్లాన్ పేరిట పాలనా వైఫల్యం నుంచి దృష్టి మరల్చేందుకు డైవర్షన్ ప్లాన్ డ్రామాకు తెర తీశారని ధ్వజమెత్తారు. ప్రచార కోసమేనని, ప్రజలకు ఒరిగేదేమి లేదని అన్నారు. 800 రోజుల పాలనలో చేసిందేం లేక, 99 రోజు ప్రణాళిక పేరిట రేవంత్ రెడ్డి మరో డ్రామాకు తెరతీసిందని ఆరోపించారు.రెండున్నరేండ్ల పాలన తర్వాత ప్రగతి ప్రణాళికలు గుర్తుకు వచ్చాయా?అంటూ నిలదీశారు.అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలు, పాలన వైఫల్యాలు, కోట్లు కొల్లగొట్టేందుకు చేసిన స్కాంలు, ప్రజల ఛీత్కారాల నుంచి దృష్టి మరల్చేందుకు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మరో డైవర్షన్ ఎ÷-లాన్ అని విమర్శించారు. కోతల సమయం వచ్చినా ఈ సీజన్ ఇప్పటి వరకు రైతు భరోసా దిక్కు లేదు.గత సీజన్ పంట బోనస్ ఇవ్వక చేతులెత్తేసారు. చివరకు యూరియా కూడా సరఫరా చేయలేక రైతులను నడిరోడ్డు మీదకు ఈడ్చారు.నమ్మించి గొంతు కోసిన ఈ మోసాల గురించి రైతులకు వివరిస్తారా? చెప్పాలని డిమాండ్ చేశారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు అని ఊదరగొట్టి, అధికారంలోకి వచ్చాక యువతను మోసం చేశారు. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేశారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా మూసీ బ్యుటిఫికేషన్ పేరిట లూటీకి తెగబడ్డారు. రాజీవ్ యువ వికాసం పేరిట తీసుకున్న దరఖాస్తులు దిక్కు లేకుండా పోయాయని హరీష్‌రావు విమర్శించారు. యువతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమం అంటూ కొత్త పాట పాడుతున్నారని దుయ్యబట్టారు .అందని గ్యారెంటీల కోసం ఎదురుచూస్తున్న లక్షల మంది బాధితుల సంగతేంటో చెప్పాలని,సోలార్ విద్యుత్, పర్యావరణం, డ్రగ్స్ అడ్డుకట్ట లాంటివన్నీ పత్రికల్లో పబ్లిసిటీ ఇచ్చుకునేందుకు పెట్టుకున్న పేర్లు తప్ప, ఇందులో ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.

# మహిళను వేధించిన కేసులో 18నెలల జైలు

ఖమ్మం,మార్చి6(ప్రజాజ్యోతి): మహిళను వేధించిన కేసులో దోషిగా తేలిన వ్యక్తికి న్యాయస్థానం 18 నెలల జైలు శిక్ష, రూ.5 వేల జరిమానా విధించింది. కేసు వివరాలు ఇలావున్నాయి.. 2019లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు 24 ఏరియాకు చెందిన ఏర్పుల కృష్ణ ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ జీవిస్తున్నాడు. అదే ఏరియాలో ఉన్న ఓ మహిళను తరచూ వేధింపులకు గురి చేయడంతో ఆ మహిళ ఇల్లెందు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేసి నివేదికను కోర్టుకు సరెండర్ చేశారు. విచారణలో కృష్ణ దోషిగా తేలడంతో జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు జడ్జి డి.చంద్రిక రెడ్డి తీర్పు వెలువరించారు

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967